శ్రీరస్తు

కలియుగ వైతాళికుడు

శ్రీ వీరబ్రహ్మేంద్రుడు



రచయిత

మోరా వామనాచార్యులు B.A;B.Ed.

తెలుగు పండితుడు

సిద్ధార్థి—పుష్యమి

...మన పబ్లికేషన్సు

...డెం మిర్యాలగూడెం తాలూకా

1980

వెల రు 10-00

శ్రీరస్తు

కలియుగ వైతాళికుఁడు

శ్రీ వీరబ్రహ్మేంద్రుఁడు



రచయిత

మోరా వామనాచార్యులు

సిద్ధార్థి—పుష్యమి

శ్రీవామన పబ్లికేషన్సు

రాజన్నగూడెం మిర్యాలగూడెం తాలూకా

1980

10-00

వెల రు. ~~5-00~~

ప్రథమ ముద్రణ 1980 1000 ప్రతులు

శ్రీ వీర బ్రహ్మేంద్రుని గ్రంథ ముద్రణార్థము

బ్రహ్మశ్రీ.... .... గ్రామము.... ....వారు


రూ.... ....విరాళముగా నొసంగిరి. ఈ ప్రతిని వారికందించుచు:

శ్రీ వీరబ్రహ్మేంద్రుడు వారికి ఆయురారోగ్యములను; అష్టైశ్వర్య

ములను ప్రసాదించు గాత యని కోరుచున్నాడను.

ఇట్లు

రచయిత



అంకితము

కలియుగ వైతాళికుడైన
శ్రీవీర బ్రహ్మేంద్రుని
చరణార విందమ్ములకు
భక్త్యుత్సాహములతో

కం॥ ఈచరితము కొని చదివిన
బూచులు వడి దొలగు; సిరులు పుష్కలమగు సం
కోచమ్ము దొలగి శుభమగు
ప్రాచుర్యముగలుగు బ్రహ్మ ప్రాజ్ఞతవలనన్

కం॥ చదువుడు మఱి చదివింపుడు
పదుగురితో; దీనిమూల పడవేయకుడీ !
మదినిలిపి తలచి చదివిన
నొదవెడు జ్ఞానామృతమ్ము ఓహో యనగా.

కం॥ నే చూపిన మహిమమ్ముల
ప్రాచుర్యం బెన్నబోక పరిశీలనతో
వాచోవిలాస దీధితి
శ్రీ చవి సత్సూక్తులెన్న చెలగెడు శుభముల్

ఇట్లు
మో॥ వామనాచార్యులు

కుమారి ఇందిరకు

కం॥ నగుమోము; చురుకు దనమును;
మొగమోటములేని, మాట ముచ్చట; తలయో
తెగబారెడు; ఏపనియున్
పగ మెరుగని కళలవెలయు సరసేందిరపై

మ॥ పదునాల్గేడుల పూర్వప్రాయముననే పల్ భాషలన్ వైద్య
విదితంబౌగతి జెప్పనేర్చి విబుదుల్ వేనోళ్ల ప్రభాషణన్
హృదయాహ్లాదము సంఘటించితివి ఏ హేలావిలాసంబుకో
ఎదలో చిచ్చునుబెట్టి విద్యుతిల ఇంకేమందు నేనింగిరా!

కం॥ ఆడేకన్యల మధ్యను;
పాడెడు బాలికల నడుమ; పనిపాటలలో
వేడుక జూపెడు బాలల
తోడై కనరాక మెలగి తోచ్చెదు మమ్మా

కం॥ నీ పేర బరగువారిని;
నీ పేరన్ మ్రొక్కువారి; నీ రాజనముల్
నీ పేర నిచ్చువారిని
గాపాడుము కలుము లొసగి జ్ఞానేందిరపై

ఇట్లు
నీ తల్లి తండ్రులు
సుశీలా వామనులు

కలియుగ వైతాళికుడు

శ్రీ వీరబ్రహ్మేంద్రుడు

(పూర్వభాగము)



తే॥ మూడుమూర్తుల కేకైక మూర్తి యగుచు
ఏకమై మూడుమూర్తుల నేరపడుచు
విశ్వమంతట దానయై వెలయునట్టి
విశ్వకర్మను ప్రార్థింతు వివిధ నుతుల

ప్రార్థనాదికములు

శ్రీవీర బ్రహ్మ కళలన్
ప్రావీణ్యము నిచ్చుగాత పరిశీలనతో
శ్రీవెలయ దీక్ష సృష్టికి
కోవిద నుతునౌచు యశము గొనసే జగతిన్। 1

కం॥ పలుకుల వెలంది! నీకృప
గలిగిన కలుషంబు దొలగి కావ్యామృతమున్
జిలికింతును బుధులెన్నగ
విలసిల్లెడు మణులరీతి విపులాంధ్రోర్విన్ 2

కం॥ శ్రీసతి వెంగటి భక్తుల
దోసములన్ మరచి కరుణ దొలకాడ కృపా
భాసురముగ సిరిధారగ
బోసి మనుచు తల్లిమమ్ము బ్రోవుత కరుణన్ 3

వ॥ అని యిష్ట దేవతల ప్రార్థించి యొక్క మారేను 4

ఉ॥ ఉత్తమ గాథ వ్రాయుటకు నువ్విళులూరుచు భావమందు లో
కోత్తరు డెవ్వడాయనుచు కోరివిచారణ చేయుచుండ; ను
వ్వెత్తుగ దోచినారు ఘనులెందరొ; యీశ్వరు సంస్తుతించి నే
నత్తరి నిద్రవోయితి సమావృత మంద సమీరణంబులన్ 6

చం॥ కలుగును ఆయువున్ సిరులు; గాంచెదు కీర్తిని; బ్రహ్మమేను; నీ
పలుకుల మోఘమై తనరు ప్రాక్తన జన్మకవిత్వ సంపదన్:

బలుకుము వత్స! మచ్చరిత ప్రాజ్ఞులు మెత్తురటంచు ప్రీతితో
తెలతెల వారునప్పు చనుదెంచిన బ్రహ్మము స్వప్నమందనెన్ 7

ఉ॥ పాలసముద్రమందలలపై గదలాడెడు నుర్వరీతిగా
వ్రేఁగ మీసగడ్డములు వెల్లని దుప్పటి మక్షమాలయున్
గేలున దాల్చి: శ్రావ్యముగ కీర్తనలల్లుచునున్నయా మహా
శీలుని నమ్ర భావమున చేతులనెత్తి నమస్కరించితిన్ 8

వ॥ అంతట మేలుకొని విశ్వరూపుని లీలలందలంచి తచ్చరిత్రంబు
వ్రాయసమకట్టితి; నిష్టికార్యంబు నిర్విఘ్నంబుగా నెఱవేరుటకై 9

కం॥ విశ్వేశ్వరుఁ; విశ్వజ్ఞుఁ;
విశ్వాత్మకుఁ; విశ్వచక్షుఁ; విశ్వంభరుఁ; శ్రీ
విశ్వాధారునిఁ: రక్షకుఁ:
శాశ్వతుఁ; ఘనుఁ; విశ్వకర్మఁ సంస్తుతిజేతున్ 10

తే॥ పాటిబండోదధికి చంద్రుమాధవాఖ్య
మద్గురూత్తము ప్రార్థింతు మహిత కృతుల:
పొల్లుమాటలు తము తామెదుల్లి పోవ
నవ్య సాహిత్య దీధితి కావ్యమలర 11

తే॥ కందుకూరి రుద్రకవివరున్: కనెకంటి
వీరభద్రకవిని. మోరనరస
సరస కవివరు: కవిస్వర్ణసుబ్రహ్మణ్య
దలతు మత్కావ్య కన్యకకళల వెలయ 12

ం॥ పోకురి కాశీపతి వరు
శ్రీకరు పులవర్తి శరభు; చెళపిళ ఘనునిన్
లోకనుతు జాషువన్; సు
శ్రీకలితున్ విశ్వనాధు; శ్రీ శ్రీ దలతున్ 13

॥ ఘనుడు కొండూరి వీరరాఘవుడు సత్సు
ఆర్యనుతుడు; విమర్శ కాచార్య వరుడు
రమణకెక్కెను ధరణి కళాప్రపూర్ణు
డనగ—గురుభక్తి నాతని కంజలింతు 14

ం॥ మోరా నరసౌఖ్యనకును
శారదకునుపుత్రుగాగ జనియించితి: సం
సార పయోరాశి గడవ
గోరి కవనయాన పాత్ర గూర్చుచుకడుౕన్ 15

వ॥ శ్రీ మజ్జనకుని గుణగణము లభివర్ణించెద 16

కం॥ శ్రీకర మోరా వంశ సు
ధాకరు డారాధ్యుడఖిల తత్వజ్ఞుడు సు
శ్లోకుడు శోభిత గుణ ర
త్నాకరుడన వెలసె నరసయాఖ్యుడు ధరణిన్ 17

కం॥ జ్యోతిష్య వాస్తు శిల్పము
ఖ్యాతిని చేకూర్చె; ఎకలుములు కల్లవితల్
చేతిలో ఝురులై పారె; ప్ర
జాతతి వినుతించె నరసయాఖ్యుని పృధివిన్ 18

కం॥ పట్టినపట్టును విడువని
గట్టి యుడుము పట్టుమనిషి; కళలున్ సిరులున్
మెట్టిన తావున వెలసెను;
మట్టిని బంగారు చేయుమర్మజ్ఞుడిలన్ 19

కం॥ గాంధీ మార్క్సు ప్రకటనల
బంధుర సైద్ధాంతముల ప్రభావితుడయ్యెన్
సంధించె తత్వరీతుల
బంధించె ప్రజాభిమాన పద్ధతి నెదలో 20

కం॥ ధర మోర నరస యాఖ్యుడు
వరిదిగుబడి ప్రథముఁడయ్యె వ్యవసాయములో
గుఱుతెఱిగి దున్ని నాటుచు
తఱిదప్పక "ప్రగతికార్య తత్పరుఁడగుటన్ 21

కం॥ గోత్రమొ కాశ్యప ఋషి: మఱి
సూత్రమొ కాత్యాయనమ్ము; శుద్ధప్రవరో
పాత్రమ్మగు యీశాన్య: ప
విత్రమ్మగు శాఖ యజుసు పృధునరసాఖ్యున్ 22

కం॥ జనకుడు వేంకయ; యంతమ
జనని సుకృత ఫలమనంగ జనియించెను; ఏ
మనుజునకో యశమబ్బుట
తనుదానా వలచె యశము తగనరసాఖ్యున్ 23

1

కం॥ శ్రీవైకుంఠ పురమ్మున
పావనులగు మునులు హరుడు బ్రహ్మాదిసురుల్
శ్రీవెలయ సభను నుండగ
శ్రీవక్షాంచితుడు విష్ణు చెన్నొందె దగన్ 1

వ॥ అంతనా సభయందున్న సమస్తలోకవాసులచే నాయాలోకంబుల
యందలి వృత్తాంతంబుల నెరుంగుచుండ; శ్రీయొక్క యార్త
నాద మొక్కండు చెవులకు వినంబడియె అంతనా శ్రీమహావిష్ణువు
తనమనంబున 2

కం॥ ఎక్కడిదీ శ్రీకంఠము?
అక్కట! నా పాలనమున ఆర్తులు గలరా?
ఒక్కండు తెలుప డయ్యెను;
మెక్కుచు హవిరన్నములను మేల్ మేలనుచున్ 3

వ॥ అని తలంచుచుండ నాసమయంబున

తే॥ అకట! వరహావ తారమందలయునాడు
ఎత్తి దంష్ట్రాగ్రమున దేవి హత్తెతొమ్మ;
అత్తలోదరి భూదేవి యార్తయగుచు
పాహి!పాహి! యటంచును ప్రణుతులిడుచు 4

వ॥ అమ్మహాసాధ్వి యమ్మ రారివి-

కం॥ పక్షీంద్ర గమన! శ్రీహరి!
అక్షీణ దయాంత రంగ! ఆశ్రితరక్షా!

మోక్షార్థి లక్ష్యః శ్రీ న
ద్రక్షః కరుణింపు వింపు రయమున ఉత్తమున్ 7

తే॥ ఆదిమధ్యాంత రహిత! అనది పురుష!
శంఖ చక్రగదాధర! శార్ఙ్గహస్త!
విశ్వసంరక్ష దక్ష! యో విమల గాత్ర!
పాపభారంబు మాన్పుమో పంకజాక్ష! 8

వ॥ అంచు వినుతించి యామహావిష్ణు వన్నిధికింజని మఱియు
నీరీతిగా నివేదించుకొన సాగె 9

సీ॥ వేదవేదాంగముల్ వాదుల పాలయ్యె
అజ్ఞానులకు జ్ఞాన మబ్బదయ్యె
చిన్నకులపువారు విన్నచో వేదంబు
సీసంబు పోయించి చెవులలోన
ప్రభువుల దౌష్ట్యమ్ము బలసి కుండుటెగాక
సత్యావ్యయుల నుకుల్ నలుపుచుండ్రు
యజ్ఞయాగమ్ములు ప్రజ్ఞల కొఱకైన
కులపక్షపాతముల్ కొల్లలయ్యె

తే॥ వేదమంత్రాల భావంబు విస్తృతముగ
ఎఱుగకుండనె తంతును జరుపుచుంత
హీన గుణులకు శిక్షణ హెచ్చె ధరణి
సుగుణులను శోధించు వారెందు జాడలేదు 10

తే॥ గుడికిరాళ్లను మోసిన బడుగు నరుడు
గుడిలో అడుగిడరాదంచు గోలనిడిరి
అవని శూద్రుండు సంతర్పణంబుజేయ
తగదు తగదంచు బలికిరి మరిను అకట 11

కం॥ బెస్తడిల నన్వయించిన
కస్తిగ దెగనాడివాని గణుతింపక నే
మోస్తరు బడిపెట్టినచో
కాస్తా దెవడనిరి పసుల కల్మషహృదయుల్ 12

వ॥ విద్య విజ్ఞాన మెవరికో కొందరికి తప్ప సామాన్యులకందర
కందుబాటులో లేదు కావున చైతన్యము మరియు జాగృతియన్న
దెరుంగక నధిక సంఖ్యాకులుగానున్న నాయనుంగు బిడ్డలు
దౌర్జన్యంబెదురించు మార్గంబు గానక మౌనముగా సహించు
చున్నారు.

తే॥ కిర్రు చెప్పులు దొడిగిన కినిసినారు;
తెల్ల గుడ్డలు గట్టిన దిట్టినారు;
అరుగు మీదను గూర్చున్న మొఱిగినారు;
కష్టజీవుల నైచ్యంబు గాంచినంత 14

తే॥ మేడగట్టిన వారికి నీడకఱవు;
మూర్తి జెక్కిన వారల కార్తి కడకు;
ఆలగాసిన వారికి పాలుసున్న;
దున్నువారల కన్నంబు యెన్నకఱవు; 15

తే॥ మిత్తిగట్టుచు సొమ్ముల మ్రింగినారు;
మంచి పశువులు బుట్టిన నుంచరైరి;
యెదురు పలికిన వారల నెదిపినారు;
బీద పుత్రుల రక్తమ్ము పీల్చినారు. 16

కం॥ చాకలి మంగలి వెట్టికి
చాకిరి చేయంగవలయు సంపన్నులకో
లోకజ్ఞ! మాల మాదిగ
లాకలి కల్లాడి హీనులనబడి రవనిన్ 17

తే॥ తురకయై పోవ హిందువు పరువు హెచ్చె;
హైందవుడు కిరస్తానియై పొందె ఘనత;
హిందు హిందుగ నున్నచో హీనుడనిరి;
గద్దెలెక్కిన పెద్దలే గ్రద్దలైరి 18

తే॥ కీర్తి జెఱచెడు ఘోరకృత్యాలు జేసి
వ్రాయకుండగ దుష్కీర్తి కావ్యములను
పండితుల కిచ్చుచున్నారు ప్రభువులెల్ల
యజ్ఞమిషతోడ స్వర్ణ గవాశ్వములను 19

తే॥ తగిన సామర్థ్యమును గల్గి తక్కినట్టి
కులపువారలు ఉన్నత కొలువునింత
నోచకున్నా రసూయేమొ వేచుకతన
శ్రమిక జీవుల యగచాట్లు చాటకరమ? 20

తే॥ కష్టజీవుల గూరిచి కావ్యములను
వ్రాయరొక్కండు; వ్రాసెడు రాజుగూర్చి;

రాజ ప్రియురాలి శృంగార రసికతలను
కవన మందున పెంపుడు కవులు ధరణి 21

తే॥ కాలదోషంబు బట్టిన కూలు గృహము
నిలువ జూచెదు వడువున మలినమైన
బూజుపట్టిన భవాల పులిమితలల
నిలువ జూచెదు ఛాందసుల్ నిఖిల జగతి 22

కం॥ తినతిండి; కట్ట బట్టయు
కునుకుట కిసుమంత కొంపగోడటు; వైద్యం
బును విద్యలేకయున్నను
ఘనముగ మతపిచ్చి యొకటి కలిగెను ధాత్రిన్ 23

తే॥ ఎంత గుడుల సంఖ్య హెచ్చిన ప్రజలంత
మూఢ భక్తిలోన మునిగియుండి
పాప పుణ్యములకు భయమంది యెదురాడ
రంచు స్వార్థపరులు యెంచినారు 24

తే॥ శత్రువులజంపి; రణభూమిజచ్చి; జయము
కూర్చు యోధుల కథలను కూర్పరెవరు
ఎంత సేవను రాజులవంతపాడె
"పాడువారలు" నేమని పలుక వలయు 25

తే॥ ఒక్కడేదున్న పదిమంది మెక్కుచుందు
రగ్రకులజులు; భిక్షువులాదిగాగ:
దున్నువారినె యెల్లరు దోచువారు
కరువు వచ్చిన రైతుల కడుపు మాడె 26

తే॥ రాజయోగంబు ఆపైన రాజభోగ
ములను బల్కెడు; ఎందుకు పొలమదున్న
రైతు సాపాటు; అపైన రైతుపాటు
విన్నవింపదు ఏ యోగి విన్నలుండి 27

ఆ॥ కులము; బలము; విద్య; కల పెద్దకొడుకులు
తెలివిలేని చిన్న కులపు సుతుల
పీల్చి పిప్పిజేసి పెద్దతోవలను ద్రిప్పి
కడుపు చిచ్చు బెట్టి కాల్చినారు 28

వ॥ నా బిడ్డలు నా యొడిలో నిట్లు కొట్లాడుకొను చుండ నాకింక 29

కం॥ ఎక్కడివి? శాంతి సౌఖ్యము;
లెక్కడివి? సంతోషవార్తా లెక్కడివి? ప్రియముల్;
ఎక్కడివి? గౌరవ వినుతులు;
ఎక్కడివి? మాతృత్వమింక నీ విశ్వములో 30

కం॥ ధర్మంబు దప్పి నడచెడి
దుర్మతులను మోయ లేక దుఃఖించెదనో
నిర్మల మానస! సద్యః
కర్మమ్ముల జేయుమింక కలియుగ మందున్ 31

కం॥ అనిపలుకు నవసరమ్మున
జనియించెన్ ప్రశుధార చంద్రాననకున్
గనుగవల జాలువారుచు;
మునిగెవరన సురలు హరియు మునిగణమెల్లన్ 32

వ॥ అంత నా శ్రీమహావిష్ణువు 33

కం॥ సాధ్వీమణి దుఃఖమ్మును
హృద్వీధిని దలచి యుచిత మెంతయు జేయన్
పృధ్వీస్థలి జన్మింపఁను
హృద్వర్గము దెసకు మఱలి యెదవికసింపన్ 34



కం॥ వచ్చిరిలుర; సురవరులను
హృచ్చయముల భక్తిభావమే పొరంగన్
జెచ్చెర ధరబుట్టుండనె
వచ్చెదు జన్మంబులోన వరభక్తులుగాన్ 35

తే॥ త్యాగి "ఆనందభైరవ" యోగి కాగ
శివునకున్ జెప్పెఁ బ్రహ్మతో జిద్విలాసు
డైన నరుడ "వన్నాజయ్య" వగుమటంచు
వీరబ్రహ్మేంద్రుడుగ దాను వెలయుమనెనె 36

కం॥ అటుపలికి పుడమి తల్లికి
పటుధైర్యము చెప్పిపంపి; పరమేష్ఠియు దా
నిటలాక్షు తోడ మువ్వురు
నిటబుట్టిరి భరత భూమి నెంతయు బ్రీతిన్ 37

2

ండలో బుధజన వందితుండు
రత్వకులోదధి విధుడు వైన
ముదం పిరభోజయ్య యవనియందు
సౌఖ్యాత్రమును గల్గి వెలయుచుండె 1

ర్మయనంటె విశ్వమంచు
గు సత్కర్మముల జేయ కలుగు కతన;
మంతటి ప్రేమచే వెలయు కతన;
సౌఖ్యమ్ము గాంచు విబుధుడగుట 2

పమాంబ విఖ్యాత చారిత్ర
త్రపత్నియగుచు దనరె నతని
ని యందు; సతత మారాధనము సల్పు
లూపుడైన విశ్వకర్మ 3

ఎడ భక్తబృందముల పాపములన్ దొలగించు కాంక్షతో
ఎలా బోధ చేయుదురు నీతిని; ధర్మము; పారమార్థమున్;
చ్చె వండగ దెందములనా పతిపత్నియు: సర్వజాతులన్
చెప్పెడు గొరియుంచు బరమేశుడంచును నుత్యివిద్వరన్ 4

గుడ్డికి మూగకు దంటయతడు
వచ్చె హూర్తా మహాదేవయతులకావె
లోగుల సమ్మత హస్తంబు నతడు
ఆయ హస్తంబు ధరనావె ఆర్తతతికి 5

కం॥ పాపాగ్నిని జల్లార్చెడు
పాపాఘ్న మఠంబు కతడు పాలకుడ గుచున్
నేపారె విశ్వకర్మను
దీపించెడు భక్తి గొలిచి దినదిన మతడున్ 6

కం॥ ఈరీతి పెద్దకాలము
వారకతడు ప్రజాసేవ వర్థిలజేయున్
లేశిల సుగతికి పుత్రులు
కారణమది వనిత మనసు కలవర పడిమెన్ 7

కం॥ పిల్లలకై తహతహపడె
ఉల్లములో సాధ్వి: కలిమి యున్నా లేన
ట్టిల్లెల్ల దోచె [illegible]ంధుగు
లెల్లరు దవయాడు వారలెత్తగ సుతులన్

తే॥ కాయఁ వికాయ వటువంటి కాకరటులటు:
పానమొనరింప దగనట్టి పాడుబావి;
సంతతిని గాంచలేనట్టి చాన బ్రతుకు
అడవి గాచిన వెన్నెల యరయ నొకటె 9

సీ॥ కడుపులో శిశువల్ల కదలంగ బాలిక
తను వెల్ల పులకలై తాల్మిగనుట:
చనుబాలు ద్రావుచు బుజ్జుక దండలనెల్ల
చిన్ని పండువటంచు నెన్నుకొనుట;

జిలిబిలి పలుకుల విలసిల్ల గృహమెల్ల
పారాడ నాశలు పాదుకొనుట;
నేర్చిన విద్యలు నిఖిలమ్ము వల్లింప
ముప్పొంగి పరులతో చెప్పుకొనుట;

తే॥ ధనము ధాన్యము కీర్తిచే వినుతి గాంచి
తోటివారికి జ్ఞానమ్ము చాల గలుగు
కడుపు నిండార బిడ్డల గాంచగలుగు
టెన్నడో? యెన్నడో? యని యెన్ను సాధ్వి 10

ఆ॥ వీర పాపమాంబ వెలయ చిత్తమునందు
విశ్వకర్మ ప్రభుని వివిధ నుతుల
పూజ సలుపుచుండు పట్టంగ వలెనంచు
పుత్రుడగుచు తనకు పుణ్యగతికి 11

చ॥ తెలతెలవారునప్పు చనుదెంచి మునీశ్వరు డొక్కరుండు తా
బలికెను స్వప్నమందు "మగువా! తగునా వగపిల్లజెల్లునా
వలవల? విశ్వకర్మ భగవానుడె విష్ణువు: యాతడిమ్మహిన్
వలపె సరస్వతీతటిని వేడ్క ఋషీశ్వరు నాశ్రమంబునన్" 12

ఉ॥ "బిడ్డదలందు మీకు దుఃఖపిల్లట మానుడు; తీర్థయాత్ర జే
పట్టు నిసుంగటంచు; మది బాధను చెందకుడీరు; రేపె పో
వ్వొడ్డ పవిత్ర తీర్థముల భాగ్యము గాంచగ యాత్రజేయుడీ
దొడ్డ గుణాత్ములౌచు! ప్రభతో వెలుగొందెదు భావిభాగ్యముల్

కం॥ అనియంత ర్ధాముడయిన
వనిత విదురవీడి తెలిపె భర్తకు; నతడు
దనయునికై భార్వనుగొని
చనియెను యాత్రలకు శిష్య సంతతి గొలువన్ 14

వ॥ వారలు వివిధములైన జంతువులను పక్షులను మఱియు పుష్ప
సౌందర్యములను దిలకించుచు. 15

తే॥ గిరుల వనముల దిరుగుచు మురిసినారు.
క్షేత్ర రాజంబులెల్ల వీక్షించినారు
తీర్థముల గ్రుంకు లిడుచును దిరిగినారు.
ఆశ్రమంబుల తావుల నరసినారు 16

తే॥ సతియు బతియును శిష్యులు కుతుక మలర
మదికి మెచ్చు సరస్వతీ నదికి, నుత్త
రంబునంగల మునికుటీరంబు జేరఁ
అత్రిముని వారి రాకద నరసిపలికె 17

ఉ॥ వచ్చితె! విశ్వకర్మ భగవానుని పంచముఖోద్భవార్య! నీ
సచ్చరితంబు వింటిమును; సాంద్రత పోధన; మీపద ద్వయం
బిచ్చట మోపి మాపటకుటీరము ధన్యము చేసితయ్య; మీ
యిచ్చలు పండునిండు పరమేశ్వరు డిచ్చెడు నీప్సితార్థముల్ 18

కం॥ అనిపలికి; తగిన వసతులు
మునివరుడటగూర్చె వారు ముచ్చటపడ; అం

దినదినము నొకరి కొకరును
కనిన వినిన శాస్త్ర విషయ క్రమములు గనుచున్ 19

వ॥ ఒక్క దినంబున 20

కం॥ జ్ఞానామృత రసమ్మును
పానమ్మును జేయుతరిని పసి బాలకుడో
నానా! యని తెగబిలుచుచు
మౌనీంద్రుని పైన వ్రాలి మహిమల గాంచెన్ 21

తే॥ యనమదల వీర భోజయ్య యాత్రికనియె
"ఎవ్వడీ బాలు డిచ్చోటి కెట్లువచ్చె?
తల్లిదండ్రులు ఎవ్వారో? ధన్యులవని
దివ్య జ్ఞానమ్ము ముఖమునన్ దేజరిల్లెడు" 22

చం॥ అనవిని యాత్రికులెల్ల "వినుమార్య! భవత్కుల సంభవుండు; పా
వనచరితుండు; శిల్పమున వాస్తువునందు విశారదుండు; ప్రా
క్తన భవనందు శిల్పి; ఘన దైవశక్తియుతుండు వాడు; పంచ జ్ఞా
ఖని పరిమాణ మాడగల నూత్న విజయస్కుడౌ కండు వర్ధిలెన్ 23

కం॥ "పరిపూర్ణా బాలుడు తనగ
బలిగెను బ్రహ్మాండ పురిని: బ్రహ్మకృతాంశ యనన్
ధరవెలసె నతని శక్తియు;
నిలువురు ఏమి మన్మధులకు నీడౌ జోడౌ" 24

సీ॥ కొండరాల నతండు కోవెల నిర్మింప
గజలక్ష్మి చిత్రించు కంబు కంఠి;
పాలరాతి నతండు మూల శిల్పము చెక్క
గళహార [illegible] ల దీర్చు కమలనేత్రి;
గంధ శైలాళితో గజయానలను దీర్ప
స్తనముల మెఱుగిడు చంద్రవదన;
నల్లరాతినతండు నందిమూర్తిని మల్చ
నోగకన్నులు దిద్దు సుదతిచేరి;

తే॥ నడుము వంచిన అయుష్మ నాభి దొలచు;
కాళ్లు సాచిన ఒవోటి గోళ్లు తీర్చు;
ముఖము తిప్పిన అనాతి శిఖను పేర్చు;
శిల్ప ప్రకృతులు వారల ప్రజ్ఞామతులు. 25



తే॥ చూడవచ్చిన ప్రేక్షకుల్ సుందరములు
దివ్యలోకోత్తరమ్ములౌ దివ్యశిలల

యంగాతో బోల్చి తారతమ్య
యు పొగిరి: యేకమై యలరె మిన్న 26

పతి యంగాకు లడయ
ప్రతిపథమున నిలిచె వర్జకు తెన్నొందుచు
యంద మేమి చెప్పుదు
కమతులకె యీర్ష్యబుట్టె వారల గాంచన్ 27

ఈ జగత్తు చాలా విచిత్రమైనది. మేలు కోరి మంచిని
ము వారినే లోకము కీడుగా భావించును గదా! 28

పురిని కొన్నివాళ్లకు
వలు జన్మించి పెరిగి వతిసతి పోతన్
పొందిరెల్లరదిగని
పొత్తుక లడంచువారి బలుకుము నుండన్ 29

వర్ణించరింపలేదు వసుధ నెన్నడుకూడ
ంపులెత్తి యేరి గాంచలేదు
ముకత్వమింత కలుగదేకోకాన
ంపమమ్మ వీర లీనడింప 30

ఏ పరిపూర్ణాధార్యమును తలంచిన; శ్రీమహంతి సంతానమా
రమంతెల్ల యెడల గలుగుటకు తమ యంగం బుతం బోలిన
వారలను ప్రతిమల సౌందర్యమును తదేక దృష్టితో
క్షించుటం జేసి కలిగిన ప్రబలమైన మానసిక ప్రవృత్తులే
ట జాతిని మనోనేంద్రియములకు గోచరింపజేసు. అంత 31

కం॥ అదిగని పరిపూర్ణుడపుడు
పదమల మతి యగుటఁ బంది జయ్యన దీర్చెన్
అదిదాల్ల కలియు చోటను
పిదయావుల చుట్టిముట్టి యింపుగ గమచో— 32

తే॥ పదినెలలలో నే ఆపురి మొదపులన్ని
అచ్చుగుద్దిన యట్ల రూపెచ్చు తచ్చు
యింతయును లేక దూరం నీనె జెలగె
రంగురూపమ్ము పర్వమ్ము పొంగి పార 33

కం॥ *కలుపొన్నను ప్రకృతాంగ
మలచెను పదువీధి వామె మహిమన్ జరిలో
గల రాతి బండలెల్లను
కలుపొన్నలు వొచు పెరిగి కళకళ దాల్చెన్ 34

కం॥ ఒక్కెడ పదుపీధి నడుమ
కుక్కుట రాజంబు మరువ గొక్కొరొ క్కోక్కో
దిక్కులను పిక్కటిల్లగ
పెక్కుర కుమికూడి కోడలాడెన్ జట్టన్ 35

కం॥ నెంటోపల *కలి కోడిక
తుంతూగెడు కోళ్ళ బద్దె—దూర్తుంటంచున్
దంచిన ప్రముఖులు పిగ్గిలి
తేఁవంచిరి పూర్ణ ప్రకృతి దంపతి ప్రేమలన్ 36

* రాతిపొన్న * రాతికోడి

వ॥ అచిరకాలములో దేవాలయమును పూర్తిచేసి అందు విగ్రహ
ప్రతిష్ఠ గావించి తనసతితో 37

కం॥ పరిపూర్ణాచార్య వరుడు
నిరుపమ విజ్ఞాని యగుట నిర్మల మతితో
సరయగ తీర్థ స్థలముల
పరమేశ్వరు దలచుకొంచు పయనము వెడలెన్ 38

తే॥ మార్గమధ్యంబు లందున్న మందిరముల
చెట్టుచేమల గుట్టల పుట్టలరరసి
వేడ్క లిగులొత్త కాశికా విశ్వనాధు
బ్రణుతు లిడినారు సతిపతి పరమభక్తి 39



కం॥ «పుట్టగవలె సత్పుత్రుడు;
మెట్టగవలె జ్ఞానపథము; మేదిని విలసత్
పట్టము గనవలె; కృప జూ
పెట్టగవలె ; దీనులందు ప్రియమే పారన్» 40

వ॥ అనిపాతలు ప్రణమిల్లి 41

తే॥ పెద్దకాలంబు కాశికా విశ్వనాథు
బుత్రి భిక్షను వేడ; కళత్రమునకు
కలలో విశ్వేశుడగుపించి "కులము వెలయ
బిడ్డవై పుట్టు విష్ణువో జొడ్డ తల్లి" ।

వ॥ "ఆ శ్రీమహావిష్ణువే విశ్వకర్మ భగవానుడు అతడు నీకు
శ్రీవీర బ్రహ్మేంద్రుండను పేర జనియించి; పెఱిగి; పెద్దవాడై
యజ్ఞానాంధకారమున మునింగి కొట్టుమిట్టాడు లోకమునకు
సత్పథమును చూపగల కారయోగి వైతాళికుడై వెలయును" 43

కం॥ అనవిని సతిపతి తృప్తిన్
వెనుదిరిగిరి విశ్వకర్మ విష్ణుండతడే
జనియించు నంచు సుతునిగ
వినుతింపుచు విశ్వనాథు విస్ఫురిత లీలన్ 44

తే॥ నవ వసంతము ఉన శోభ నాల్గుదెసల
జిమ్మసాగెను. వనరాజి చివురుటాకు
తొడర ధరియించి కులికెను. వెలిగె దిశల
పుష్ప సౌరభ్యములు బ్రహ్మ పుట్టు వడుచు. 45

వ॥ ఆ[illegible] మొదలు 46

కం॥ ఇచ్చోటు చేసినా[illegible]
అచ్చెలువకు [illegible]ంద్వఅ్రపమందున్
నచ్చెలుల పురిటిపోసిరి
యిచ్చారితుడు పుట్టి తల్లి యిహమున్ బాసెన్ 47


సీ॥ అత్యంతానురాగియై సతివియోగమును సహింపనేరని 48

కం॥ పరిపూర్ణాచార్య వరుడు
పరమేశుని యందుగలసి ప్రకృతిని జేరెన్
వెలిగెదునిదె యీ బాలుడు
మురిపెములను మూటగట్టి మునివాటికలో 49

వ॥ ఈబాలుని పుట్టువు పామరుల పాలిటి జ్ఞాననేత్రమైయున్నయది 50

కం॥ బిలిబిలి ముద్దుల పలుకుల
విలసిల్లుచు నెదిగినవాడు పిల్లండెవరున్
బిలిచిన వారిని జేరును
తలిదండ్రులు ఆశ్రమంపు తాపస గణముల్ 51

వ॥ ఈబాలుండు పుట్టినది మొదలు మూడుమాసములవరకు 52



తే॥ వెన్నెలంలరేల దేవతల్ వెన్నుమీర
వచ్చి పూజించిరేమొ యవ్వారి గాగ;
పదయుగముల జూచినంత సంపదల బొదలు
పాదపద్మాంచెంత గన్పట్టె విరులు 53

వ॥ బాలుని ఉఛ్ఛ్వాస నిశ్వాసములు పుష్పపరిమళమ్ములటుల
వ్యాపించి సువాసనలతో నెగడె. ఇచ్చాలుండు పసికందుగా నున్న
ప్పుడు ఎండ వేళ్ల 54

తే॥ శిష్యులొకనాడు నేరేడు చెట్టుక్రింద
నిద్రబుచ్చిరి; పాఠముల్ నేర్వ కొరకు
గురుకులంబున కరిగిన; ఉరగరాజు
ఫణము విప్పుచు ఛత్రమ్ము భంగిపట్టె. 55

తే॥ సంధ్యవేళల బాలుడు స్నానమాడు
టకని యిప్పావనిని గట్టు దరిని నిడిరి.
ప్రాకుచును బోయి నీటిలో బడియు తేలి
పాలమున్నీటి విష్ణువి భాతి మెప్పె 56

తే॥ కుండవర్షమ్ము నొకమారు కురియుచుండ
బాలు మరచిరి; [illegible]
బాలుపై నొక్కచిన్నదైన [illegible] యుంట
చెదరిపోవుట [illegible] చినుకులెల్ల 57

తే॥ ఎండవేళ్లను నొక్కమారేనుగంటి
[illegible] బడకయుండ
[illegible] రెక్కమ్ము యుండె
[illegible] బంగరై ప్రస్ఫురింప. 58

వ॥ ఇట్లతడు పదినెలల యీడుగలప్పు డొకమారు 59

తే॥ నాగుబాముండు యేతేర వేగమితడు
గుప్పిటన్ బట్టి పడగను; తొప్పునట్లు
కేకిసల్ గొట్టి విదలించి క్రిందవేయ
ప్రాణభీతితో జరజర పారిపోయె. 60

కం॥ అన్న ప్రాశము జరిపిరి
చిన్నకు నేడాదిలోన; చెవిపోగులు జ్ఞా
నోన్నతికి గూర్చి — నీలాల్
మున్నగ దీయించినారు నోములు పండన్ 61

కం॥ వీరబ్రహ్మేంద్రుడవెడు
పేరొక్కటి నిలిచె వీని పేరులలోనన్
మీరిట పిచ్చేయదురవి
సారమతీంద్రుండు వౌని చాటెను కలతో. 62

కం॥ ఇన్నాళ్లనుండి మీగుణ
మున్నేగనుచుంటి; మీకు పుత్రులు లేమిన్
ఖిన్నులగుచుంట గంటిని;
అన్నా! యీబాలు గొనము యరయుము వీనిన్ 63

కం॥ అనిపల్కు నవసరమ్మున
కనుగ్లొకుల బాష్పధార కాలువలయ్యెన్
మునియైన యతి వరునకు
ఘనమోహము గాదె పెంచు కరుణాత్ములకున్ 64

తే॥ పిల్లలను బాయనేరని తల్లులటుల
ఆశ్రమంబున గలవార లశ్రువులను
రాల్చినారలు; బాలుఁడు రక్తి గానియె
యనమరల వీరపాపమ్మ యందు మిగుల. 65

* * *

కం॥ ఇది మోర వామనార్యుడు
మదిదలపుచు గురునిబాల్య మాహాత్మ్యంబుల్
గుదిగ్రుచ్చిన చారిత్రం
బిదిపూర్వపు భాగమఖిలమింపెసలారెన్. 66



శ్రీరస్తు

కలియుగ వైతాళికుఁడు

శ్రీ వీరబ్రహ్మేంద్రుఁడు

మధ్యభాగము



కం॥ జేజే విశ్వస్వరూపా!

జేజే విజ్ఞానదాత! జేజే యీశా!

జేజే సకల చరాచర!

జేజే సదసద్వివేక! జేజే నాన్నా!

1

యనమదల వీరభోజయ్య మఱియు నాతని సతీమణి బాల వీర
బ్రహ్మముతో నందికొండకు జేరి యాత్రాటని 1

తే॥ బంధుమిత్రాదులందరానంద మొంద
కన్నబిడ్డని కన్నను మిన్నగాగ
పెంచ సాగిరి: మాహాత్మ్య మెంచు కొనుచు:
వీర బ్రహ్మేంద్రు తలవల్ల వెల్లివిరిసె 2

కం॥ వైదిక మతాను సారము
సైదోడుల తోడ బడికి చదువులు చదువన్
ఐదవ యేటను బంపిరి
మోదముతో చదివి వారి ముచ్చట దీర్చెన్ 3

వ॥ పాఠశాల యందు బాలవీరబ్రహ్మం బప్పుడప్పుడు 4

సీ॥ పద్మాస నస్థుడై పరమాత్మునని తాను
ముక్కును మూయు నొక్కొక్క మాటు:
విశ్వరూపముదాల్చు విష్ణుండనను తాను
ఉజ్జలపజ్జ నొక్కొక్క మాటు:
శివతత్త్వమును దాచి శివశేఖరనను దాను
నూహించి మదిలో నొక్కొక్క మాటు:
ముగురు మూర్తులకును మూలంబునను దాను
యోగంబు పూని యొక్కొక్క మాటు:

తే॥ నొక్కమారును సంతోష ముప్పతిల్ల
గరిటపట్టిభువిని తనుదావ గంతులిడును:

ఒక్కపరి దిక్కులను జూచి యొదిగి యొదిగి
చూపు మూర్తిత్రయంబును శూన్యమందు. 5

కం॥ ఛప్పన్న దేశభాషల
మెప్పును తలదాల్చినాడు మేల్ మేలనగా
నొప్పుచు పదమూడేటను
చెప్పిన గురువులకె కిటుకు చెప్పగా దొడగెన్ 6

చం॥ అరువదినాల్గు సత్కళల నాతడునేర్చె పదేను వత్సరాల్
సరిగను నిండకుండగనె సద్గురువుల్ వివరింప; బాపురే!
కూరియవ తారుడౌట సరియయ్యెను సర్వము నేర్వ; లేనిచో
వెలుగు నెవండు బాల్యమున నిట్టుల జెప్పడు నంతలోపునన్

వ॥ చైతన్య జ్యోతి మరియు జ్ఞానతృష్ణ ఆ బాలవీరబ్రహ్మమందధి
కముగా నుండుట వలన 8

తే॥ "ఒజ్జ ముఖమున నేర్చిన దొక్క పాలు;
ఒనర పుస్తక పఠనచే నొక్క పాలు;
ఉత్తముల సంగతింజేసి యొక్క పాలు;
ఉర్విసంచారమున జేసి యొక్కపాలు— 9

తే॥ విద్యలభియించు ననియెంచి వీరబ్రహ్మ
చివరి రెంటిని సాధింప శీఘ్రగతిని
తల్లితండ్రుల పాదాల దవిలి మ్రొక్కి
ఉల్లమున గల్గు కోరికి వెల్లడించె. 10

వ॥ అంతట పెంచిపెద్దజేసినటువంటి ఆతల్లిదండ్రులు కుమారునిపై

గల మమకారముచే నాతని నెడబాయనొల్లక యింటికడయుండి పాపాఘ్న మఠపు పీఠాధిపత్యమును నిర్వహింపుమని లికిన వారలకా బాలవీర బ్రహ్మము జ్ఞానోపదేశమొనరించుతరి పిండోత్పత్తిక్రమమొరింగింపుచు గర్భస్థ శిశువును గూర్చి



కం॥ తొలినెలమత్స్యము – ఆపై
మలినెలకూర్మంబు – మూడుమాసమ్ములలో
జెలగుచు వరాహరూపము
తలపించును పదిమాసాల్ దశయవతారాల్ 12

వ॥ అని తెలిపి నిరంతరము పరిణామము నొందు యీ జగమ్మున ఆ శిశువు జన్మించి సుఖదుఃఖములలో దగుల్కొని బాల్య యౌవనవృద్ధాప్య దశలయందు క్షణమునకొక పాత్ర ధరించుచు విశ్వరంగస్థలమ్మున

సర్తించుచు పరిపూర్ణంబై లోకమున కాదర్శమగుచు చివరకు కాల యవనిక మరుగునకు జొచ్చును. కావున నా పాత్రను నేను ధరింపకుండ నాకడ్డు పడకుడని మ్రొక్కె 13

ఉ॥ అల్లన నోరువిప్పి తన యాగ్రణి నోటిలో భూతకోటిః సం
పుల్ల నవాంబుజాళి హిమభూధర మగ్నుల సూర్యచంద్రులన్
సల్లలిత ప్రశాంతుల: ప్రచండుల, క్రూరుల, సాధుశీలురన్
కల్లరి గాండ్ర యోగులను కానగ జూపెను విశ్వరూపుడై 14

వ॥ బా వీరబ్రహ్మము యొక్క నోటియందు విశ్వరూపము గాంచిన తల్లిదండ్రులు సంభ్రమాశ్చర్యములతో నిమీలిత నేత్రులై నమస్కరించి



కం॥ జ్ఞానసముపార్జనేచ్ఛయె
సూనునిలో నధికముంట జూచినవారన్
వేనోళ్లను దీవించిరి
ప్రాణమ్ములు తల్లడిల్ల బాలుని ప్రేమన్. 15

వ॥ అంతట 16

శా. రుద్రాక్షల్ మెడఁజుట్టికా: వళపు పేరున్ జేతిలోఁబట్టి: సం
పద్ద్రవ్యంబుగ బొట్టు పెట్టి: లతికల్ బాహుద్వయిన్ జుట్టి: య
[illegible]ంద్రించెలా యజినంబు గట్టి: గ్రహముల్ శోధించి శీఘ్రంబ: యా
చ్ఛిద్రాపుండు కమండలంబు గొనియెన్ చేతన్: పాదుకల్ దాల్చుచున్

తే. తల్లిదండ్రుల పాదముల్ తలకుదాక
మోకరిలి: ప్రేమబంధంపు మోకు ద్రెంచి
వెడలె విష్కాముడట్టుల బుడమినెల్ల
జుట్టి వచ్చెడి కాంక్ష బట్టు పట్టి 18

వ. ధౌతి బస్తి నేతి త్రాటకము మఱియు కపాలభాతి యను షట్క్రియలవలన నాడులయందలి వాతపిత్త శ్లేష్మ దోషముల బోగొట్టుకొని అభ్యసించు 19

క. హరిహరబ్రహ్మ పురంబున
పరమాత్ముండైన సూర్యభగవానుని దా
దరిసెనము గోరి తపమును
చిరముగ నొనరించె మునులు దిగ్భ్రమ మొందన్ 20

వ. తపమొనరించు కాలమున ఆకలిదప్పులను వశపరచుకొని: అంతః కరణమును నిర్మలముగా నొనరించుకొని: మనోనిగ్రహముతో సమస్త జీవులయెడ మైత్రీ భావమును గలిగి: యాశ్రమ భూముల కరుదెంచు వారలకు స్వాగతమొసంగుచు జగమ్మునంతటిని తనకు విహారభూమిగా నొనరించుకొనెను. 21

2

ఆనందభైరవుండను
మౌనీంద్రుండగుచు శివుడు మహి బుట్టెను — తా
గానముల సిద్ధినడయ
పూనెన్ దపములకు పూర్వ పుణ్యము పండన్


సుక్షితి యుండు నగుటన్। నక్షీణ పరాక్రమంబు అబ్బుట కతకన్
ఋక్షముల పీడ తొలగగ ।అక్షయ తూణీరమూని యడవిలో నొంచో

వృక్షాళి మధ్య తపమున్। దీక్షగొని చేయుచుండ: దేవేంద్రుండున్
వీక్షించి; యగ్ని శిఖలను ।రూక్షేక్షణు డగుచు తపము రూపర జేయన్

వ॥ సమకట్టి: తన యింద్రపదవిని రక్షించు కొన నెంచి—

సందిని దేవుని కంతయు। పొందుగ వివరించి పంపె: భూలోకములో
నందందు మేసి యది;యా నందుండగు భైరవు నకు నమృతముగుయన్

వ॥ ఒకదినంబున నా ధేనువు వనంబున గ్రుమ్మరుచుండగా
ఇంద్రుడొక వ్యాఘ్ర రూపుడై యేపుమీరి
నందినిన్ బట్టె; చూచి యానంద భైర
వుండు విలుగొని పులినేయ వెండెనమ్ము
పులికి నాటగ ధేనువు పుడమి గూల



అంబాయని యావఱచిన। బెంబేలున్ బొంది యతడు బిరబిర చని వ
వంబున నావును గూర్చుట। కుంబలు వగపిల్లి యెడద కొందల మందన్

తే॥ అప్పుడానంద భైరవుండావు జేరి
ధరణిపై వ్రాలి కన్నీటి ధారకార
బోరు బోరున దుఃఖించి॥ పులిని జంప
నమ్మ విసరితి నమ్మమోయమ్మ నన్ను॥ 9

వ॥ అంతియేగాని నిన్నుజంపవలయునని నేనెన్నండును దలంపలేదుకాని

తే॥ ..ధేనువున్ జంపెవీడని మౌనివరులు
హీన దృష్టిని జూచెదు రెంతకైన
క్రుమ్మ మోయమ్మ నాపొట్ట క్రుళ్లగిల్ల॥
అంచుకొమ్ములపై బడ నెంచు చుండ— 11

తే॥ ధేనువనె నిట్టు లోయన్న! దేవకార్య
ములను నెరపుచో నీరీతి కలిగె; నీవు
భూరిహర బ్రహ్మ పురమునం దలరుచుండు
వీరబ్రహ్మేంద్రు వీక్షింప విఱుగు నఘము॥ 12

అంచు ప్రాణాలు విడిచిన దావు చివర। యోగివరు డుల్లమున లెస్స వేగిసాగి
యెల్ల తావులు గాలించి అల్లజేరె। వీర బ్రహ్మేంద్రు వాటికన్ వెల్లివిరియ

ఉ॥ కాంచెనాతడు యోగబ్రహ్మమును; సాక్షాద్విష్ణువున్ జిష్ణువున్;
పంచాస్త్రున్ బరిమార్చు శంకరుని; శుంభత్ జ్ఞానమూర్తిత్రయున్;
సంచారున్; ఘన మోహపాశ పటల ధ్వంసా మహోక్ష ధ్వజున్;
పంచబ్రహ్మము ఖోద్భవున్; గుణమణిన్; పద్మాసనస్థున్ ఋషిన్ 13

వ॥ అటుల ఆనందభైరవుండా ఋషిసత్తముండైన వీరబ్రహ్మేంద్రుఁ
గాంచి; తామర మొగ్గచందంబున కరమ్ములు శిరమ్మున గీలించి 14

కం॥ దండప్రణామములచే
నొండొక నుతిజేసి ఘనుడుండగ నా బ్ర

హ్మేండుండంతన్ గనులను
నిండగ వాత్సల్య పూర్ణ నిబిడ జ్యోత్స్నల్— 16

కం॥ ప్రసరింపజేసి పలికెను
"వసుధలో జన్మించి యిటకు వచ్చితెయనఘా!
కుసుమించిన నీతపమును
మసిజేసెను యింద్రుడకట! మాత్సర్యమునన్ 17

వ॥ తృణమ్ముల భక్షించి; సరోవరమ్ముల నుదకమ్ముల గ్రోలి; ప్రతి ఫలమ్ము నాసింపక; ముల్లోకముల కమృతధారలం గురిపించుచు మహోప కారమ్ములొనరించునట్టి గోమాతను బుద్ధిపూర్వకముగా చంపక పోయినను

కం॥ గోహత్యా పాతకముల
నూహింపగ తరమె దాన నుర్విని మరలన్
సాహెబునై జన్మింతువు
గోహత్యలు మాన్పుకొరకు గోవుల గావన్ 19

వ॥ బ్రహ్మపుట్టించును; విష్ణువు రక్షించును శివుడు లయమొనరించును. ఈజన్మము నందీవు ఆనంద భైరవుండవైనను పూర్వజన్మమున లయ మొనరించు శివుండవు. అందుచేతనే పూర్వజన్మంబునందలి గుణంబులు యీజన్మంబున సహితము నిన్ను వెంటాడి నీచే గోహత్యాపాతకంబులు గావింప జేసినవి. ఐనను మఱుసటి జన్మలో నీవు 20

కం॥ దిద్దయు నాశిష్యుడవై
విద్దియలడుగంటి నేర్చి విఖ్యాతుడవై
పిద్దయ యనబడి ధరణి
ప్రసిద్ధిని గనెదీవు సకల సిద్ధులతోడన్ 21

వ॥ కావున తొలుత నీవు
22

తే॥ యోగమార్గాన అసువుల వేగ విడిచి
పుడమి బుట్టుము: నేయాత్ర పూర్తి చేసి
తిరిగి వచ్చెదు నంతలో తిరిగె దీవు
నీవు శివుడవు: నేహరిన్ నిజము సుమ్మ. 23

తే॥ అంమవచియింప— దనుష్న ద్రుంచనెంచి
వేగ ఆనంద భైరవ యోగి పూ౨
యోగ మార్గాన ప్రాణాలు వేగవిడిచె
లోకమును నుద్ధరింపంగ నేక దీక్ష. 24

3

మహత్తరమైన సంకల్పము; సహనము; ధైర్యము
మరియు ఆత్మోపలబ్దిగల 1

కం॥ శ్రీవీర బ్రహ్మేంద్రుడు
భూవలయమునందు గలుగు పుణ్యస్థలముల్
శ్రీవెలయ గాంచుచుండగ
ధ్యానములో దోచె కొన్ని బాధాత్మకమై 2

సీ॥ ముక్కు-మొగములేని మూగబండల కవని
ఘనముగా పూజలు కలుగుచుండ;
దివ్యతేజముగల్గు దేవతా శిల్పముల్
పెంటదిబ్బలపైన మంటినుండ;

ఆకాశమెత్తున నలరారు దేవళాల్
సూకరావళి పందు చోటులగుట;
మూరెడెత్తునలేని మురుకరా గుళ్లకు
పచ్చపితోరణాల్ నిచ్చలుంట

శిల్ప సంపద మూర్ఖులు చెఱుపుచుంట;
బుద్ధ్యాకారములు పూజ పొందుచుంట;
ఉన్న శిల్పము రక్షింప కూరకొనట;
హృదయ బాధాకరంబులై మొదము జెఱచె 3

సీ॥ వాగులు వరదలు సాగిసంద్రము చేర
బంధింప జూడరు పైరుకొరకు;
దిగుబాటు దారుల వగ చెందుదురె కాని
పూనరు సరిచేయ పుణ్యుడొకడు;
చక్రవడ్డులుగట్టి చావదోతురె కాని
ప్రకృతి సంపద నింత పవిత్రగొనరు:
మురికి కొంపల క్రమ్మగ్గి మూల్గుచుందురె కాని
శుభ్రత కిసుమంత చోటొసంగ;

తే॥ రింత కంతకు విద్యావిహీను లగుచు
పాడురోగాల గూడులై పరితపించు
మూఢమతులకు జ్ఞానమ్ము ముక్తి నొసగ
జ్ఞాన మే బ్రహ్మ పథమని గాంచలేరు

కం॥ హరియన విజ్ఞానంబగు
హరివశసన బుట్టిపెఱిగి హరియింపబడున్
హరిహర బ్రహ్మలు నొక్కరె
గురువు హరియు జ్ఞానమొకటె గురు తెరిగినచో

తే॥ విశ్వమెల్లను విజ్ఞాన విలసితమ్ము
జ్ఞానలవలేశులైన యజ్ఞానులెట్లు
ముక్తులగువార లూరక "ముక్తి ముక్తి"
యంచు వచియింప నాముక్తి యబ్బునెట్లు 6

తే॥ ధరణిలోగల్గు సకల భూతాళియెల్ల
హింసవిడనాడి సుఖముగా నెదుగుచుండు
నట్టి విధమది ముక్తిగా నెంచదగును
ఊరకయ ముక్తి యేరీతి ఊడిపడును. 7

తే॥ జ్ఞానసముపార్జనాసక్తి కలుగకున్న
ప్రకృతి గుణములు యేరీతి పట్టు వడును?
ప్రకృతి లోతుల నిసుమంత బడయకున్న
దైవమును గాంచు నేరీతి ధరణి జడుడు. 8

తే॥ వేదమున విద్య: విద్య విజ్ఞానమయము
విద్య విజ్ఞానమును లేని వేదమేల?
మూఢ ఆచారముల బడి మునుగుచున్న
మెట్ట వేదాంతముల నేమి మేలు కలుగు? 9

తే॥ పృథివి జనులకు విజ్ఞాన బీజములను
చాటిచెప్పిన కొంత యేనాటికైన
ముక్తి వడయుదురని తన శక్తి కొలది
అవని బోధింప దిరుగు ప్రయాణమయ్యె 10

తే॥ చుట్టుపట్టుల గలయట్టి పట్టణముల
పల్లెలందున జ్ఞానమ్ము పంచియిడుచు:
శిష్యవర్గాళి నెల్లను జేర్చికొనుచు:
తారకము బోధచేసెను వీరగురుడు. 11

వ॥ తారకమనగా తరించుట లేక దాటుట. కావున 12

కం॥ కష్టమ్ముల గట్టెక్కుట;
దుష్టత్వము మానుకొనుట; ధూర్తుల కడకున్
నిష్టను దోలుట; వ్యాధుల
ద్రష్టలకే మాన్పుకొనుట తారక మరయన్. 13

తే॥ ఆశలను తెగగోయుట యరయ నొకటి;
కొండెములు చెప్పకుండుట రెండు జూడ;
మొరకుతనమును వీడుట మూడు తలప;
తారకమ్మన యీరీతి దవిలి యెన్న. 14

క॥ ఈరీతి జ్ఞానబోధ: లుపాసనగతి జేసికొనుచు బ్రహ్మేంద్రుడు తా
జేరెనల నందికొండకు కారణ జన్ముడు దివ్యకాంతుల తోడన్ 15

వ॥ చాలాకాలమునకు పిమ్మట స్వగ్రామమునకు తిరిగివచ్చుటచే 16

తే॥ బాలుడుగ నున్న పెరిగిననేలయందు
తనకుగల ప్రేమ పెంపున ధరణిఁ వ్రాలి
మోకరిలి కొంత మృత్తికఁ స్వీకరించి
నోట నిడుకొనె కన్నుల నూటలూర. 17

క॥ వెంటనే తనను పెంచి పెద్ద చేసిన తలిదండ్రుల గాంచు
కుతూహలముతో పూర్వము తానున్న యింటి కడ కేగగా— 18
పెంచిన తలిదండ్రులెపుడో పంచత్వము నొందినారు— పంచన జ్ఞాతుల్
వంచుకొన దని తాసాధించక తగవుడిగి; వారి దీవించె కృపన్ 19

వ॥ కొన్నినాళ్లట నిలిచి బంధుమిత్రాదుల యోగ క్షేమంబులరసి
వారలకు జ్ఞానోపదేశమ్మొనరించి దేశసంచారమ్ము గావించుచు బనగాన
పల్లెకు చేరుకొనెను. 20

4

నిండైన నవ్వుముఖమున
కుంకుమ ప్రభలు: భూతి కుంకుమ: మెరయన్.
దండల: మెడలో: దండల
మండలి: మెండైన మూర్తి మత్వమ్మలరన్ 1

తే॥ గరిమ రెడ్డి యచ్చమ యను కాపుతల్లి
వీర బ్రహ్మేంద్రులో దివ్య వెలుగు జూచి
తనదు గృహమందు వసతిని తగనొసంగి
విచ్చలను భుక్తి కిచ్చుట కిచ్చగించె. 2

తే॥ ఉప్పు బెల్లమ్ము గరిగించి చిప్పలందు
తనిన య బలి పోయునాతల్లి లెస్స
కూడు దొరకక కడుపులు మాడునపుడు
దీనులగు పేదప్రజలకు దిన దినమ్ము. 3

ఆ॥ జొన్న సజ్జ కొఱ్ఱ గిన్నెలందున బోసి
పంచలందు గట్టు పక్షి తతికి:
నీరుపోయు ద్రాగ చూరుల వ్రేలాడు
బోకలందు పులుగు మూక కొరకు. 4

వ॥ శ్రీవీర గురుండు 5

కం॥ అచ్చోగల పురజనములు
ముచ్చటపడ జ్ఞానమార్గమును బోధించెన్
వచ్చని తరులతికలు ము
న్నచ్చెరువుగ వతని హృదయ మాకట్టు కొనన్ 6

వ॥ తదనంతరము శ్రీవీర బ్రహ్మేంద్రుండు జీవిత పరమార్థమును
గూర్చి యోచింపుచు విట్లని తలపోసెను. 7

తే॥ ..మానవుండగు వాడెవ్వడేని జగతి
యోగియైనను దేవేంద్ర భోగియైన
విశ్వమున భక్తి కేదియో నీతికలిగి
పనిని చేయంగ వలె జుమీ పగలునైన.. 8

ఆ॥ ..ఎట్టిపనులు లేక యేపూట కాపూట
మెక్కునట్టి బ్రతుకు కుక్క బ్రతుకు
మోక్షకామియైన ముక్తి కలిగెడు దాక
బ్రతుకవ యుగాదె బ్రహ్మయైన.. 9

వ॥ ..గరిమచెప్పి యన్నపమ్మకు వందకొలది గోవులు కలవు వానిని
గాచుట శ్రేయస్కరమ్ము.. 10

కం॥ అనితలచి వీర బ్రహ్మము
వని గోవుల ద్రోలుకొనుచు వడిజనివానిన్
గనమల మేపుచు నెప్పగ
దొనసీళ్లను త్రాపి నీడ ద్రోలిన పిదపన్ 11



తే॥ ఇసుకలో దిద్దబెట్టుచు పసులకాడి
కుఱ్ఱకుంకల నొకచోట కూడజేసి

ఊతమునండ్లతో గాదంగి లేతమట్ట
లందు వ్రాయించె చదివించె నాటమాన్పి 12

కం॥ శ్రీలలర దివ్యమహిమల
కాల జ్ఞానమ్ము వ్రాయ కౌతూహలియై
మేలగు రవ్వల కొండను
చాలగ మది మెచ్చె స్వప్రకాశాంకంబలరన్ 13

కం॥ రవ్వలకొండ బిలమ్మున
మువ్వల గంటలతోడ నృత్యములట్టుల్
మొవ్వాకు పైన వ్రాయుచు
బువ్వను తిననొల్లడతడు పూర్ణుండగుటన్ 14

తే॥ తాటియాకులు వలయుచో దాటికడకు
వెళ్లినంతనె శిరమును ప్రేలవంచి
యాకులందించు నాతండు అరసిమేలు
తాళ పత్రాళి గోయును తగినరీతి. 15

కం॥ వ్రాతముగియ పత్రమ్ముల
నాతడు అచ్చమ్మయింట నాయైవేళన్
పాతరలో భద్రపరచి
మూతగ విడు పనుపులంత ముఖ్యములగుటన్ 16

ఆ॥ చింతచెట్టు బుట్టి చెన్నొందుచున్నది
వాసిత ప్రతులు గలుగు పాతరందు
మూడువంద లరువ దేడులు గడిచినా
కొటుకటులనుండు కాయలెల్ల 17

కం॥ అమ్మతెలి: కలర: ప్రబలిన
కొమ్మల మధ్యంబునందు కుంకుమరీతిన్
చెమ్మగిలి సొవలు గారెడు
నమ్మచు భక్తాళి పూజ నడపెడు నిచ్చల్ 18

వ॥ వీరబ్రహ్మము సాయంకాలంబైన యంత కాలజ్ఞానమ్మును
వ్రాయుట ముగించి యుడవిలో 19

కం॥ పిల్లనగ్రోవూది: పసుల
ఉల్లము రంజిప జేసి; యొకబున్నిమిరా
గల్లమెడ గంగడోలను
అల్లల్లన దువ్వి త్రోలి యాప్యాయతతో- 20

తే॥ సంజవేళల నావుల గుంజలకును
గట్టకే చేతిసైగచే గట్టువడగ
జేయునాతండు; విడువంగ జేయు నటులె.
యావులెల్లను చియ్యతో నలరుచుండె. 21

తే॥ "పసులకాపరులెల్లరు విసిగి కానక
ఎంతమేపిన బలుప వాపంత కూడ
వందలావుల మంద లెందమలర
నెట్లు మేపెడు నొక్కడనియాశ్చర్యజెంది 22

వ॥ పసుల కాపరులు కొందరు 23

తే॥ వీరబ్రహ్మేంద్రుడొనరించు విధములెల్ల
చాటుమాటున గనిపోయి చాటివారు

గడెమ చెడ్డి యచ్చమకటు గానిపోవి
మాటలను బూటకాలతో మనసువిరుగ 24

వ॥ అంతినాయము 25

కం॥ "సంకటి ముద్దకు తోడుగ
వంకాయల కూరజేర్చి వడియాల్ పెరుగున్
ఇంకెన్నొ రోజువిడ నీ
కుంకయిట్టుల జేసెనంచు గోపము చెందెన్. 26

కం॥ అదిగవి పీర్బ్రహ్మము
కదుపుల నొకచోట ద్రోలి కట్టన్ జుట్టన్
బిదిలముగ గిచి గుహలో
నాదిగెన్ దవ కార్యమందు నుత్సాహముతో 27

ఆ॥ అప్పమాంబవచ్చి యాలమందలజూడ
నెమరు వేయుచుండె నిలిచియొకట
"మేపుతేక యెట్లు మేపారె" నని వాని
చుట్టుగీతచూచి చోద్యమందె. 28

వ॥ అల్లంత దూరమున 29

తే॥ పులులు సింహాలు బరి ద్రొక్కి కలగుపడెను
చూపుగానక; తనువెల్లసోలి; నోరు
తెరువరాకను; పిల్లులై పరుగు లెత్తి
ఆలమందను దాకంగ హడలియుండె 30

వ॥ అప్పమాంబ బెరయివలనే యుండిపశువులను 31

తే॥ ఎంత్రయదలించినను గాని నుంతయైన
కదలవయ్యెను; తానొక కఱ్ఱబూని

తోలు– బిక్కిదొక్క– మసకలుదోచి కనులు
కానరావయ్యె వెనుచన గాంచగలిగె. 32

వ॥ అంతనా కాపుతల్లి 33

తే॥ చేయునదిలేక గుహకుదాజేరి చూడ
రేఖపై యేమి యేమియో గీకుచుండె
ఐదు పడగల నాగుబామాడ దొడగె
గొడుగుగా విప్ప తలపైన ఎడమ విలిచి 34

వ॥ ఆబాలవీరబ్రహ్మం బతీంద్రియ జ్ఞానసంపన్నుండై కాల జ్ఞానమును వ్రాయు చుండగా 35

తే॥ దివ్యకాంతులు వెదజల్లఁ దేహమెల్ల;
కనులు మిఱుమిట్లు గొలుపుచు గానబడిమె;
ఆదిమధ్యాంత రహితుడౌ యపరిమేయు
డైన విష్ణువివలె దోచె యమిత రుచుల. 36



కం॥ "విన్నది యొక్కటి యిప్పుడు
కన్నది వేరొక్కటయ్యె కరుణామయ; మీ
రెన్నగ నాభవ బంధము
లన్నిః త్రెంపంగ వచ్చినట్టి మహాత్ముల్– 37

ఆ॥ అంటువందనమ్ము లర్పణగావించి
యచ్చమాంబ మ్రొక్కి యవసరమున
పనుల గాచువారు పరికించి పక్వమ్ము
తప్పు గావుడంచు తల్లడిల్లిరి. 38

కం॥ వీరబ్రహ్మేంద్రుడపుడు
వారలకును జూపె వివిధ పక్వాన్నంబుల్
ఏరీతి విడెను అచ్చమ
యారీతివి: చోద్యమంది రందరు మిగులన్. 39

తే॥ చూపరే! బాలుడేరీతి బ్రతుకుచుండె.
ఇన్నినాళులు ఓగిర మింత లేక?
పెట్టినాడవంటి యన్నంబు పెట్టినటులె
నుండు చెడిపోకయుండెనో! యిన్నిదినా? 40

వ॥ ఇవి మాతృశ్రీ మహిమల్ గనగా: వినగా: నాకస్పృశున్
టి: వర మందు నెందు దగబోరు వారు చెప్పుకోగ: మా
మ వన మంట గంటిమిట పాటిగపాటవ: మీ తపస్వి పై
బ. విమేల? యీర్ష్యయసి బుద్ధి దలంచుచు మ్రొక్కిరందరున్ 41

5

వీరబ్రహ్మేంద్రు మహిమలపారగతిని
నేలనాలుగు దిక్కుల నిండిపెలయ
దరిసెనము జేసి యాగంటి పురిని ప్రజల
వీరబ్రహ్మేంద్రు డొక్కంచు వెడలినారు. 1

కం॥ త్వరితగతి యచ్చమాంబయు
నరిగెను బ్రహ్మేంద్రు వెంట యాగంటికి: వా
రి సపరు యాగంటీశ్వరు

ధరిపెన మొనరించినావు దవిలిన భక్తిన్. 2

వ॥ తరువాత నూనూగు మీసముల వీరబ్రహ్మేంద్రవ్రతం గలపా
భక్త బృందమ్మును సమీప మంగలి కొండపై సుషీకాం ప్రాంతమ్మున
కూర్చుండ నియమించి వారల కీడువున బోధించెను. 3

తే॥ కష్టసుఖములు సమముగా గాంచునటుల
వృద్ధి జేయుడు మీలోన బుద్ధిబలము;
ఎడదలందున నీచమ్ము నెసయజేయు
దుష్ట విష వృక్షమును చెండి శిష్టులగుడు. 4

తే॥ దైవమందున భక్తిని దవిలి నిలువు
బలము నెదలందు దాల్పుడు వెలుగు సిరులు;
మంచి వారల బాధించు వంచకులకు
ప్రబల గర్వాంధులకు మ్రొక్క పాడికాదు. 5

ఆ॥ కులమతంబులనెడు గోడలమధ్యలో
చిక్కుకొనకు దొట్టి దిక్కుమాలి;
వెలయబోరు మీరు విశ్వాత్మకులు నౌచు
బావికప్పలటుల బ్రతుకుచున్న. 6

తే॥ సంకుచిత భావముల బూవి మంకుపట్టి
సద్వివేచన భావాల జంపబోకు
ధరయ యౌన్నత్యమునకివి యాటపట్టు
లబ్బజేయును సిరులెల్ల సవవి మీకు. 7

తే॥ మంచిపనులను జేయ శ్రమించు డెపుడు
ధూర్తులగువారి జేరకు దార్తి గఁగు
ఆర్తులగువారలను మీరలాదుకొనిన
ఆపవి పరమేశ్వరుడు మిమ్ములాదుకొనును. 8

కం॥ అచ్చమ్మ వీరబ్రహ్మం
బిచ్చెటను వేదశాస్త్ర మరయుట కతనన్
మెచ్చినట్లె కొండ యను వే
ల్పెచ్చినద్దాని దియ వర్తిలు నేడున్. 9

వ॥ యాగంటి యూరి వెలుపలనున్న జుట్టేటి యొద్దున గరిమరెడ్డి
యచ్చమ్మగారు శ్రీవీరబ్రహ్మేంద్రునికొలకు 10

తే॥ భూమిలోపల గట్టించె లోమఠంబు
వీరబ్రహ్మేంద్రు డందుఁ జేరినతను
బ్రహ్మరంధ్రంబు కెక్కించి ప్రాణములను
యోగమందున విహరించు యోగివగిది. 11

6

ఆశ్రమమ్మునకు సమీపమున 1

కం॥ గురుకులమును నెలకొల్పెను
గురువగు శ్రీవీరబ్రహ్మ కోవిదముఖుడై
యెరుగంగ జెప్పె విద్యల
నరుదెంచిన శిష్యతతికి అహ్యాయుతతో 2

వ॥ ప్రతినిత్యము శ్రీవీరబ్రహ్మ చింతను 3

కం॥ పంచముఖ బ్రహ్మకర్మల:
పంచాణన శాస్త్రములను: ప్రామాణిక మౌ
పంచాంగ: వాస్తు: వైద్య: సు
సంచిత జ్ఞానమ్ము జాటు సచ్చిష్యులకున్. 4

వ॥ గురుకుల ప్రాంగణమున శిష్యులచే పెంచబడిన పూలమొక్కలు 5

ఆ॥ మల్లె మొల్లకట్ల మందార సంపెంగ
చంతిజాజి పోకచంతి పొన్న
గరుడవర్ధనమ్ము గన్నేరు గోరంట
నందివర్ధనమ్ము విందు గూర్చె. 6

వ॥ ఉత్తర దేశపు విశ్వకర్మకులజుడగు భద్రకీర్తి వేంకటాద్రి శర్మయను విశ్వబ్రాహ్మణున కాతని కులసతి యగుమాయాదేవి యందు బ్రహ్మమొక్క యంశమ్మున నొక కుమారుండు కలిగె. వారలాతనికి బ్రహ్మానందుండని నామంబిడిరి అబ్బాలుండు బాల్యకాలంబున తండ్రికడ సమస్త విద్యల నభ్యసించి పెరిగి పెద్దవాడై 7

కం॥ బ్రహ్మాంశ మందుబుట్టిన
బ్రహ్మానందుండు జగతి పావన పేర
బ్రహ్మపదము జేరె వెలుగగ
బ్రహ్మ జ్ఞానమ్ము పరబ్రహ్మంబయ్యెన్ 8

కం॥ తిరుగుచు బ్రహ్మానందుడు
మఱి యన్నాజయ్య యగుచు మహిలో దగనీ
గురువరు నన్వేడి జేరెను
గురుతెరిగి యొక నొకడు కూరిమి వెలయన్ 9

వ॥ శ్రీవీరబ్రహ్మంబు అన్నాజయ్యను శిష్యునిగా స్వీకరించి బ్రహ్మజ్ఞానమ్మును బోధించి వినయాంతర వానిగ నొనరించి లోమశమ్మను నామాంతరముగల "నేలమఠమ్మనాతని కప్పగించి తనకు బదులుగా దానిని నిర్వహింపుమని తెలిపి 10

కం॥ ధరలోగల వత్తిక్రమము
అరయుచు జ్ఞానామృతమ్ము నాయాప్రజకున్
నెఱిగింపుచు వర్ధిలుమనె
గురుతర భారమ్ము బెట్టి గురుడాతనిపై. 11

కం॥ కాలజ్ఞానామృతమును
మూలము ముట్టంగ దెలిపి ముక్తికి త్రోవల్
వేలవిధంబుల జూపెను
ఆ లోమఠమప్ప జెప్పు నప్పుడు వరుసన్ 12

7

శ్రీ బ్రహ్మానందరెడ్డి యనంబడు పేరుతో

తే॥ గరిమరెడ్డి యప్పమ్మకు గలడుకొడుకు
తొలి జన్మలొనర్చిన కర్మల్ దుల్లజేసె;
పాతకమ్ములు వెంటాడి క్రోధపెట్ట
కనుల చూపెల్ల నశియించి గాంచలేదు 2

వ॥ తల్లి యొకనాడు వానిని తనవెంట శ్రీ వీరబ్రహ్మేంద్రుని కడకు
గొనిపోయెను అప్పుడా రెడ్డి బిడ్డ 3

తే॥ వీరగురువరు పదముల జేరి మ్రొక్కె;
కనుబొమల మధ్య వేలితో బిణికె గురుడు
క్రమముగా చూపు కలిగెను; కాంచసాగి
అల్లనల్లన నయ్యాడె తల్లిసరస. 4

వ॥ త్వరలో వాని [illegible] చూపు సంపూర్ణముగా బాగుపడుటచే
నొక్కదినంబున 5

ఉ॥ మిత్రుల భాగ్యశాలిగన భ్రమించి సమంచిత రాజవీధులన్
దాత్రి [illegible] హస్తుడయిరాగ పురాంగనలున్ బురోహితుల్
అత్రిమునిం గనుంగొని బియాడె; వయారముతోడ తీవిగా
నత్రిమునింతలేవి యతివిశ్వము దేగతి గాంచగల్గెనో? 6

చ॥ అనివినయమ్ముదోప దగనాతని వేషిన; యాత డిట్లనెన్
"ఘనుడగువీ బ్రహ్మ దయగంటిని మంటిని తొంటియట్టులీ
కనుఁను.. అంచుజెప్ప నగుగాకని బ్రహ్మముఁజేరి మ్రొక్కియా
మనుజుఁడు; దీవసల్గొనిరి భక్తి ప్రపత్తుల బ్రస్తుతింపుచున్ 7

8

వీరబ్రహ్మేంద్రు మహిమల చారుదొకడు
పుల్ల హృదయుని జనగానపల్లి విభువ
కెరుక పఱచిన నాతడగ్గురు మహాత్మ
వీరబ్రహ్మేంద్రు బిలిపింప వేడ్కఁ బంచె

ఉ॥ బోయలు పోయి పల్లకిలొ పూజ్య మహాత్మ గుణాత్మ సద్గురున్
మోయుచు: దాళమేళములు భోరన మ్రోయ సవారు కోటకున్
జేయుచు జైనినాదములు శ్రీ విలసిల్లగ దెచ్చిరెల్ల రా
ప్యాయత దోప జూపరుఁ ప్రాంజలులై విరుకెల్ల జల్లగాన్



జనగానిపల్లి సవారు; స
వినయముగా నెదురుకొనుచు: విశ్వాత్మకుడౌ

ఘను వీరబ్రహ్మేంద్రుని
దన పీఠము నందు నిలిపె దవిలిన భక్తిన్

తే॥ అర్ఘ్య పాద్యాది పూజల నలరనొసగి;
నిండు పేరోలగంబు నందుండి మ్రొక్కి;
దివ్య మహిమల జూపంగ భవ్యలీల
వేడుకొనునంత నవ్వుచు వీరబ్రహ్మ

తే॥ జరుగుచున్నవి; జరిగెడు జరిగినట్టి
విషయ జ్ఞానమ్ము కలిగిన విబుధుడగుట
తాను స్వయముగ వ్రాసిన తాళపత్ర
కాల జ్ఞానమ్ము పఠియించె మేలు వరణి

వ॥ తదనంతరము

తే॥ "మూసి పళ్లెరమున వాసిగా నేవేని
తెండ" యన్న దాసి తెచ్చియునిచె;
నెత్తురట్టుమున్న క్రొత్తదౌ మాంసమ్ము
సభికులెల్ల జూడ సంభ్రమమున

ఆ॥ చేరలేము దరికి; పారజూడగలేదు;
యెత్తి చూడలేదు; యొత్తలేదు;
పగిలిగారు పుచ్చ పళ్లెంచు గుడ్డనె
తేజ మలర గాంచె రాజు నిజము

తే॥ దస్తి గప్పుచు నొకడు "నమస్తే" యనుచు
తెల్లనగు మల్లె పూవుల దెచ్చియునిచె.
"ఎట్టి గన్నేరు పూవులై యెనగు గాక"
అంచు నెత్తగ దస్తిని యమ్మె వటులె

తే॥ ౼తాటి చెట్టంత దుర్గను తాండవమ్ము
నాడ జూపెద్దు నని పల్కి నంతలోన
వాలు౼ చాలని మహిమల్ వరల భక్తి
అన్య మతముల నీర్ష్య లేదనగ తనకు

తే॥ గురుని౼లో మఠేశుని౼ పూజ కొరకు సతము
ధూప దీప నివేదనల్ రేపుమాపు
జరుగునట్టుల మాన్యమ్ము బరగనొసగె
ఎల్లవారలుగన జనవల్లభుండు

చ॥ ఘనముగ సత్కరించి తగ కాంచనచేలములన్; గజావరో
హణమును జేసి జేసియు; పురాంగణ వీధుల వాద్య బృందముల్
ధన ధన మ్రోయ దిక్కుల వసుధావరుడల్లన సాగనంపె; సం
జనిత నవీన భక్తి యెద జాలగ గ్రాలగ సాగి మ్రొక్కుచున్

వ॥ శ్రీ వీరగురుండు యాత్రలొనరింపుచుండ నాయా ఋతువులందు

కం॥ వెలగలు; కలిపెలు; మామిడలు;
బిక్కులు; నేరేడు; తుమికి; బమజెముదులు; రే
గులు; ఉల్లెంగలు; చింతలు
ఫలవంతములగుచు దారి పక్కల నొప్పెన్

9

శ్రీ వీరబ్రహ్మేంద్రుండు యాగంటి గ్రామంబునందలిజ్జత్తిజ యెద్దునం గల లో మఠ బునందుండి యాతా యాత జనంబులకు జ్ఞానోపదేశమ్మొ నరించుచు; సందేహముల దీర్చుచు నొక్క దినంబున

కం॥ అన్నాజయ్యకు నచ్చుచు
తన్నప్పగ జెప్పి మఠము; గొలువసిన్నిలున్

గన్న విధులెల్ల దెలిపి; యాస్థలం
బన్నిటి వానల్ల జూపి యాదమ్మెంద్రై

వ॥ లోక కళ్యాణార్థమ్ము దేశాటనమ్మొనరింప వమకట్టి యట నుండి బయలు దేరను

ఉ॥ దేవరపెల్లి జేరి గురుదేవుడు గాంచెను అందు జీర్ణమై
త్రోవయు దొంకలేని గుడి; దోరపు భక్తివి బాగుచేయగా
జేవగలట్టి పెద్దలను చెప్పెనొక్కట గూర్చి రాకలన్
బోత్రిపుమ జేసి కట్ట నదిపోయిన వారల గూర్చి దీక్షతో 4

కం॥ పార్వతి పరమేశ్వరులన్
బూర్వంబున్నటుల నిలిపి పూజించెను ఆ
పర్వదినంబు దేవత
లుర్వీన్ విహరించి శుభం లొనగిరి పాజలకున్ 5

వ॥ శ్రీ వీర గురుండా యూర

తే॥ వీర భద్రుండు లేకుంట నేరమంచు
స్వీయ హస్తమ్ములన్నొక్క శిలను దీర్చి
తగ జలాధివాసమ్ముకర్తె నిగమ విదుడు
అల కుముద్వతి నదిలోన నిలిపె నొకట

వ॥ అయ్యది దరుసుందరసముస భద్ర పరుపబడి యుండను

కం॥ అద్దమ్ముదక్రతి జాడను
పెదమ్మ కారు మొగులు పెళపెళ మటిమెవ్
దిద్దమ్మపి వర్షించెను
గద్దముకై వాగులవ్వి గలగల పాటెన్

కం॥ ఉప్పొంగెనల కుముద్వతి
తెప్పలుగా, వృక్షతతులు తేలెను హయముల్
రొప్పిన క్రియ తెలినురుగుల
కుప్పలు పరుగెత్తె అలలు కోపెను గట్లన్ 10

కం॥ ఒకచోటి యిసుక మెట్టలు
యొకచోటికి తరలిపోయె నూడ్చినయట్టుల్
టకటొంకు లేక భద్రుడు
చెక చెక అలాడు పల్లె చేరెన్ వరదన్ 11

కం॥ మఱునాడు నీటగానక
గురుడగు బ్రహేంద్రదపుడు కూరిన భక్తిన్
గుఱుతించి మ్రొక్కి జగ..మని
వఱలగ నాశించె వీరభద్రున్ మదిలో 12

వ॥ వఱద నీటం గుముద్వతీ నదిలో కొట్టుకొని పోయిన వీరభద్రుడింద ల్లాడు పల్లి ప్రాంతమ్మున నడుములబంటి నీటిలో నిలిచి పోయెను. మధ్యాహ్నకాలంబున పసులకాపరులు తమ పసుల మేపి చెట్ల నీడల పరుండజేసి నదిలో దూకి యీదుచు నీట మునింగి గవ్వల నాలుచిప్పల నెచ్చుచు నొకడు "ఓఓ.. యని కేకలు వేయువారలు "ఓలోఓలం..చు నొకరిపై నొకరు నీరు చిమ్ముకొనుచు కేరింతలు కొట్టుచు దాగుడుమూత లాడదొడంగిరి. వరద నీట గొట్టుకొనివచ్చి ఒండ్రుమట్టిలో శిలారూపమున నున్న వీరభద్రుడు వారి కోలాహలము విని సంత మేను పులకరించి చైతన్య వంతుడై యువకుని రూపము ధరించెను 13

కం॥ నవయువక వీరభద్రుం
డవిరళ తనుకాంతితోడ నల్లాడపల్లిన్
గవ మహిష మేష పాలక
నివహంబుల గూడి యాడు నీటన్ దరులన్ 14

తే॥ ఎల్ల తెరగుల క్రీడలయందు దానె
మేటి యై లెస్స గెలుపొంది నీట జొచ్చు
ప్రతి దినంబును బాలురా స్థితిని గాంచి
యూరిలో నెల్లవారికా తీరు దెలుప 15

వ॥ గ్రామీణలెల్లరు పసులకాపరుల మాటల నమ్మనొల్లక మఱునాడు

తే॥ పొంచి మరుగున నిఖిలమ్ము గాంచి; నీట
వెదకి; వీరభద్రేశ్వరు విగ్రహమ్ము
వెలికి గొనివచ్చి నిలిపిరి వేడ్క, పిదప
అల్ల తరలించి రల్లాట పల్లిలోకి

కం॥ మంగళరవములు చెలగగ
బంగారము తొడిగి వీరభద్రుని మేనన్
సింగారము కైచేసిరి
పొంగుచు నెదలందు భక్తి పూరితులగుచున్ 18

తే॥ దేవళమున ప్రతిష్ఠించి దేవకొలది
యన్నదానంబు జరిపించి రవనిజనుల
కెవ్వరకు లోటులేకుండ వింతగూడ
దిశల వ్యాపించె వార్తలా దేవు గూర్చి 19

వ॥ యాత్రాభిలాషియై 20

ఆ॥ ఊరనూర దిరిగి వీరబ్రహ్మేంద్రుండు
ప్రజకు జ్ఞానధనము పంచియిడుచు
మెల్లగాను చేరి యల్లాడపల్లికి
వీరభద్రు గాంచి విస్తుపోయి 21

వ॥ తాను చేక్కిన శిల్పమ్మగా నెఱంగి; ప్రాణ ప్రతిష్ఠ గావింప బడుట
జూచి దానికి నమస్కరించి, తన శ్రమ వ్యర్థము గావందులకు సంతసించి;

కం॥ వెల్లువ నీమగు దేవర
పల్లియవిడి యిటకు జేరి ప్రజ మొక్కులతో
జల్లంగ వెలిసినాడవా:
యల్లాడాసల్లికేను అనుకొని నటులన్॥ 23

వ॥ అని పలికి నాడప్పటనే బస యొనరించి నిద్రించిన; కలలో వీర
భద్రుండగుపించి శ్రీ వీర బ్రహ్మేంద్రునితో 24

తే॥ "వీరభద్రుండననునన్ను వేడ్కతోడ
మూగరాతిలో శిల్పించి బాగుమీర
జీవ కళనించి ప్రజల జేజేగ దీర్చి
మొక్కు లందించినావు పెంపెక్క జగతి॥ 25

వ॥ కావున నేను ప్రత్యుపకారముగా 26

తే॥ పోతులూరయ్య యను పేర బుట్టి నీకు
శిల్పముగ దీర్చినందుకు జిత్తమార
ఋణము నే బాపికొందు నేతృణముగాని
పోతులూర్వీర బ్రహ్మపై పొందు కీర్తి॥ 27

వ॥ అని అంతర్ధానుడయ్యె. మఱునాడు శ్రీ వీరగురుండు దుప్పూరు న
కుం జని, యందు జీర్ణంపై యున్న కాళికాలయమును బాగుచేయించి
ప్రతినిత్య మా కాళీమాతకు పూజా పురస్కారములు జరుగునట్లేర్పరచి
అందే యొక పాఠశాలను గ్రామీణులచే నిర్వహింపబడునట్లేర్పాటు గావించి
యథేచ్ఛం జనియె. 28

శ్రీవీరబ్రహ్మేంద్రుని సంపూర్ణ తేజము చూపరులను మంత్రముగ్ధులు
గా జేయుచుండ నాతండొక్క దినంబున తనమనంబున

కం॥ కర్మ పరిత్యాగమ్మున
నిర్మలుడగు గాక భుక్తి నిత్యమునకు న
త్కర్మదొ చేయగా వలె
ధర్మపరుండైన వాడు ధరణిని యంచున్ 2

వ॥ తలంచి తనకు పనిలో బాసటగా నుండుటకై నొక శిష్యుని
నియమించుకొని: తక్కిన శిష్యులకు సెలవొసంగి; దేశ సంచారమ్ము
ను కట్టిపెట్టి ప్రశాంత జీవితమును గడపనెంచి 3

కం॥ వీరప్పయ యని పేరును
వీర బ్రహ్మేంద్రు డొప్పె విస్మయ మొందన్
సార మతీంద్రులు వృద్ధులు
కారణము నెరింగి కొనిరి గణుతింపంగన్ 4

కం॥ వలనొప్ప వీరబ్రహ్మము
మలినపు పనియనక కందిమల్లయ పల్లిన్
కల వారి నగలు చేయుచు
నిలిచె న్నట గొన్ని నాళ్ల నిర్మల మతితో 5

కం॥ ఎల్లారెడ్డియనంబడు
నల్లలితుని స్నేహమబ్బె: చాంద్రాయణమున్
నుల్లమున బూని జపమును
నెల్లప్పుడు చేయుదొడగె నేకాగ్రతతో 6

కం॥ కుంపటి పట్టెడ సుత్తెను
ఇ పుగ గట్టించి సంత మీశ్వరు దలచున్
కొంపలొ వసిచప్పుడు విను
పింపదు మటి బ్రతుకు కెట్లొ యీశ్వరు డెరుగున్ 7

కం॥ ఎల్లారెడ్డి కుదిరెనుకి
పెళ్లాడగ పిల్లయొకతె; వీరప్పయ్యన్
పెళ్లికి పుస్తెను మట్టెలు
పిల్లాండ్లను జేయుమంచు ప్రేమన్ జెప్పెన్ 8

కం॥ వీరప్పయ యొప్పుకొనియె
ఆరు దినము లుండె పెళ్లి: "యానాటికి నే
నేరీతినైన నిచ్చెద
ప్రారంభింపంగ వచ్చు ననిరే పైనన్" 9

చ॥ అనితలపోసి బంగరము నాతడు పట్టెడ మీద బెట్టి తా
గనులను మూసి యీశ్వరుని గాంచుచు మౌనముదాల్చి యుండె: నా
దినమును రానెవచ్చె: నగ డెందవి పంపగ వచ్చినట్టి యా
జనులను లెస్సచూచి కలచందము రెడ్డికి విన్నవించినన్ 10

ఉ॥ పీటలమీద కూర్చొనిన పెండ్లికుమారుడు రెడ్డిమందుచున్
"పూటకులేక మాడెనని పుస్తెను మట్టెలు జేయునివ్వ నా
మాటయు నిల్పదయ్యె పొరపాటిది లగ్నము దాటజొచ్చె బో!
యేటికి? విట్టమితుప్రిద"ని ఎంతయొ నొచ్చుచు మానసంబునన్ 11

ఉ॥ ఇంటికివెళ్లి చూడ కనులెన్నడు మూసిరొ యేమొ? యిద్దరిన్
దొంటి తనెట్టులిచ్చె నటుదోచె సువర్ణము: అగ్గిబుగ్గియై
వెంటనె శిష్యవీపుపయి పెళ్లని మోగగ బాదె "నన్నున్
గంటివొ లేవొ నీనగలు గైకొని చూడు"మటంచు బ్రహ్మమున్, 12

తే॥ చేతికందించి రెడ్డికి; చింతగొనక
కనులమూయుచు నిష్ఠలో గదలకుండె.
పుస్తెమట్టెలు పిల్లాండ్లు పూర్తియయ్యె
దివ్యమంగళరుచులతో దీప్తిజెందె. 13

వ॥ ఎల్లారెడ్డి వివాహహోచితాభరణముల గైకొని తన గృహంబున

కేగి సూత్ర వధూ గళమున 14

కం॥ మంగళ సూత్రము గట్టెను
పొంగెను తనవీపు తీవు పోటులతో నా
దంగనలు జూచి యడిగిరి
మంగళ స్నానంపువేళ్ల మమతన్ రెడ్డిన్. 15

వ॥ అతడు వారల కాద్యంతమ్ము జరిగిన విషయమ్ముల 16

తే॥ విన్నవించెను సర్వమ్ము; పెండ్లివారు
వీర బ్రహ్మేంద్రు గాంచగా వెలయు చుండె
కోటిసూర్య ప్రభారాశి సాటియగుచు
"తప్పు మన్నింపు డంచును తల్లడిలిరి" 17

కం॥ మధురస్మేరాస్యుడగుచు
"విధిలీల!" యటంచు జేయి వీచినయంతన్
వ్యథతొల్గ జాని సుఖియై
వృషభ భక్తిన్ గొలిచి రెడ్డి ప్రీతుండయ్యెన్ 18

వ॥ శ్రీవీర బ్రహ్మేంద్రుండు 19

కం॥ బంగారపుపని మిత్రుని
కంగారును పఱచె తాను కలవర పడె యా
రంగేమి బాగులేదని
సంగీతవు కలపవస్తు సంకరి శేసెన్. 21

11 60

కాలచక్రము నిరంతరమ్మాగకుండ దిరుగుచు పరిస్థితుల మార్పులకవి తోడ్పడుచుండును. ఒక్కొక్కమారెదురు తిరిగినను మరియొక మారను కూలించు చుండును. 1

ద్విపద॥ కంచిమల్లారెడ్డి ఘనుడంచు నెన్న
కంచిమల్లయపల్లి గంగొక్కరైతు
ప్రోడయేరెడియమ్మ పోలేరియమ్మ
మేకైన యాయమ్మ లీలలన్ దలచి
జాతర సేయగా జాటించినాడు.
ఖ్యాతిగా పందిరలను గట్టించినాడు.
చిప్పలు జమిడీకె తాళాలు మ్రోయ
డప్పులు బాజాలు ధమధమలాడ
గుగ్గిలు మహిషాక్షి అగ్గిపై జల్లి
భగ్గున మండుచున్ భ్రమయంగ జేయ
కుఱ్ఱకుంకలుజేరి కోలాటమేయ
గొఱ్ఱెల దున్నలన్ గోయించినాడు
కోళ్లను గోయించి నీళ్లార బోయ
వేనోళ్ల దంచున్ బూని బాణమ్ము
వ్రేలంగ ముంగుపల్ వేడ్కతోనుదుట
పాలిండ్లు బిగువుతో పంపెళ్లు ద్రొక్క
ఆపయాప బలపోయి యావంతలేక
శిరమెత్తియాడెను చిన్నారి పడుచు.
పీరగంధము బూసి పీరంగ మేసె
వేపమండలు బూని వేడ్కతో నాడి
తోడజేసెను తన దుర్గమ్మరూపు
ఊమపొంగల బీల్చి నోదిని యడుగ
కాదుపోదనలేక కలదెక్కువెప్పె 2

ద్విపద॥ భక్తులు తమతమ శక్తులన్దలచి
ముక్తిని గోరుచు ముడుపులన్ బెట్టి
సాంపావులతోడ సాహాకబోసి

సంసార మెల్లనుజల్లంగ నుండ
కల్లుముంతలతోడ గల్లారబోసి
చల్లంగ దము బ్రోవసాగిలి మొక్కి
కైపెక్క ద్రాగిరి యైపులేకుండ
ఏపక్క దోసివన్నాపరిక్కతూల 3

తే॥ గ్రామపెద్దలు మఱునాడు కలిసియొకట
పండుగ వసూళ్ళకంచు నేర్పరుపనొకవి
వీరబ్రహ్మేంద్రుతో వాడు పోరుబెట్టె
చందవిమ్మంచు పండుగ విందు'ంచు 4

వ॥ శ్రీవీరబ్రహ్మేంద్రుండు తనసంపాదన నంతయు ప్రతిదినము చిల్లిగవ్వయు గూడా తనకు మిగుల్చుకొనక పేదసాదలకు దానమొనరించు వాడు. అందువలన నాతడా వచ్చినవానితో 5

తే॥ "సంగడిని బట్టుచుంటిని సాదునేడు
రెండునాళ్ళగ రూకలు విందుకొనియె
రొక్కమొచ్చెదు మఱునాడు నిక్కమముగ
రేపురమ్మనవాడేమొ రెచ్చిపోయి 6

తే॥ గ్రామ పెద్దలతో వాడు కల్లి బొల్లి
మాటలను జెప్పె; వారెల్ల మండి పోయి
వీర బ్రహేంద్రు నిలదీసి వెళ్ళులయిరి;
"అజ్ఞ లే రీతి నెఱిగెడు విజ్ఞమహిమ" 7

వ॥ శ్రీ వీర గురుడంతట వారలతో 8

ద్విపద

పొాలే చెఱగటన్ బొందంగగలరు। జాల మేలని వారి జయ్యాసన్ బిలిచి
వీరబ్రహ్మేంద్రుండు వేడ్కతో నరుగ। వారతని వెనువెంట జేరంగనటక
దండిగా జనులెల్ల దడి గట్టి నిలువ। బండ పైకూర్చుండి పలికె బ్రహ్మమ్మ
"ప్రొటు ఱక్షించెదు పో లేరియమ్మ ,యేల యీగతి వీర లెగతాళి జేయ

రేపు నిప్పెద నీకు రూపాయినిమ్మ కోపమ్ము వారినే కూల్చేయగలదు ఇంగలమ్మను దెమ్ము వెంగలి జూడముందుగనే చుట్టముట్టింపవ యు అని పల్కెంతలో జనులెల్ల గాంచ గణ గణ ఒడ్డాణ గంట లేపార గలగల మ్రోయంగ కాళ్ళ గజ్జెలు. గున గున యేతెంచి వినయమ్ముదోప కణకణమను నగ్నికణములు లెస్సన్ మిణుగురుల్ రాలంగ ణుకింత లేక హస్తమ్మునన్ యతి యేతెంచె పిస్తు బోయి జనుల్ వింత గాచూచి నిప్పును యందించి యొప్పుల కుప్ప కొప్పును సవరించి కొమరొప్ప నిలిచె

ద్విపద॥

చింతనిప్పునుబట్టి చేతితో గురుడు :, వింతగా చుట్టను వేగముట్టించె
కాలలేదొక్కంతి జోకలన్ బట్టి, ఏకో గురుచేయి యింతయున్ గూడ
విస్తుబోయిరి జనుల్ వీక్షించివాని:: హస్తమ్ము కాలక సమరియుండంగ
వీరబ్రహ్మేంద్రుండు వారికిమ్మనిన: కోరిన రొక్కమ్ము కొంగునన్ వేసి
వెనుచని గుహలోకి వెళ్ళిపోలేరిగనుచుండ మూర్తి లోగలిసె పోలేరి
గ్రామపెద్దలు వీరబ్రహ్మేంద్రమౌని నేమమ్ముతో లల్ నేలనన్ దాక
తమతప్పుమన్నింప దవిలిన భక్తి సుమముల నర్పించి గ్రామమెల్లబ్రావ
చేరినమస్కృతుల్ చేసిరిచాల, వీరబ్రహ్మేంద్రుండు వారిదీవించి



శ్రమజేయునరులని శ్రమబెట్టవలదు, శ్రామికసౌఖ్యంబె సర్వాభ్యుదయము
పరులకొంపలుగూల్చు పాపాత్ముడగుచు
నరజన్మమెత్తుట నగుబాటు ధరణి
భోగియైనను రాజయోగిగానిమ్ము

ఏగతిజూచినన్ హీనమా జగతి॥ 12
॥ఎల్లరు పనిచేయ పెల్లుబుకు సిరులు
పల్లవించును కళలు బహుశాఖలందు॥
కళ్యాణదాయియౌ కళయెల్ల వేళ్ల
ఆనంద మొనగూర్చి హాయిచేకూర్చు॥
॥హీనవృత్తులులేవు యెందు గాలింప
జ్ఞానమ్ము లేకుంట హీనమౌ బ్రతుకు॥ 13
దయ్యాలు భూతాలు దౌర్భాగ్యవిదులు
అయ్యారె సృష్టించి రజ్ఞానులవివి
॥మధువు మాంసమ్ములన్ మత్తిల్లగోరి
వధియింప పశువులన్ వచ్చునే ముక్తి॥
॥ఏశక్తి కావించు యేదేవిగాని
సాత్విక పూజలన్ సంతోషమొందు
॥జీవహింసలు చేసి చెలువంగరాదు
ప్రాణుల ప్రాణాల విలువలేక జగతి॥
॥ఆ వీరబ్రహ్మేంద్రు దంప వారలను
తన నివాసము జేరె విమలింప ప్రజలు 14

12

సూ॥ శరానుసగు ॥
పినాకుడు ప్రజలుచూచి మేల్మేలనగా
బూని చరించెను బ్రహ్మము
జావగు సౌందర్యమహిమ జాటుచు దిశలన్. 1

తే॥ ఒకకొమర్లలో కొన్నాళ్లు పెద్దపదవి
కంధయాటకు వడ్రింగ మొరిందు బ్రతుకు
తెరువుగాగాని తవరార గురుడు ప్రీతి
వెదలెనొకవాడు వడ్డివవన్ వేసగారుచ. 2

ఉ॥ పెద్దకొమర్లగ్రామమున పేరువహించెను శిల్పబ్రహ్మగా
నొద్దిక రాతిశిల్పమున యోగ్యుడునౌ శివకోట యాఖ్యుడే
విద్దెలొనైన మేటి: వరించినవాతని యింట లక్ష్మి: ఆ
ముద్దియ సర్వశాస్త్రములు మూలము ముట్టగ నేర్చె శ్రద్ధతో 3

కం॥ గోవిందుని వక్షస్థిత
శ్రీవిందౌనరంగ బుట్టి చెలవొందుటచే
గోవిందమ్మ యటంచును
దావిందగు పుష్పమటుల తగబేరొందెన్. 4

కం॥ ప్రాయము పదునారేడులు ధ్యేయము
సత్కర్మలందు: దీనులఁబోషిపన్:
మాయామేయ జగత్తున
శ్రీయుతు లక్ష్మిని దలచు చిత్తములోనన్ 5

తే॥ శాస్త్రములు నిత్యమునుదెప్ప చదువుకతన:
భంగమగునంచు తనువు నెరుంగు కతన:
జ్ఞానగోష్ఠుల జర్పింప బూనుకతన;
బ్రహ్మచారిణియై తాను బ్రతుకువీడ్చె- 6

కం॥ తనయూరనుగల గుడిలో
సుమతియు: సుజ్ఞానియైన: సుందర రూపుం
డమర గురు సన్నిభుండై
భ్రమలను విడజేయ దగిన బ్రహ్మము చేరన్- 7

వ॥ గోవిందమాంబదైవ యోగంబందున 8

॥ కురులెల్లదువ్వి చక్కగ:
విరిదండలు సగలుదాల్చి: వింతగు చెలువై:

చిఱునగవు చిందగా నీ
శ్వరిఁబూజలు చేయనెంచి ఫలపుష్పంబుల్ 9

కం॥ గొనిచని భక్తిప్రపత్తులు
మనుకొన నర్పించి మ్రొక్కి మోదంబారన్
గనుగొంచు శిల్పనైపుణి
వినుతింపుచు నల్లనల్ల విచ్చేసెడిచో. 10

ఆ॥ వేదవిద్యనేర్పు విద్యార్థులొక ప్రక్క
వైద్యవిద్య నేర్పువారలెదుట
వాస్తువిద్య నేర్పువారలింకొకదిక్కు
శిల్పకళను నేర్పు శిష్యులొకట 11

వ॥ పరివేష్టితులై విరాజిల్లగా 12

ఆ॥ చెలులతోడగూడి చెలువొందు నాయమ్మ
యుత్సవంపు మూర్తి నొకటిమెచ్చి
చెక్కినతని గాంచె జిత్రితవట్టుచో
విపుల బ్రహ్మతేజు వీరబ్రహ్మ. 13

వ॥ ముకుళిత కరకమలుఁడై నమస్కరించి కొంచెమెడగా కూరుచుండి

తే॥ బ్రహ్మవిష్ణువు మహిమలు బయలుపడగ
శంభుమాహాత్మ్యమును గూర్చి చాలనెఱిగె;
పదియు నవతారములగుట్టు పట్టుపడగ
ఆత్మపరమాత్మ యననేమొ యడిగి తెలిసె. 15

వ॥ శ్రీవీరబ్రహ్మేంద్రుని ముఖము చుట్టూర 16

కం॥ జ్యోతిశ్చక్రము వెలయగ
అతత విజ్ఞానకాంతు లలమగ నమటన్

యాతయాత జనమ్ములు
చేతములుప్పొంగ భక్తిజేసిరి నతులన్. 17

వ॥ అంతనాయమ్మ. 18

తే॥ బ్రహ్మవిష్ణు మహేశుని పరమశక్తు
లొక్కరూపున మిళితమై యున్న సౌరు
ముఖము చుట్టూర వృత్తమై మురముగూర్ప
జ్ఞానమూర్తిని గన్నార గాంచి వలచె 19

వ॥ శ్రీవీరబ్రహ్మేంద్రుడును. 20

కం॥ వచ్చిన కన్నెలకోపల విచ్చిన జ్ఞానాబ్జమట్లు వెలగొందుచునా
లచ్చియన వెలయు కన్యను వచ్చిరితుడు గాంచి వలచె సద్గుణ రాశిన్

వ॥ శివకోటయాచార్యుండు వారియుపుర జ్ఞానతృష్ణను వేరిమాను
రాగమ్ములనెరింగి; శ్రీవీరబ్రహ్మేంద్రుని దనగృహంబునకు భోజనార్థ
మాహ్వానించెను శ్రీవీరగురుండు తానంతకు ముందే శుచియై భగవదర్పి
తముగా సిద్ధమొనర్చుకొనిన వంటకమునే వారియింట భుజియించు
నట్లొడ బరచి: ముందుగా నావంటకమును వారియింటికంపించెను
శివకోటయాచార్యుని ధర్మపత్నియగు అన్నపూర్ణాంబ ఆపాత్రయొక్క
మూతను తొలగించి చూడగా; నందు తవిదసంకటి గానంబడియెను
కూరలు పచ్చళ్లేమియు లేకుండెను. అందులకా యిల్లాలు తనభర్త
కూతురునొక పరమదరిద్రుడగు దేశద్రిమ్మరి కంటగట్ట దలంచు
చున్నాడని మనంబున దిగులొందియు పతికెదురాడనోపక; భోజనముల
కేర్పాటు గావించి: కూర్చుండ నియమించి: వీరబ్రహ్మేంద్రునకాతని
వంటకమునే వడ్డింపనెంచి; పాత్రయొక్క మూతను దొలగించి
చూచినంత 22

కం॥ నోరూర జేయు పొంగలి;
బూరెలు పులిహోర నేతిపునుగులు వడలున్

గారెలు దధ్యోదనములు
బూరితమై పాత్రయొప్పె బుష్కలమగుచున్. 23

వ॥ అన్నపూర్ణాంబ వానిసన్నింటినింగాంచి శ్రీవీరబ్రహ్మేంద్రుని
మహిమ కచ్చెరువడి యెల్లరకు వడ్డించి తృప్తి నొందించె వారలు
భోజనాదికములు ముగించుకొని యింటిముందర పంచలో గూర్చుండి
కొలపెద్దలతో ముచ్చటించు చుండగా నాదారిని— 24

ఆ॥ కాపుబాలు డొకడు కాలమ్ము దీరగా
బంధు మిత్రులెల్ల బావురనుచు
రుద్ర భూమి బూడ్చ భద్రమ్ముగా వాని
గొంచు బోవుచుండ గాంచి బ్రహ్మ 25

తే॥ బ్రతికి నటువంటి వానినే పాతివేయ
ఏల చూచెదరో మీరలెఱుగరాదు;
నిక్కముగ వీడు బ్రదుకింక పెక్కునాళ్లు
దింపుడని కట్ల విడిపించి చెంప జరువ 26

తే॥ దిగ్గునన్ లేచి బందుగుల్ దిగులుబొంది
యేడ్చుచుండంగ నోదార్చి: యేల దనను
కట్టి తెచ్చెడినని తన కథ నెఱింగి
వీర బ్రహ్మేంద్రు చరణాల జేరి మ్రొక్కె 27

వ॥ ఆ యూరిలో

తే॥ వీర బ్రహ్మేంద్రు మహిమల విలువ దెలియ
నట్టి మూర్ఖులు స్వయము తామరయ నిజము
బ్రతికి నటు వంటి వానినే పాడె గట్టి
కపట దుఃఖమ్ముతో బ్రహ్మ కడకు దేగ 29

తే॥ వీర గురుడది గాంచి తా విస్మయమున

చచ్చి పోయెను వాడని యుచ్చరింప;
నిజముగా వాడు లేచుట ప్రజలు గాంచి
తప్పు నొప్పుచు క్షమియింప దనిరి మ్రొక్కి 30

తే|| "బ్రతికి పాడెపై పడుకున్న పడుచు వాడ
చచ్చి పోతివి వీరల చవట గుణము
వ్యక్తమయ్యెను దుఃఖమడంగునటుల
దిరుగ బ్రతుకుమునావుడు" మరల బ్రతికె 31

వ|| శ్రీ వీర బ్రహ్మేంద్రుని మహిమలు క్షణములపై దేశపు నాలుగు దిక్కుల కెగబ్రాకెను. ప్రజలు తండోప తండములుగా నరుదెంచి దీవెనలను పొందుచుండిరి 32

కం|| మూగ చెవిటి గ్రుడ్డి యవిటి
రోగులు బ్రహ్మేంద్రు మ్రొక్కి రుజలు దొలంగెన్;
బాగు! భళా గురు హస్తము
వేగమె స్వాస్థ్యమ్ము గూర్చె వింతగ వ్రజకున్ 33

వ|| శ్రీ వీర బ్రహ్మేంద్రుని శక్తి సామర్థ్యములను ప్రత్యక్షముగా గాంచిన యన్న పూర్ణాంబ కూతురు యొక్క వివాహము శ్రీవీరబ్రహ్మేంద్రునితో నొనర్పం దగునని త్వర పెట్టిన 34



తే|| జ్ఞాన తృష్ణచే వెలుగొందు
కన్నియకును
విపులవిజ్ఞాన ఖనియైన వీర బ్రహ్మ
మునకు శివ కోట యాఖ్యందు
ముదము తోడ
పరిణయము జేసె పెద్దలుప్రస్తుతింప

శ్రీవీర బ్రహ్మేంద్రాయనమః

కం॥ ఉత్తర దిశమున లోకమ్ముల
విభవమ్ముల జూడ దలచి వెడలెన్ సతితో
నభవుని దలచుచు మదిలో
ప్రభవించిన కోర్కెలెల్ల బండగ నిండన్ 2

వ॥ మార్గ మధ్యంబున సహోబల సందర్శనార్థుండై 3

కం॥ గోవింద నామ మంత్రము
భావంబున నిలిపి తీర్థపరతన్ జనుచో
దోవన్ గూలిన బ్రాహ్మణ
గోవిందున్ జూచి బ్రోచి కూర్చిరి సుఖముల్ 4

వ॥ ఆ వృద్ధ బ్రహ్మణుడు వారి సేవలకు సంతుష్టుండై "మీకలకు"
జ్ఞాన సంపన్నుండగు రెండవ కుమారుండు కలిగెడు గాక" అని దీవించి
"యాతనికి గోవిందాచార్యుండని నామంబిడుడని యెరిగించి తన దారిని
తాను సాగి పోయెను ఆ నూత్న దంపతులటనుండి యాత్రోన్ముఖులై
ముందునకు జనుచుండగా 5

సీ॥ అర్ధ నారీశ్వరు లాలింగనైయుంట:
పతి యురమున లక్ష్మి సతతముంట:
వణికుల వెలదుక పతి నోట వరలుట:
ఛాయ సూర్యుని దంట బాయకుంట:
కేకియ శివు పెంటి జోకతో గ్రోలుట
గోవృషభంబులు కూడి యుంట:
జక్కవ కవ మెడ లొక్కమై గదియుట:
పాములు నొండొంట గోము గొనుట:

తే॥ హరిణములు రెండు జంటగా నమరి యుంట:
మబ్బు మెఱుపులు విడిపోక మసలుచుంట:

చంద్రుడు తార కటి తటి నందు కొంత
గాంచి పరమార్ధమందును గాంచినారు 6

వ. అయ్యాలు మొగలు తీర్థాటనమ్మొనరింపుచుండగా నొక పల్లె ప్రక్క
పొలములో 7



తే|| నిండు పరువమ్ముగ యట్టి నెలత పిండు
కొండ వాగులు మార్మోగి మెండు కొనగ
పాట మ పాడె మొక్కల నాటు వేళ్ల
ప్రణయ సామ్రాజ్యమును గూర్చి పరవశింప 8

వ: మఱికొంత దూరమరుగునప్పటి కిరుపైపుల దారి డొంకల 9

కం|| విరబూసి పూల గడ్డపై। జెఱగెను తుమ్మెదలు ఝుమ్ము
ఝుమ్మని మ్రోసెన్।పసి లాలికె చిలక గుంపులు
మనుదుద్ధతి జూప పికము మరి మరి కూసెన్ 10

వ ఒకనాటి సాయంత్రి మందాకసమున పడమటి కొండల వెనుక 11

తే|| మేఘముల చుట్టు బంగారు మెఱుపు తీగె
చుట్టి నట్టుల కాంతులు శోభ లీనె

పలు తెఱంగుల పువ్వుల పల్లకీలా
రాగ మిశ్రమమ్ము భాతి సూర్యాస్త మమరె 12

వ ఇంకొక సాయం సంధ్యా సమయమున 13

తే నవ్య మిథునమ్ము తొలి రేయి దివ్య ప్రభల
శోభనపు మంచెపై గూడ జూచు వేళ
నొప్పు కాంతుల విరజిమ్మె చప్పరమున
అస్తగిరులందు సూర్యుడు అస్తమింప 14

వ. అటవట 15

కం: కొండలు; వాగులు; వనములు;
నిండగ పచ్చంపు రవళి నీడ జ్యోత్స్నల్
మెండు కొన కూసె నెమళులు
గుండెలు పులకింపగ వరుని కోర్కెలు పండన్ 16

వ పలు తెఱంగుల వింతలన్నరయుచు

కం। దేశాటనమ్ము జేయుచు 17
కాశీ శ్రీశైలమాది గల తీర్థములన్
శ్రీశు దలంచుచు దిరిగిరి
పావిత్ర్యముగనుచు దీరల పతిసతి ప్రేమన్

తే॥ కందిమల్లాపు పల్లెకి కడకు తోడ
దిరిగివచ్చిరి ప్రజవీర గురుని మ్రొక్క
బ్రహ్మమఠమును గట్టించి భవ్యలీల
నిలిపి పూజలు భక్తితో సలిపినారు 18

కం॥ వేదాంత సారమెంతో
మోదముతో విప్పిచెప్ప ముక్తికి ప్రజకున్
సాదర మేదుర మాధురి
శ్రీనయికుండంచు నుతులు చేయుదురెలమిన్. 20

వ॥ గతిచక్రము ననుసరించి శీతర్తువేతెంచిన అమితకష్టమగుచలిచే ప్రజలకు 21

కం॥ కొంకలు పోయె ప్రేవులు;
జంకిరి చలిసోకనంత; జంకలనెత్తన్;
బింకమ్ము వాసి ముసుగిడి
టెంకమ్మున నదికినట్లు తార్చిరమేనుల్. 22

కం॥ పంకజ నేత్రల పతులను
కుంకుమ; కస్తూరి; పునుగు; కొబ్బరి యేలా
లంకృత విడియమ్ములు; మీ
వాంకుడు బోరించె జలిని నాహ్లాదముతో 23

14

కాలప్రవాహమున 1

తే॥ కుందనపుబొమ్మయైన గోవిందమాంబ
గర్భమందున ఏవురు అర్భకులను
పుత్రికామణి యొక్కతె బొడమె; గురుడు
ఎల్లవిద్యల నేర్పించి మెల్లమెల్ల. 2

వ॥ పెద్దకుమారుడగు సిద్ధలింగయ్యను శివకోటయాచార్యుండు దత్తు తీసికొనెను. రెండవ పుత్రుండు గోవిందయ్య మూడవ తనయుండు శివరామయ్య; నాల్గవసుతుండు ఓంకారయ్య; ఐదవ సూనుండు పోతులూరయ్య చివరకు శ్రీనారాయణమ్మ యనంబడు చక్కని కూతురు జన్మించెను 3

వ॥ వారందరు శుక్లపక్ష చంద్రకళలవలె దినదినాభివృద్ధి నంది సమస్త విద్యల యందారి తేరిరి. వారలకు యుక్తవయస్సు ప్రాపించినయంత గోవిందయ్యకు గిరమ్మతోడను; శివరామయ్యకు పాపమ్మతోడను;

ఓంకారయ్యకు దుర్గాంబతోడను; పోతులూరయ్యకు పార్వతమ్మతోడను; మరియు వీరనారాయణమ్మను గంగవరేఖండగు తిరుమలాచార్యునితోడను సంబంధమ్ములు కుదిర్చి వైభవోపేతముగా వివాహములు గావించెను. 4

వ॥ కూతురగు వీరనారాయణమ్మ అత్తవారింటి కరుగుచు తల్లిదండ్రుల పాదములకు ప్రణమిల్లిన: శ్రీవీర గురుండామెను దీవించి ప్రేమపూర్వకముగా హితోపదేశమిట్లొనర్చెను. 5



మ॥ కలిమిన్ బొందినవేళ్ల మిట్టిపడకన్ గారుణ్యమున్ బూని దీ
నుల బ్రోవంగ దలంచుమమ్మ! దయతో నూరేళ్లువర్ధిల్లి రో
గుల గాపాడగనెంచుమమ్మ! క్షుధతో గూలారి పోనున్న పే
దల రక్షింపగ బూనుమమ్మ! తనయా! దైవంబు నిన్ బ్రోచెడిన్

కం॥ ఏపని చేసిన నీచత
తోపించ నా పాపమదియు దోషములడగన్
నేపారు శాంతి సుఖముల
ప్రాపగుచో నదియ పుణ్యపథమౌ తనయా! 7

వ॥ లోకమున 8

తే॥ హృదయమను దేవళంబునే మదిని నిలిపి
ప్రేమయను పీఠమమరించి నేమమెంచి

భావపుష్పంబులర్పించి భక్తి పెంచి
వచ్చునటి సతి కై ప్రాణమిచ్చుటొకటె
దివ్యఆదర్శప్రేమయై తేజరిల్లు. 9

కం॥ సతి పతి చెడు నడతలచే
వ్రతములు చెడు: మనలైన వాలాయముగా
వెతలెన్నొ కలుగు: బ్రతుకే
పతమతమగు: వ్యాధుఃము సత్యము తనయా! 10

ఆ॥ నోరు మంచిదియైన నూరు మంచిదయగు
తిట్టు నోరయయిన పుట్టదేది
అయ్య ఆప్పయనిన సకలమ్ము చేకూరు
దుష్టులన్నదుమ్ము దులప గేరు. 11

కం॥ కనుపించు బయటి యందము
ఘన మెన్నడుగాదు: హృదయ గహ్వరమున స
ద్గుణములు గలుగుట ఘనమగు
రమణీ సుగుణత విలువ హెచ్చు మహిలో తనయా! 12

ఆ॥ వధువు కట్నమంచు। వరుని కట్నంబంచు
వల్ల పూసతోడ కొల్ల గొట్టి
కన్న వారి నెత్రు గటగుట దాగుచు
కులమ వారి యశము కూలు తనయ. 13

ఎంజరి: ఆజ్ఞాని గాక దీర్ఘాయువయ్యేవి
బిడ్డదొక్కండయ్యు భీముడయ్యేవి
సూనుడొక్కండయ్యు శూరుడయ్యేవి
పుత్రిదొక్కండయ్యు పూజ్యుడయ్యేవి
కూతురొక్కతయయ్యు కోటి కెక్కేవి
తనయ యొక్కతయయ్యు విమతిగాంచేవి

గంపెడు బిడ్డలు కలుగంగ నేల?
ఒక్కరే చాలు వో యుర్వి వెల్గొంద. 14

మంజరి॥ ఎట్టి భావములున్న అట్టి స్వప్నాలు
కలిగెడు నిద్రలో కలగల్పు లౌచు.
సుఖ దుఃఖముల రాశి చూడ లోకమ్ము
ఆద్యంతంములు లేని ఆట లోకమ్ము
కష్టాలులేనట్టి సృష్టి యే లేదు
యే దేశ మేగిన యెందు కాలిడిన
దుఃఖమ్మె యధికమ్ము సుఖము స్వల్పమ్ము
జీవిత యాత్రలో జీవాళికెల్ల
గాలిలో దీపమ్ము కదలంగ బెట్టి
దైవ భారమ్మన దగునదే జగతి?
నీ శక్తి నీయుక్తి నీవింత గనక
అడుగ బోకెవ్వరి నాదు కొమ్మంచు.
నీవె పిరికివైన విశ్వమ్ము జగతి
బగ వార లెంతయో భయ పెట్ట గలరు.
ధైర్యమ్ము ఒకటున్న దయ్యమే లేదు
భయమె సృష్టించెటో బహు దేవతలను.
వెనుకాడు వారికి వివరించి చూడ
జయములే దెన్నెన్ని జన్మాల తనయ.
విలపింప కూహించి వివిధ కష్టాల
వచ్చిన తప్పునా? వసు ధేశుకైన.
వెలుగులు నిజమైన వెలుగులు కావు
చీకట్లు నిజమైన చీకట్లు కావు
ఆదు కొను వరేను ఆప్త వర్గమ్ము
అప వరమ్మగు వేళలంత యున్ మరచి 15

మంజరి॥ జ్ఞానామృతం బెట్లు సమకూరునవివ
సతతమ్ము జర్చింప సమ కూరు దనయ.
వ్యక్త్యాత్మ శక్తియే వేవేలరెట్లు

శస్త్రాస్త్రములు కన్న శక్తి వంతమ్ము
కష్టాల ప్రాణిని గాచేటి వేళ
మసిమసిగ తాను మనలేని యప్పు
బాధలో బ్రదుకెల్ల బరువెక్కు తరిని
గుండెలో వేదనల్ మండుచున్నపుడు
చిరునవ్వు చిందించి చింతలన్నొట్టి
జీవిత యాత్రను చేయంగ వలయు.
కన్నీళ్లతో పాటు కష్టాలనెల్ల
తుడిచి వేయుచు వేగ నడువంగ వలయు
బ్రతుకు ఎడారిలో బయనించు వేళ
గమ్యంపు దిసను కనిపెట్ట వలయు.
పూవురాలెడి రీతి బోవు ప్రాణాలు
ఎప్పుడో యెక్కడో యెరుగంగ రాదు.
బ్రతికినన్నాళ్లు పరవశింపుచును
నవ్వించి నవ్వాలి నవశాంతి లీన.
స్థైర్యమ్ము దృఢతయే కార్య సాధనకు
శ్రీ రామ రక్షయై వెలుగు వారు తనయ!
నీ మనస్సే నీకు నిజమైన దివిటి
మరగింప చేసెదో వెలిగించు కొనెదో.
చిత్త శుద్ధి యొకండు చేకూరెనేని
మలిన భావములెల్ల మటు మాయ మగును
జన్మ పరంపరన్ జగతి జనించి
దుఃఖోప శమనమ్ము: దుఃఖ నివార
ణమునకు యత్నింప నగుని బోరాడు.
శాంతి సౌఖ్యమ్ముల సాధింప తనయ! 16

వ॥ నా విషయమ్మునెదవా। నీ కెట్టి బెంగయు వలదు పేయునా? 17

తే॥ అణువు పరిమాణుమది యెంత? అంత కన్న
చిన్న వాడను: విశ్వమ్ముకన్న మిగుల

పెద్ద వాడను; పెద్దగ పెద్దలెంచు
పిన్న బుద్దులు నన్నెంచు పిన్నయంచు. 18

తే॥ నిండి యుండుచు నిఖిలమ్ము నిండ నేను
ఉండబో నెందు కనకున్న ఊసుకైన
చూచు నటు వంటివారలు చూడగలరు
చూడ లేనట్టి వారు నన్ జూడ లేరు 19

తే॥ వచ్చు వారెంద రెందరో వసుధ యందు
పోవు వారెందరెందరో భూమి యందు
నేను మాత్రము ధరణిపై నిశ్చయముగ
వరలు చుందును కాల ప్రవాహమందు 20

మంజరి। భోక్తను నే నైన భోజ్య మీ ప్రకృతి
సృష్టి యన్ మధు పాత్ర సేవించి నేను
అగుదు ఉన్మోన్మత్తు నట్లు నిత్యమ్ము.
నాకు యీ జగతికి శోకమే లేవి
కళ్యాణ మొదవెడు క్రాంతి మార్గమున. 21

వ॥ నా యనంతరమీ పీఠాధి పత్యమును గోవిందాచార్యుడు నిర్వహించెడి ఆ తరువాత నెల్ల కాలము నీ సంతతి వారలీ పీఠమున కధినేతలై విరాజిల్లెదరు గాక యని దీవించెను 22

వ॥ శ్రీ వీర బ్రహ్మేంద్రుడు పైకి గృహస్తుగా గానుపించినను వైరాగ్య వృత్తిని సాకారమ్ము జేసికొని సాంసారిక పటయమ్ము నుండి ముక్తి నొందుట కంతఃకరణములో నువ్విళ్లూరు చుండెను. వారు జ్ఞాని కావుననే సంసారమున ప్రవర్తించుచున్నను నిస్సంగులు నిర్మములు నిరహంకారులునై యుండిరి. 23

ఆ॥ హంస నీటి యొక్క యడుగుకు మునిగినా
ఒడలు తడియ కుండ రెక్కలు ధంగి

వీర బ్రహ్మ మతులె ఘోర సంసారమ్ము
నందు మునిగి తేలె నంటకుండ 24

15

దూదేకుల పీర్సాహెబు

ఆదంబీ భార్యగాగ నల రారెను సం
పాదన దానము జేయుచు
మోదముతో ముక్తి గోరి ముదము మా లందున్ 1

కం॥ "అల్లాకీ ప్రజలు" వలన
పిల్లడు జన్మింప నారు పేరొసగిరి
సంధిల్లిన వేడ్క భరంబున
చెల్లన్ భువి నాల్గుదెసల సిద్దయ యనుచున్ 2

కం॥ చదివించిరి పూజ్యుల కడ
సదమల గుణ సాంద్రుడగుచు చదువగ జనుచో
నదలించె నాల గోయుట
వదుగురు వధియింపనావు బడ వ్వెసెడిచో 3

తే॥ జేరి వీర గురువుని కన్నార గాంచి
భక్తి భావంబు మదిని సంసిక్తమైన
ప్రణుతులొనరించి బ్రహ్మతో బలికె నిబుల
శిష్య పరమాణువుగ నన్ను చేర్చి కొనుడు. 4

కం॥ అనినంత బ్రహ్మ గురుడిల
మను యవతారంబు నందు ముచ్చట వడి తా
మను కొనిన విధము దలచుచు
సవికరముగ శిష్యరికము గ్రక్కున నొసెగెన్ 6

వ॥ మానవుల యందు గల సమానత్వమును మరచి తామే శ్రేష్ఠం

మాని యితరులు నీచులని 6

కం॥ లోక జ్ఞానం బెఱుగని
మూకత బ్రహ్మేంద్రు సుతులు ముస్లిమ్మని యా
లోకజ్ఞు సిద్ధు దెగడుచు
చీకాకొనరింపు చుండ శ్రీ గురుడనియెన్ 7

తే॥ "సర్వ మతములు దేవుని చక్షువులకు
ఒక్క రూపున దోచెడు నిక్క మిదియు
ప్రేమ రూపియై యలరారు పెన్నిధాన
మనయ దైవంబు అద్దాని నరయ దీరు" 8

తే॥ మతము పేరిట మానవత్వమ్ము వీడి
తోటి నరులను కలచుట మోటు తనము
"ఆత్మవత్ సర్వభూతాని" యనెడు బుద్ధి
కలుగు వారలు జగతిలో ఘనులు వినుడి 9

కం॥ ఈ రీతి పలికి బ్రహ్మము
వారల బంపించె; గురుని పదముల చెంతన్
జేరి భజించెను సిద్దయ;
ఆ రూఢిగ బ్రహ్మ పదము లతడు కోరకై 10

కం॥ అనంతి ముఖ మాలలో
మోదుకొనుచు నేర్వ దొరగె పుత్రుని కనమిన్;
నోదార్చిన వినదయ్యెను;
ఆదుర్గమ వీరసాబు అలమట కెందెన్ 1

కం॥ కుత్తల తెలిపిరి వారికి;
"ముక్తిని గన బ్రహ్మ కరకు మరణమున జనె ఆ
పక్షిని సిద్ధయ; మీరలు
రిక్తులు పలె నేర్వ దగదు లింగనకవ్" 12

కం॥ అని పలుక పీరు సాహెబు
విని కాంచెను గురుని చరణ సన్నిధి; దీక్షన్;
మనమున భక్తి ప్రపత్తుల
మును కోరి జ్ఞానము వడయ ముద్దుల కొమరున్ 13

కం॥ కని పలికె "పుత్రా! నీకై
జనని మిగుల నేడ్వవొడగ చనుదమ యటకున్
మనసైన తెలుపకే యిటు
చను దెంచుట న్యాయమగునె? సరగున తండ్రీ! 14

కం॥ వెనకితివి నేను నీకై
మది దప్పిన వాని రీతి; మహనీయు కరన్
ముది తాత్మ నిన్ను గంటిని
"సదమల శ్రీ గురున కివియె సాష్టాంగ నతుల్" 15

తే॥ అనుచు సాష్టాంగ నతుల సమర్పణంబు
చేసి గురునకు; తనయొక్క "చిన్న వాని
బిలుపద "బొమ్మ" యంచును పలికె గురుడు;
కాని సిద్దయ గృహమన్న కంట గించె 16

వ॥ బాలుండగు సిద్దయ తండ్రి తో వినయ పూర్వకముగా 17

తే॥ "ఆత్మ పరమాత్మ తత్వమ్ము నరయ నెంచి
సర్వ జీవుల ఆనంద సాగరమున
నోల లాడెడు మార్గంపు శ్రీల నెఱుగ
వీర గురు పాదముల చెంత జేరినాడ" 18

తే॥ కావు వన్నెను రాజాల; కరుణ తోడ
పుత్ర మోహంబు విడువుమో పుణ్యభావ!
విశ్వమున నిండి యున్నట్టి విభుని మహిమ
తెలియ గోరెడు వాకేల కలి విపత్తు? 19

మాని యితరుల నీచులని 6

కం॥ లోక జ్ఞానం బెఱుగని
మూకల బ్రహ్మేంద్రు సుతులు ముస్లిమ్మని యా
లోకజ్ఞ సిద్ధు దెగడుచు
చీకాకొనరింపు చుండ శ్రీ గురుడనియెన్ 7

తే॥ "సర్వ మతముల దేవుని చక్షువులకు
ఒక్క రూపున దోచెడు నిక్క మిదియు
ప్రేమ రూపియై యలరారు నెవ్వి ధాన
మనయ దైవంబు అద్దాని నరయ దీరు" 8

తే॥ మతము పేరిట మానవత్వమ్ము వీడి
తోటి నరులను కలచుట మోటు తనము
"ఆత్మ వత్ సర్వభూతాని" యనెడు బుద్ధి
కలుగు వారలు జగతిలో మనులు వినుడి 9

కం॥ ఈ రీతి పలికి బ్రహ్మము
వారల బంపించె; గురుని పదముల చెంతన్
జేరి భజించెను సిద్దయ;
ఆ భూరిగ బ్రహ్మ పదముల నవదు కొరకై 10

కం॥ ఆవంటి ముదు మాలలో
మోదుకొనుచు నేర్వ దొరగె పుత్రుని తనమున్;
నోదార్చిన వినదయ్యెను;
ఆదుర్గను వీరుపాలు అలమట జెందెన్ 11

కం॥ కుత్తల తెలిపిరి వారికి;
"ముక్తిని గన బ్రహ్మ కరకు మదమున జనె, ఆ
వక్తిని సిద్దయ; ధీరలా
రిక్తం పలె నేర్వ దగదు లింగవకన్" 12

కం॥ అని పలుక పీరు సాహేబు
చని కాంచెను గురుని చరణ సన్నిధిః దీక్షన్;
మనమున భక్తి ప్రపత్తు ల
మును కొని జ్ఞానము వడయు ముద్దుల కొమరున్ 13

కం॥ కని పలికె "పుత్ర! నీకై
జనని మిగుల నేడ్వదొడగె చనుదమ యటకున్
మనసైన తెలుపకే యిటు
చను దెంచుట న్యాయమగున? నరగున తండ్రి! 14

కం॥ వెదకితిని నేను నీకై
మది దప్పిన వాని రీతిః మహనీయ కరన్
ముది తాత్మ నిన్ను గంటిని
"సదమల శ్రీ గురున కిడియె సాష్టాంగ నతుల్." 15

తే॥ అనుచు సాష్టాంగ నతులు సమర్పణంబు
చేసి గురునకు; తనయొక్క "చిన్న వాని
బలిపుడః "బొమ్మ" టంచును పలికె గురుడు;
కాని సిద్దయ గృహమున్న కంట గించె 16

వ॥ బాలుండగు సిద్దయ తండ్రి తో వినయ పూర్వకముగా 17

సీ॥ "ఆత్మ పరమాత్మ తత్వమ్ము నరయ నెంచి
సర్వ జీవులు ఆనంద సాగరమున
నోల లాడెడు మార్గంపు శ్రీల నెఱుగ
వీర గురు పాదముల చెంత జేరినాడ. 18

తే॥ కావు నన్నేను రాజాల; కరుణ తోడ
పుత్ర మోహంబు విడువుమా పుణ్యభావ!
విశ్వమున నిండి యున్నట్టి విభుని మహిమ
తెలియ గోరెదు నాకేల కలి విపత్తు; 19

తే॥ నన్ను దీవించి చనుమువో కన్న తండ్రి!
వీర బ్రహ్మేంద్రు చరణాలు విడువ జాల
ఆది మధ్యాంత రహితు ననాది పురుషు
దెలియ గనుటయె జన్మకు ఫలము భువిని॥ 20

చ॥ అన విని పీరుసాబు తనయాగ్రణి యీ విధి బల్కి ఖిన్నుడై
వినయము తోడ శ్రీ గురుని వేడె కుమారుని గావ బోధిని గ
జనియె గృహమ్ముకున్ బీబి కది చక్కగ జెప్పుచు నేడ్పు మాన్పి ప్రా
పనముగ జీవితమ్ము గడపన్ దొడగెన్ పరమార్థ కామియై 21

16

శ్రీవీర బ్రహ్మేంద్రుడు తన కుమారునకు మఱియు సిద్దయ్యకు దా
జ్ఞాన తృష్ణ నెఱింగిన వాడై యొక నాటి సాయంత్రమ్మున నూఱవెం
వల ప్రశాంత వాతావరణమ్మున పచ్చని పచ్చికపై కూర్చుండి తక్కిన
శిష్యులనందర సావధాన చిత్తము గలవారై వినుండని యిట్లు బోధిం
చెను. ప్రపంచములో ఆరోగ్యము లేని వాడే పనియు చేయ జాలడు.
ఆరోగ్య రక్షణార్థము మరియు దీర్ఘాయువు కొఱకు ప్రతి మానవుడును 1
తప్పని సరిగా

కం॥ యోగాసనములు నిత్యము
బాగుగ వేయంగ వలయు పచ్చని బయలన్
రోగములు పోవు వెప్పుడు
ఆరోగ్యము బలము, పెఱుకు ఆయువు పెరుగున్ 2

కం॥ ఆసనము లందు సర్వాం
గాసనమే మిన్న: ఆయురారోగ్యంబుల్
మోసెత్తు జేయు: ధర న
భ్యాసమ్మొనరించు టుచిత మందరు దానిన్

కం॥ తను శక్తి; బరువు; పొడవును;
తన చూపును; వయసు; తిండి; కార్యములివియే
మనుజుడు దెలియక శీర్షా
సనమును వేయంగ రాదు ఛాందసు భంగిన్ 4

వ॥ గురువుల యొక్క సూచనల బాటించి వేయు శీర్షాసనము మేధాశక్తిని
ముఖ వర్చస్సును; కార్యదీక్షను వృద్ధిచేసి తొందరపాటు నుండి రక్షించి
కార్య సాధన యందుపయోగ పడును 5

కం॥ కన్నమ్మ కలుగు దానిని
చన్నీటను కడుగుచున్న శక్త్యాత్మముగా
వెన్నెల వలె ప్రసరించును
సన్నుతి గను సకలలోక సర్వాధికుడై 6

తే॥ పూరకమ్మున నింపుట పుప్పుసముల
గాలితో; కుంభకమ్మున గాలి నెల్ల
బిగియబట్టుట విడువక; విడువబడుట
రేచకమ్మనబడుగును నాచరింప 7

కం॥ పూరక, కుంభక, రేచక
భేదమ్ముల వాయువవని బెరుగును, దీనిన్
నూరికి వెలుపల నొంటిగ
ఓరికగా జేయ వలయు దేహంబలరున్ 8

కం॥ ఇచ్చగల యిచ్చటచ్చట:
నెచ్చటో: యేవేళ్లా: దేనికెందుకో విడువన్
వచ్చును ప్రాణాయామము
వచ్చిన ప్రాణముల కష్టపడకుండగన్ 9

వ॥ ప్రాణాయామము ప్రాణాపాయమన్నారు. ఏలనన: శరీరములోని

మలినములు వెలువడింపకయే; ప్రాణాయామమును సాధింపజూచినచో; ఎంతటి వారైనను భయంకరములైన రోగముల పాలగుదురు. అది యటుండ నిండు.

కం॥ సంసార సింధువందున
ధ్వంసము గావించు మకర దంష్ట్రిక యగా
హింసాత్మక క్రియలందు; ప్ర
శంసనుగను దాటువాడు సరగున వానిన్ 11

కం॥ ఛాయా పురుషుని నమ్మిన మాయను మీ:
ఉత్త దేను: మతివెకి మూఢుల్
కాయము విడుతురు; వ్యక్తపు
ధ్యేయమ్ముల దగులుకొనుచు దెలియక నిజమున్ 12

కం॥ ఈడి స్నెదమ శ్వాస నాడుల
నడకను గమనించునట్టి నరుడ యెరుంగున్
పుడమిని అంత్యపు కాలము
ఒడుదుడుకెరుగంగబోక ఊసెత్తకుడీ 13

కం॥ శాంకమున కష్టమ్ముల
నేరుపుతో దాటగనుల నిబిడ జ్యోత్స్న
పారావార జ్ఞానము
శ్రీ రమణుని దయనగనుట చిత్తము కోవన్ 14

ఆ॥ వ్యర్థ స్వప్నమంచు వచియింపగారాదు
జగతి "జీవితమ్ము" విచార పరత.
"మట్టి యందు బుట్టి మట్టిలో గలసెడు"
నంచు "నాత్మ" యెడ వచింపరాదు. 15

కం॥ సాగ వలెనన్న ముందుకు
ఆగుము నిముసమ్ము; నీకు అలనట దీరున్!

మూగ పశువు వలె నుండక
వేగమె మును ముంచుకీవు వెదకుచు బొమ్మీ॥ 16

ఆ॥ చచ్చిపోయిన వానినే ఛాందసుడును
ఇంటనుంచక నెమ్మది గెంటి నటుల;
గడచి పోయిన దానికై మిడుకబోక
కార్యమే ముఖ్యమని యెంచు కర్మపరుడు 17

తే॥ బ్రతికి నన్నాళ్లు కష్టాలె పాలబడుట;
జీవితాంతమ్ము సుఖముతో జెలగుచుంట;
ఏది యొక్కండు ధ్యేయమ్ము గాదు జగతి;
రోజు రోజుకు కృషి చేసి తేజరిలుదు. 18

వ అంచు శ్రీ వీర గురుండు తెలిపి మరియు 19

కం॥ గురు శిష్య లక్షణంబును;
వర తారక మంత్రములను; బ్రహ్మ జ్ఞానా
కర యోగ సిద్ధి మార్గము;
లెరిగించెను వీర బ్రహ్మ మేర్పడునటులన్ 20

కం॥ జ్ఞానంబని పిలువంబడు
జ్ఞానంబున తన్నున్ నజ్ఞానంబవనిన్
జ్ఞానంబని తలతురు సు
జ్ఞానులు భువిలోన విబుధ జ్ఞానులు మెచ్చన్

వ అని శ్రీ వీర గురుండు వివరింపగా సిద్దయ మున్నగు శిష్యులు
ముకుళిత కరాంజలులై గురునకు నమస్కరించి 21

కం॥ కాల జ్ఞానంబెరుగని
వేళలమో తండ్రి! మేము పృథివిన్ మరలన్
నేలాగున జన్మింతుమొ

మాలో గల సంశయముల మాన్పవె కరుణన్ 22

వ॥ అని ప్రార్థించిన శ్రీ గురుం దుఁదులకు వారలతో 23

తే॥ శ్రీల విలసిల్ల ధర జయసింగురాజు
తిలకమాంటను పెండ్లాడి వెలయు; ధరణి
రాజ వంశస్థుడై! తగు లక్షణముల
పాలనము సేయు కాశ్మీర ప్రాంత భూమి 24

ఆ॥ అటని కేను బుట్టి యపనీతలంబులో
గావ, బ్రోచిన సుగుణ గణము నెల్ల
బాగు మీర వీర భోగ వసంత రా
యలను పేరు తోడ జెలగుచుందు 25

వ॥ నాకు సహాయముగా నుండుటకై త్రిమూర్తులలోని బ్రహ్మ అన్నాజయ్యగా రామనగరమున జన్మించి రామయోగి యను నామముతో వెలయును: సిద్ధయ్యగా బుట్టిన శివుడు య్యగ్రహారము నందు చిదంబర దీక్షితులను పేరుతో విరాజిల్లును. ముక్కోటి దేవతలయిన మీరు నా యొక్క భక్తులుగా జన్మించెదరు. ఈ విధముగా మనమెల్లరము లోక కళ్యాణార్థము భూమునందలమందావిర్భవింప వలసి యున్నయది. ఈ లోపల కొన్ని వింతలు పొడచూపెడునని; శ్రీ వీరబ్రహ్మేంద్రుడా నాటి ప్రసంగంబు జాలించె. 26

17

మ॥ మును ముందున్ జని క్షేత్ర కాంత దిశలన్ మోదంబునన్ క్షేత్రముల్
గాని నిర్వంకల వందిమాగదనుతుల్ గూర్పంగ; మారూరిలో
గానుచున్ స్యాగతముల్. మహత్వములు వేగూర్పంగ శిష్యాళితో
జనియెన్ యాత్రలకై గురూత్తముడు విజ్ఞానమ్ము బోధించుచున్

వ॥ అటుల చని చని
మంగళగిరి పానకముల సంగతి గమనించి గురుడు సంస్తుతి జేసెన్ 2
శృంగార నారసింహుని పొంగుచు నెదయందు సగుణ పూరిత భక్తిన్

తే॥ కూర్మి సందిల్ల శ్రీ వీర గురుడు జేరె
కలిత సుగుణ బెజవాడ కనకదుర్గ
సన్నిధానంబునకు; శిష్యసంఘమెల్ల
పూజలర్పించి వడసెను పుణ్యరాశి



వ॥ తదనంతరము వారలు

కం॥ వాసిగ పూర్వులు వాడిన పసను మధ్యాహ్నకాలముల శ్రేణిని గనుచున్
శాసనముల పఠియించిరి చేసిరి యోచనల చరిత శ్రేష్టత నెఱుగన్.

కం॥ హైదరాబాదు చేరిన
మోదములో విశ్వకర్మ ముఖ్యులు భక్తిను
బాధలు కడిగి కొలిచిరి
శ్రీ దైవారంగ విబుధ శ్రేష్ఠులతోడన్ 5

కం॥ తండోప తండములుగా
నిండెన్ బ్రజ మహిమ మెఱయ విశ్వసు: బ్రహ్మం
దుర్గిండును రుజలను బెండెను;
దండోరావలెను కీర్తి దశ దిశలలమెన్ 6

కం॥ దివ్య జ్ఞాన మహత్తుల
భవ్యముగా జూపి వారి భక్తుల జేసెన్
నవ్యాతి నవ్య వార్తలు
సవ్యముగా బ్రాకె ప్రజలు సంభ్రమ మొందన్ 7

వ॥ శుక్రవారపు రోజున పరిశుభ్రముగా స్నానమొనరించి నమాజో
నర్పుటకై మశీదునకు వెడలబెంచి
8

కం॥ పిల్లలతో తానాషా తెల్లని దుస్తులను దాల్చి దేవీపుర్యండా
అల్లాను దలచు ఎదలో చల్లని సుర్మాను దాల్చి సందర్భమువన్


కం॥ హలాజూరు! బాలకోంకో బాజార్ నజానె దేన! పథిత్ పె అనా!
హైజా షహర్ మేఫైలీ నైజాంతే కై సెకంహా? నౌబత్ ఆయా

కం॥ అనివిన్నవింప బేగము తన సంతతి బ్రోవనెంచి తత్క్షణమునదాఁ
జనివాని బిలిచి యడిగిన ఘనుడగు గుతుగూర్చి వాడు క్రమముగదెలిపెన్

తే॥ వీరబ్రహ్మేంద్రు మహిమలు వినినవాఁడు
తాళమేళాలతో గొప్ప దనము వెలయఁ
వేగ పిలిపించె బూజ్యుని వేడ్కలలర
పల్లకిని బంపి హృదయమ్ము పల్లవింప

కం॥ ఎదురేగి స్వాగతమ్మిడి పదములు బూజించి భక్తిఁ బతిపతిమిగులన్
కుదురైన ఆసనమ్మిడి యెదలో గల భయము దెలిపి రెంతయు శ్రద్ధన్ ।14

వ॥ అంత వీరబ్రహ్మేంద్రుండు నవాబు తనను
కం॥ ఏపనికై పిలిపించెనో యాపని పరిజేసి వేగ మార్తిని బాపెన్
చూపింపగ నిజమహిమలఁ దీపమ్ములఁ నీటితోడ దీర్పగ నెంచెన్ ।15



కం॥ పెట్టింపజేసె బ్రమిదలు: మట్టింపగ జేసి వానిఁ మూసీజలమున్
బట్టించి పోసె రాజుచె రెట్టింపై ధవళకాంతి రేఖలు వర్వెన్ 16

కం॥ తెప్పించి నిమ్మకాయ ను గుచ్చించుచు నక్షతలను కుంకుమ పూలన్
రప్పించె రాచ ముద్రిక జొప్పించుచు గత్తినందు జోద్యముగానన్ 17

కం॥ పలికింప జేసె వేణువుఁ మొలిపింపగ చేసెఁ మావిమొక్కను తృటిలో
జిలికింప జేసె మొగులను; గలహింపగ జేసెఁ శైలఖండంబులనే 18

తే॥ అచటగల ప్రేక్షకులు నెల్ల నబ్బురమ్ము
పొందినారలు కన్నుల విందుకాగ
భక్తితోఁ వీరబ్రహ్మేంద్రుఁ బ్రణుతులిడిరి
జ్ఞానభిక్షనుకోరి యజ్ఞాన ముడుగ 19

వ॥ అప్పుడు శ్రీ వీరగురుండు తానుస్వయముగా రచించిన తాళపత్ర గ్రంథమునుండి కాల జ్ఞానమ్ము నిట్టుల వారలకు వినుపించెను

మంజరి:— శ్రీ గిరిమల్లేశు వెంగటన్ మిగుల
పాతాళగంగమ్మ పైపైకి నుబుకు
కృష్ణలో బంగారు కెరటాలు లేచి
ధాన్యరాసుల తోడఁ ధరవెల్లివిరియు
ఆకాశ మెత్తున నలరారి కృష్ణ
మల్లేశు చరణాలు మెల్లగా గడుగు
ముంగిట పారాడఁ మొలిచినమువ్వాళ్ళు
శిగబాల జుట్టెడిఁ జెలగి భ్రమరాంబ
మల్లేశు నేత్రాలు మహిలోన వెలయు
జపవేశ్వతువి కళ్లవెన దుక్కతీసు

ప్రతియింట యంత్రాలు పరవళ్లు ద్రొక్క-
సిరిసంపదలతోడ జెలువారు ధాత్రి
భానునిశకలాలు పరతెంచుభువికి
అణుసూర్యుడగు పించు నర్ధరాత్రమున
తోకచుక్కలు పుట్టి తోపించుమింట
ఆకాశమెల్లనౌ నవరాష్ట్రవేళ్ల
వివిధరంగములందు విశ్వకర్మలును
బహుముఖ ప్రజ్ఞులై పరిఢవిల్లెదరు
మహనీయముగ కందిమల్లయ్య పెళ్ల
కళలకు నిలయమై కలిమితో వెలయు
వేంకటేశునిగొప్ప వేటపాల్ గాంచి
చురకలన్ ప్రెమొన్ఫోడిన్ పోరంప్త త్రి
తలతోకలేనట్టి తత్వాలు కొన్ని
కూర్తురు కొందరు కోకొల్లలుగను
అల్లటప్పగ రెండుఅక్షరాల్ నేర్చి
వల్లింపుచురుచాల పరుసపామరులు
పగలెల్ల కష్టించి పనిపాటు జేయు
జగతికాలోచింప జనదెందు నిజము
మాయలన్ మంత్రాల మహిమలన్ దగిలి
ధ్యేయమున్న మర్మభేద దివ్యత్వముడిగి
మాంసారమును తగ్గి మాఖారముడుగు
వింతరోగమ్ములు విపరీతగుణ
వాపులు పెరుసలు వసుధపై దొలగి
ఆచారమడుగంటు నవని నెల్లెడల

ఉ॥ పుణ్యచరిత్ర సజ్జనప్రపూజ్యుని మించునుకామి కల్మషా
రణ్యనివాసి ధర్మరి దురాత్ముడు దాతనులోభి సాధ్వినిన్
బిణ్యకులాంగి పాటుబడువారి శ్రమన్ గొనియమ్మువారు బల్
నాణ్యలునై వెలింగెదు ననారతమున్ హృదయమ్ము కుందగన్

తే॥ కలిత గుణరత్న బెజవాడ కనకదుర్గ
ముక్కు పోగునుదాక నుపొంగు కృష్ణ
సంద్రములు మేరదప్పు నేమందునింక
మిట్టపల్లములేక మూచిట్టచివర 23

కం॥ పిలకను రోగము పుట్టును
[illegible]లుకలు చనిపోయి పడును ఇంటింటను ఆ
[illegible]ల పరువుల జత్తురు
క[illegible]ంపగ రోగవ్యాధి గత్తర తెరగై 24

కం॥ కీలక సంవత్సరమున
[illegible] [illegible]ంగిపూసి వరదలో జనముల్
[illegible] మరణింతురు
[illegible] మృతులు చెట్లు వెరపులు కలుగన్ 25

కం॥ శవములపై సిగలకొట్టుకు
గవకవ గుమికూడి ప్రజలు [illegible]కంగన్
పలికొందురు మరణింతురు
పవనము దుర్గంధమగును పసిలను ముక్కుల్

కం॥ అట్టివి పొన్నల కరువది
[illegible] పీడించు ప్రజల మూర్తులు పుస్తైక్

కం॥ పసిబాలకు ముసలి మొగుడు;
ముసలి మొగుడు చచ్చినంత ముండకు పెండ్లా.
పసదనము పెఱిగి వరునకు
అసువుల కురియాను మామలందరి కిలలో 29

ఆ॥ వధువు కట్నమంచు; వరుని కట్నంబంచు
హీన గుణులు అరబూని జగతి
నల్లి పూసవిడువ కిల్లెల్ల దోతురు
"ధనమెకాని కనరు గుణము నెందు" 30

తే॥ వంశమునకంత కొక్కండె యంశమంతు
డుండవలెనను నియమమ్ము దండి ప్రబలు
పెఱుగు జన సాంద్రతను బట్టి ధరణిపైన
అనుమతులు లేక బుట్టింప జనరు భువిని 31

కం॥ కులమతములు కూలిధరణి
కలకలములు పుట్టి యడఁగు; కడజాతి ప్రజల్
విలసిల్లెడు బహుశాఖల;
చెలువఱు రాజ్యంబు లేల జెలగెడు మాయల్ 32

తే॥ ఉత్తరంబున బుట్టు లోకోత్తరుండు
భేరికోమటి గాంధినా పేరుగలిగి.
ఏకులోడుకును లోకాలు కాకపట్టు
భరతమాతకు సంకెళ్ళ "బాపు" నిజము. 33

తే॥ అడవులన్నిటి జెడగొట్టి బుడమిపరుడు
వన్యమృగములు క్రమముగా శూన్యమగును
గ్రంథములు వాని బొమ్మలు కానబడెడు;
కానబడవింక నెచ్చోట గానసముల. 34

కం॥ వింతగు దీపాల్ వెలిగెడు;
జంతరములె పనులుచేయు; జలధరవిధిన్
వింతగ బయనించు బ్రజ ;గ్ర
హాంతరముల బోరుసాగు నధికారముకై. 35

తే॥ గుడిసెలను గట్టస్థలము చేకూరకపని
సంద్రమున లోతు నీటిలో నుందురు ప్రజలు
జలచరమ్ములె భుజియింతురు; చేపలట్టుల
నీటిమనుజులు యసువేరు నిలిచిపోవు. 36

కం॥ ధృవ కేంద్రములందు హిమము
యవిరళముగ బెఱిగి భువిని వ్యాపించినచో
రవికిరణాలో కరిగించగ
బ్రవహించిన నీటభూమి ప్రక్షిప్తంబౌ. 37

కం॥ కాంతికిరణ ఆయుధములు
భ్రాంతిని గలిగించి చంపు బ్రహ్మాండంబ
శ్రాంతంబు కళఫెళార్భట
వంతంబై మసలు జ్ఞానవంతుడె మిగులున్ 38

కం॥ అణువస్త్రపు నాటకంపు
రణగొణ ధ్వనివలన సకల రాసులుడుల్లున్
జనియించెడు భూకంపాల్
తొణకెడు సంద్రాలు ద్రవపు త్రోవలు దప్పున్ 39

తే॥ పన్నెచిన్నలుగల భూమిచెన్నుతరిగి
పుచ్చిపోవును శిథిలమై విచ్చిపోవు
ధూళియైపోవు మానవుల్ తొలుచుకతన
మానవుండన్య గ్రహముపై పూనివెలయు 40

తే॥ చూడముచ్చట యగునట్టి శుక్రగ్రహము
పదియు నారేండ్లు నిండని పడుచుకన్నె
సూర్యునెడ బిడ్డ మూడవసుత ధరిత్రి
బుధుడు మాటలు రానట్టివెధవ యింక 41

తే॥ కోటి ఏండ్లనుగలభూవధూటి మకల
చందురుడుగాక వేరువసి కందుగమును
మనిషితో బోల్చిచూచివన్నిమని వయసు
భూమి వయసున కార్ రెట్లు వ్యోమవీధి 42

తే॥ మనుజునకు గజ్జిపురుగెట్లో మనుజుడట్లు
భూమిగ్రహమున కవనిలో పుచ్చిగజ్జి
మాడిపోయెడు విధమున మానవులును
మిగులకుండగ బోదురు తగవులేల? 43

కం॥ ఉపగ్రహములు గల గ్రహముల
యుపరి తలముపైన ప్రాణులుండుటం నిజమౌ
సుపరిష్కారంబియ్యది
యపరిచితంబైన గ్రహము లన్నిటికిలలో 44

తే॥ గ్రహములెట్టుల దిరుగాడు కక్ష్యలందు
అటులె పరమాణువులు దిరుగాడు సతము
నేతికణములు పేరెడిరీతి నొకట
గ్రహములన్నియు నొకటిగా కలిసిపోవు
విశ్వమెల్లను నొకటిగా వెల్లిపిరియు 45

ఉ॥ కాలపుమూసలో కనులగానగవచ్చెడి భూతకోటులే
చాల విచిత్రభూషలటు సాంతముగా బరిపక్వ నాగ్నిలోఁ
మూలము ముట్టుగా కరిగిపోయెడు పుట్టెడు నవ్యసృష్టిగాఁ
వేలయుగాలె కాదు; శతవేలయుగాలును మారునిట్టులే 46

మంజరి॥ ఆస్తికుండిలదేని నందుకోఁజూచుఁ
నాస్తికుండదె దాని కస్తిశోధించు
ఊహించు నొకడేమొ ఊహాలోకాలఁ
శోధనాలయములో శోధించునొకడు
ఇరువురునొకదాని నెఱుగంగ బూన
ఆస్తినాస్తికులంచు నారాటమేల? 47

వ॥ అనుచు శ్రీవీరగురుండు 48

కం॥ కాలజ్ఞానామృతమున
మూలపుఁ బహిరర్థములను మురులను వరుసన్
దేలికగా వివరించెను
శ్రీలలరఁ బవాంబుచెంతఁ జెందినవేడ్కన్ 49

మంజరి॥ పండుటాకులు రాలిపడురీతి నిఖిల
సంశయమ్ములు వీడి సంతోష మొదవఁ 50

కం॥ జరిగినది జరుగుచున్నది
జరుగంబోనున్న కాలజ్ఞానముగల శ్రీ
కర వీరగురుని మ్రొక్కిరి
పరిపరి విధములుగ రాజు ప్రజజై యంచున్ 51

18 శ్రీ వీరగురుండు శిష్యుల బరీక్షించుట

వ॥ ఒక మారు రాజ ప్రాసాదమున 1

కం॥ చుక్కలలో చంద్రునివలె
బ్రక్కలదన నేస్తుబలరఁ బ్రహ్మపు పదముల్
పిక్కలు నొత్తుచు సిద్దయ
యక్కున భయభక్తి తోడ నలరారుతఁజీన్ 2

కం॥ మదిమెచ్చిరాజు ఘనముగ
పదములుడగు సిద్దువొగడె సభ్యులమధ్యన్
అది మెరమెర కలిగించెను
పదయులు గానట్టి శిష్యసంఘమ్మునకున్ 3

తే॥ శిష్యులెల్లరు నీర్ష్యతో జెలగుచుంట
గురుడుగుర్తించి వారల మొఱకుతనము
బాపసమకట్టి యాత్రలో దోపజేసె
జచ్చిపడియున్న శునకమ్ము మచ్చుకొఱకు 4

తే॥ అటుల గలిపించి వారల కనియె గురుడు
"మంచిచెడునొక్క తీరు యోచింతురేని"
ఉచ్చనీచత యెదలలో నుండదేని
చచ్చిపడియున్న శునకమ్ము బుచ్చుకొనుడు 5

కం॥ అనిపలుకు నంతలోనె
కనుగొలుకుల నేహ్యగుణము కదలుకొనంగా
మనముల గురు సగ్గించుచు
జనజూచిరి శిష్యరికము జయ్యన పీడన్ 9

కం॥ ముక్కులు తెగమూసికొనిరి
డొక్కలు మెలిపెట్ట వాంతి డోకులతోడన్
బ్రక్కకొదిగిరి యొక్కడు
మక్కువ జూపెట్టరైరి మాటలఁ గురుపై 7

వ॥ అంతట శ్రీవీరగురుండు

8 కం॥ సిద్ధా కంటివా? యనుడున్
"దద్దయు త్వమకృపను గంటి ధన్యాత్ముడనే
నొద్దిక నిదెభుజియించెద
శ్రద్ధామృతమగును శునకశవమిదియగునే?" 9

తే॥ అనుచు దినుటకు బూను నయ్యవసరమున
అల్లనల్లన జేవీచె నపరనురుడు
అమృత మయమయ్యె దోపంగ దయ్యెబ్రుళ్లు
పరిమళమ్ములు వెదజల్లు ఫలములయ్యె 10

కం॥ సిద్ధుని భక్తి ప్రపత్తులు
నిద్దపు జ్ఞానమ్ము సుగుణనియతులు మదిలో
బెద్దగ మెచ్చుచు దమకే
పెద్దగ గణియించినారు పేర్గాన శిష్యుల్ 11

19 శ్రీవీరబ్రహ్మేంద్రుడు కుష్ఠురోగిని స్వస్థపరచుట


కం॥ జడి పట్టికురిసె వర్షము
ఘడియలో నలుదెసల నీరు కాలువలయ్యెన్
ఎడతెగక కప్పలరచెను
కడుగంటదె బ్రకృతియెల్ల గమనీయంబై 1

కం॥ అగపడియె నింద్రధనుషను
గగన తలముమీద సప్తకాంతులతోడన్
మొగులుల నగముల తరువుల
దిగమ్రింగిన భాతి దివ్యదీప్తులతోడన్ 2

వ॥ వర్షము తగ్గి బురదనేల లింకినంత శ్రీ వీరబ్రహ్మేంద్రుండు
శిష్యగణ పరివృతుండై కుటుంబసమేతముగా తీర్థయాత్రికి
లాషియై చనుచుండగా శిష్యులు దారికిరు వ్రక్కలనున్న
చేలలోని 3

కం॥ అనుములలిపంద పెసరను
మినుమును మటికందికాయ మేల్ మేలనుచున్
తనియ కొడులందు నింపిరి
తినుచును గుగ్గిళ్ళ కొఱకు దీపింపరుచుల్. 4

కం॥ దక్షిణదిశ పయనించి ప్ర
దక్షిణ మొసరించినారు తవిలిన భక్తిన్
మోక్షార్థులగుచు తిరుపతి
సాక్షా చ్ఛ్రీవేంకటేశుఁ సగుణపు భక్తిన్



5

కం॥ అటనుండి చనుదు ద్రోవలా
వటవృక్షచ్ఛాయ నిలిచి వాఱ్పుచొ మేనుల్
పుటపుట మని దుఃఖించెదు
కుటిలాలక నోర్తుజూచి కూరిన జాలిన్. 6

వ॥ శ్రీ వీరగురుండంత కరుణాపూరిత దృక్కులను బరపుచు
మృదు మధుర వాక్కులతో నాయమ్మఁ కిట్లనియె 7

కం॥ ఓయమ్మ! ఏలయేడ్చెదు
మాయవు నోరింత యైన ముప్పది చెపుమా!
ఓయయ్య! గనమ జూడుమ
శ్రేయము గూర్పంగగలవా చెప్పుమటన్నన్ 8

వ॥ అమ్మనివి తాము పుష్పగిర్యగ్రహార నివాసులైనటుల తెలిపి 9

కం॥ శ్రీగురుని చరణ యుగళము
వేగమె స్పృశియించి మ్రొక్కి విజ్ఞాపనగా
శ్రీ గూర్ప విన్నవించెను
ఆగమ నిఖిలార్థవిదున కంతయు భక్తిన్ 10

కం॥ పతికున్న రోగపీడయు;
వ్రతమతితో దనదు సేవ; రాజీవాక్షున్
సతతమ్ము మ్రొక్కు తెఱగును
అతులిత కష్టమ్ములెల్ల నాయమ తెలిపెన్ 11

వ॥ శ్రీవీరగురుండు ఆమెపతియొక్క పూర్వచరిత్రంబంతయు జ్ఞాన
దృష్టిచే నెఱింగినవాడై యాతని కిట్లనియె. అంతశ్శుచి
పాటింపకయే దీర్ఘకాలంబు జపతపంబు లొనరించినాడవు.
12
అంతియేగాక

తే॥ బ్రాహ్మణుడనంచు నితరుల పరిభవించి
దీనులకు నీతి గఱపంగ బూనబోక
సకల శాస్త్రాళి స్వార్థదివైకుడ వైతి
వట్టిపాపంబు కుష్ఠుగా నలమెనిన్ను 13

వ॥ మఱియు బురమునకు హితమొనర్చువాడు పురోహి
గదా? అట్టి మహితార్థమును సూచించు పురోహిత శబ్దభా
యుండియు నమాయకుల కర్థముగానటువంటి యేవియో న
సంస్కృత మంత్రములు పఠించి కాళ్లు మ్రొక్కించుచు
సంభావనల స్వీకరించినాడవు. ఆపాపము నీవ్యాధిని మఱికొం

యినుమడింప జేసినయది. అనిపలికిన నా బ్రాహ్మణుండు తాను జేసిన తప్పిదముల నెఱింగినవాడై యికముందట్టి తప్పిదముల నొరింపనని క్షమించి కుష్ఠు వ్యాధిని నివారింపుడని దీనుండై వేడుచు మ్రొక్కఁగన దయాసాగరుండగు శ్రీవీరగురుండాతని శరీరంబంతయు హస్తములతో నిమురుచు పరిశుద్ధభావముతో 14

తే॥ "దాపరికమింకలేక యీధరణి సురుడు
నేటినుండిక శాస్త్రాళిఁజాటు బ్రిజకు
వీమ్మువిడనాడి కుష్ఠురోగమ్మ! నీవు
అనిన విడిపోయె కుబుసమో యనగ గుష్ఠు 15

తే॥ నేలపై సాగిలంబడి లీల లెంచి
వీర బ్రహ్మేంద్రు చరణాల వేడ్కఁ మ్రొక్కె
బ్రాహ్మణుండంత; ప్రేమతో బ్రహ్మమతని
సంతతింగాంచ దీవించె నెంతదయయొ? 16

వ॥ శ్రీ గురుండాతని క్కింక 17

కం॥ పరతత్త్వము; బహిరంతర్
స్ఫురణము; భీజాంకురమ్ము; పూర్ణత్వమ్మున్
బరిణామక్రమము; సుస్థిర
వరయోగము తెలిపెఁ శిష్య వాత్సల్యమున్ 18

వ॥ ఆబ్రాహ్మణ దంపతులు శ్రీవీరబ్రహ్మేంద్రునకు దండప్రమాణము లాచరించి స్వగ్రామమునకు వెడలుచు మార్గమధ్యంబునంగల 19

కం॥ అల్లాడ పల్లి వెలసిన
చల్లని శ్రీ వీరభద్ర స్వామికి భక్తిన్
నల్లములు పల్లవింపగ
కొల్లలుగా బూజలిడిరి కోస్కులు పండన్ 20

20 సిద్దయ కడప నవాబు యొక్క మతద్వేషమును మాన్పుట

ఒకపూరు ముడుమాల తురకవారు కొందరు కడప నవాబుతో 1

కం॥ మూదేకుల పీర్సాహెబు
అదంబీసుతుడు సిద్దయాఖ్యుడు బ్రిహ్మ
మోదంబున హైందవుడై
కావనకను తురకమతముఁ గాల్చదొడంగెన్, 2

కం॥ నరుకందగదట గోవుల;
సిరికిన్మాలంబునంట; సేద్యంబునకే
గురుతట; వైతరిణీనది
తరియింపగ దిక్కటంట; తగునట మ్రొక్కన్, 3

తే॥ నిత్యమున్ స్నానముఁ జేయ నీరు దొరక
దరబుదేశాన; శుక్రవారంబునైన
స్నానమొనరించి ప్రార్థింప జాలె మొహమ్మ
దిందు దేశాన నీటికై కుందనేలః 4

వ॥ అని తురకవారల నీసడించుచున్నవాడు 5

కం॥ ఇద్దానికి వీరగురుని విద్దెల సాక్ష్యమ్మటంచు వెరగొందుచునా
సిద్ధపయిఁ గురువుపైనను పెద్దగ చాడీలు చెప్పబెరిగినకినుకన్ 6

కం॥ కడపనవాబదె వెంటనె
ముడుమాలపు తురకవారి మూర్ఖత గనకన్
వడిబంపె భటుని; సిద్ధయ
కడకున్ సంజాయిషి కొఱకు కాదనకింతన్. 7

కం॥ బుద్ధి వికాసము కలిగిన
సిద్ధయ గురుబదులు తాన చెందిన వేడ్కన్
బ్రొద్దెక్క లోన గడపకు
శ్రద్ధగ బయనమ్ము బోయి సరగున జేరెన్. 8

కం॥ తన వెంటవచ్చు భటునకు
కనుపింపక కనులు వాడుకాయలు గప్పిన్
తినియెటులో పూడునాళ్లకు
జని నిలిచెఁ నవాబుమ్రోల జాటగ వ్యథలన్ 9

కం॥ ఈలో సిద్ధయ కడపలో
బాలల యువకులను వృద్ధపౌరుల నొకచో
లాలించి గురుని మహిమలఁ
శ్రీలలరగఁ విప్పిచెప్పె జిత్తములలరన్ 10

కం॥ తురకలు గోవుల గోయుట
సరికట్టగజాలె సిద్ధుడడుగున; శ్రీ
కరమయి; సిరిసంపదలకు
నిరవై యలరారు కతన నెల్లరు వినగన్ 11

ఆ॥ ముసలి మానులెల్ల బ్రాసవమంజులతో
సిద్ధుబూజజేసి శ్రద్ధపూని
మూస యీశుడొకడె ముక్తినిజేకూర్ప
నంచు నీశుమతమె యెంచుకొనిరి. 12

కం॥ మెడలో రుద్రాక్ష సరులు;
నడుముకు కాషాయ పటము; నవరత్నగుచుల్
కడలుకొను భూతి కుంకుమ
యొడలెల్లను వెల్లివిరియ నుండిరి తురకల్. 13

వ॥ ఆతరుణంబున కడపనవాబు మఱియు ఖాజీ చల్లగాలికై
యేనుంగుపైనెక్కి వాహ్యాళికి వెడలుచు సిద్ధుని మఱియు
హిందూవేషధారులై యున్న మొహమ్మదీయులను గాంచిరి. 14
అప్పుడు-

కం॥ బేజారుపొందె దురకల ఖాజీ
"కనుగొనిన యంత కడపనవాబుతో
క్యాజానె సిద్ధుమహమల్?
తూజాకే పకడ్‌లావో తుచ్చుకొ" యనియెన్. 15



ఆ॥ వెంటనున్న భటులు వేగమె సిద్దుని
రెక్క విఱుగ గట్టి మొక్కలముగ
గ్రుద్దుకొనుచు జనగ గ్రుద్దిన గ్రుద్దులు
తమకె తాకుచుండ దల్లడిలిరి.

వ॥ అంతనాభటులు కుయ్యోమొఱ్ఱోయని మొత్తుకొనుచు

ఆ॥ చనినవాబు కెల్ల వినిపింప దమగోడు
తేరిపార జూచి మోర నెత్తి
దొంగ వేషమంచు దూషించి సిద్దుని
తనకు మ్రొక్క కున్న కనలి మదిలో

ఆ॥ "మ్రొక్క వేల నాకు మూర్ఖుడవో? యన్న"
మ్రొక్కకు దేని నీకు ముప్పుగలుగు
ప్రభువు చెడుట జూచు పాపాత్మునేగాను
తుట్టుకొనక యున్న చెట్ట యనిన 19

వ॥ నవాబు సిద్దయతో 20

కం॥ అంతటి మహిమా స్పదుడవా?
వింతగు నిటు వంటి మాట వింటిని; ఇపుడే
నెంతటి శక్తియొ చూచెద?
జెంతన్ ధ్వజ శైలమదిగో! చేయి సలామున్. 21

వ॥ అడ్డానికి మ్రొక్కి నీయొక్క శక్తిసామర్థ్యమ్ముల బ్రదర్శింపు
మనిన సిద్దయ్య తన యెడమ చేతినెత్తి. 22

తే॥ వీర బ్రహ్మేంద్రు మదిలోన కోరిమ్రొక్క
నేనుగుల గట్టి యీడ్చిన నింతయైన
కదల నటువంటి స్తంభమ్ము కదలి విరిగి
ముక్క చెక్కలై పడిపోయె దిక్కులందు. 23



కం॥ గజ గజ వడకె నవాబును
ధ్వజ శైలము కూలి పిడుగ; దడపుట్టె నహో
ప్రజలెల్ల రుడ్జై పెట్టిరి
సుజనుండగు సిద్దు మహిమ జూచిన యంతన్. 24

కం॥ కడప నవాబిడె సిద్దయ
కడకున్ జని మ్రొక్కి యతని కౌగిలిఁగొని నా
పిడి పిడి జ్ఞానము దలపక
గడువడి గృప జూడు మనియె గంపిత స్వనుఁడై. 25

కం॥ దుడుకెంచ బోక సిద్దయ
కడప నవాబునకుఁ నెల్ల కలుములు గలుగన్
పిడికెడు తడిఁ దీవించెను
పిడిముడి ప్రాణములు గుదుట పడునట్టులు గాన్. 26

వ॥ అంతట బంధు మిత్త్రుల పుర జనులతో గూడి 27

ఉ॥ మంగళ వాద్యముల్ చెలగ మత్త గజేంద్రముపైన సిద్దనా
ముంగల దోడ్పిలో నడచి మోద మెలర్పగ: వందిమాగధుల్
హంగుగ స్తోత్రముల్ సెలుప సంచిత భక్తిని జైనినాదముల్
పింగి ప్రతిధ్వనింప నవనీపతి వేడుక మేగజేసినన్ 28

వ॥ కడప నవాబు తనను పిలిపించుటకుంగల కారణము లన్నింటి
కిట్టుల సిద్దయ సమాధానము లొసంగెను. 29

తే॥ సర్వమానవ హృదయాలఁ సంచరించి
హెచ్చుతగ్గులఁ బెనవాడి యెవడు గాంచు
సర్వజాతులఁ సమముగా శాంతుఁడగుచు
నతడె దేవుండు రాముండు అల్లయతడె. 30

తే॥ ప్రేమరూపుండు అల్లాయె; ప్రేమ యెచట
వెల్లివిరియునో యచ్చోట వెలయు నతడు
ఆత్మవత్సర్వభూతాని యనెడు నుడుల
సార్థకమ్మును జేయ సర్వేశుడగును. 31

తే॥ అల్లయన నెవ్వడో వాడె యాదిమూర్తి;
వాడె బుద్ధుండు; క్రీస్తును; వాడెఖాజీ;
వాడె ధ్యానంబు; జ్ఞానంబు; వాడెముక్తి;
ఆది మధ్యాంత రహితుడై యలరువాడె. 32

తే॥ బైబిలందున; ఖోరాను పన్నులందు;
గీతలో; ఝండవేస్తాలో నీతియొకటె
దైవమన మంచి-రాక్షసత్వమ్మె కీడు
సూక్ష్మమగు సత్యమునుగాంచ మోక్షమబ్బు. 33

ఆ॥ ఏమతస్థుడైన వెలిగింప దివ్వెను
వెలుగుగాక! తానువెలుగననునే?
సునిశితంపుజ్ఞాన సూర్యుండు కలిగిన
మతప్రమేయమేల మానవులకు?

తే॥ మతము మతమంచు మనుజుల మానసముల
మమత విడనాడజేసెడి మతము మతమె?
కష్టజీవులు యొకటియై కలుగుదాని
సమముగా గ్రోలగలుగు సమ్మతమె మతము 35

కం॥ కష్టార్జితమ్ము నెరుగని
దుష్టులకె మతము గితము, దున్నుటొపనియో
నిష్టగ జేయుచుఁ బ్రీతికెడు
శిష్టులకే మతములేక జెలగుదురవనిన్. 36

ద్వి॥ శీలసదాచారి శ్రేష్ఠుడౌ జగతిన్ కులహీనుడైననుగుణమెముఖ్యమ్ము

ఉ॥ అన్నమునీరుగాలియును నాదుకొనంగల జీవకోటులున్
సన్నుతిగన్న సౌఖ్యములుజాలగగల్గిన హిందూదేశమం
దెన్నగ బుట్టినట్టి నరుడెవ్వడునైనను హిందువే సు
మాపన్నుల బ్రోచుదైవమిల బల్కెనె? తుర్కయు హిందువంచిలన్

తే॥ దైవదృష్టిలో నెల్లరు గావదగుదు
రింత కంతకు మతములే హీనపఱచు
నరులఁ గుత్సిత భావాల; నెఱుగువారి
కెల్లమతములు సమములై హితముఁ గూర్చు 29

కం॥ ఏపని జేసిన నీచత
తోపించునొ పాపమదియ; తోరముగాగన్
నేపారు శాంతి సుఖముల
ప్రాపగుచో నదియ పుణ్య పథమౌ యధిపా! 30

తే॥ ఏది దుర్నీతి మఱియేది నీతియన్న?
మనసు నడుగుడు చెప్పునేమనుచు దమకు
నదియ చేయుడు; లేకున్న నధికునడిగి
ధర్మమును నాశ్రయింపుడు మర్మమెఱుగ 31

తే॥ ప్రకృతి యెల్లను బర్కించి పరవశించు
ధన్యజీవుల పుట్టువే ధరణి మిన్న
పసిడికై నిచ్చ బ్రజఁ దోచు పిసినిగొట్టు
వింధ్యజీవుల పుట్టువే నీచమెన్న 32

తే॥ దేశయాత్రలు చేసెడు దిటవులేక
క్రొత్త పుంతల ద్రొక్క తాహత్తులేక

కష్టముల నోర్చు మార్గమ్ము గాంచలేక
దైన్య స్థితినొందు మనుజుండు ధరణిఁ జడత 33

తే॥ శ్లేష్మమున జిక్కుకున్నట్టి చీమభంగి
మాయలో జిక్కి నరుడేమొ మాయమగును
మాయ యననేమి? అమాయ మర్మమేమి?
శక్తిలో మార్పు గలిగించు శక్తిమాయ 34

మంజరి॥ ఆత్మ శాస్త్రమె మిన్న అన్నిశాస్త్రాల
కన్నను ధరణిలో కనుగొందుమేని. 32

కం॥ అని విన్నవింప సభికులు;
మనుజేశుడు; సిద్దులోని మానవతా సం
జనితాఖిల ధర్మమ్ముల
కును సంతస మొందినారు కూరిమి వెలయన్. 36

21. శ్రీవీరబ్రహ్మేంద్రుండు కక్కయ్యకధిదేవతల జూపుట.

కం॥ శ్రీ వీరగురుడు సుఖియై
భావములో నాత్మరూపు పరికింపంగా
శ్రీ వెలయఁ సిద్ధయాఖ్యుడు
పావన గురుచరణములకు బ్రణమిల్లియనెన్ 1

మంజరి

గురువర! విశ్వంపు గుఱుతునే వెఱుగ
కరుణించి తెలుపుమా కారుణ్య జలధి!
సాంఖ్యంబెఱుంగనో సదసద్వివేక!
[illegible] గొలచెడు సరణులే మెఱుగ.

సవినయంబుగ మిమ్ము జాల బ్రార్థింతు
వివరించి తెలుపుమా వేవేగ తండ్రి!
అనవిని గురుఁ డంతఁ గనికరమ్మూని
ప్రణుతింపఁ శిష్యులు పదివేల నుతుల
తనువులో వెలుగొంది తనరారు దివ్య
త్రిసయునాదిగ గల్గు దేవతా తతుల;
నాదచక్రంబుల నధిదేవతలను
వేఱు వేఱుగ జూపి విశదంబు జేసె. 2

మంజరి

ఈ రీతిఁ దెలుపుచో నేతెంచెనటకు
నాత్రోవ కక్కయ్య యను మాదిగతను
"శాస్త్రంపు విన్నచో శూలంపు కొఱత"
భద్రంబు దనకెంచి బయటనేయుండి
గాఢాంధకారమ్ము క్రమ్మియుండంగ
మూఢపు భక్తిచేఁ ముక్తి నొందంగ
"నాద చక్రంబుల నధి దేవతలను
తీఱు తీఱుగ దివ్య తేజంబుతోడ
బ్రహ్మరంధ్రము మొదలు పాదాల వరకు
జిహ్వా మూలంబాచుఁ జెలువారు బొంది"
ననవిని కక్కయ్య యా బ్రహ్మవాక్కు
"వెనుకాడ నేలనో వేగంబ కనక?
తనువులోఁ నధిదేవతలు నుండెనేని?
ఇనుపకత్తికి భార్య నిపుడ గుఱిజేసి
వెఱజాతుగాకంచు వేవేగబోయి
యసువుల కెడబాపి యాలిగర్భంబు
చీరిగాలించెను శీఘ్రంబు తాను
"పేగాకో దేవతల్ ఏవి చక్రాలు?"

వెదకి వెదకి యెంతో వేసారి పోయె
తుద కిదికల్లంచుఁ మదిలోన దలచి
భార్య శవంబుపై పడియేడ్చి లెస్స
ధైర్యంబు కోల్పోక కార్యంబు దలచి
"శ్రీ వీర బ్రహ్మేంద్రు జెన్నారగాంచి"
భావంబులో భక్తి ప్రస్ఫుటంబవ్వ
"షట్చక్రములులేవు భావస్త మేను"
"అధి దేవతలు లేరు యంతయున్ గల్ల"
"భార్యను గోల్పోతి బ్రహ్మగోల్పోతి"
ననవిని గురుదేవు డంతయున్ దెలిసి
చనిపోయి పడియున్న సాధ్వినిన్ డాసి
ఆఱు చక్రంబుల నధి దేవతలను



వేఱు వేఱుగ జూపి విషదంబు జేసి
"పరిపూర్ణులగువారు పరికింపఁ దగును
మొఱకుగా దలపక చెఱచు కార్యంబు
మిడి మిడి జ్ఞానంబు చెడుఫలంబిచ్చు

నొడుదుడుకెఱుగక నూసెత్త రాదు.
ఆఱు చక్రంబుల నధిదేవతలను
పూర్వ శాస్త్రజ్ఞులీ తీరు సంగాంచ(
షట్చక్రముల రీతిఁ జాటియున్నారు
విజ్ఞాన దృష్టితోఁ వివరించి చూడ
శారీర శాస్త్రమ్మె సంపూర్ణ మిదియు
మించి పోలేదింకఁ మంచి చేకూరు"
నంచు మంత్రపు నీరు నామెపైఁజల్లె
నిద్రమేల్కొని నటుల నదరితన్ లేచి
చిద్రూపుఁ గురుమొక్కె శ్రీయమ్మలంద 3

మంజరి

చక్కయ్య గురుకాళ్ళ కన్నీటగడుగ। నాయమ్మ గురునితో ననజొప్పెనిట్లు
"అక్కట పమును బోంట్ల నాశీర్వదింప
నిక్కంపు దయగల్గి చక్క వచ్చితిరి"
ధరణి వశిష్ఠుండు గురుతించి లెన్స
అరిట్టుకొనె నాడె యల యరుంధతిని
అంటంగరానట్టి యధమాధములమె?
కంటగించిరి మమ్ము కడజాతియంచు.
పల్లెతెగల గూర్చి యేహ్యమ్ము లేక
చల్లంగ దయజూచు స్వామి బ్రహ్మాండరి
మిడిమేనతెమాకు మేలు చేకూర్చి
వేద భూమిలోమమ్ము వెలయించుగాత" 4

మంజరి

అవిపల్కి యాయమ్మ హారతుల్ పట్టి
వినయమ్ము వెలుగొంద వేవేలఁ మ్రొక్కె
శ్రీ వీరగురుడంతఁ జెలువారు కరుణఁ
దీవించె "శుభమస్తు దీర్ఘాయు" రంచు

ఆశీస్సులందిన ఆయాచి మగలు
శిష్టతో బ్రహ్మేంద్రుఁ నిచ్చ బూజించి
సచ్ఛీలురై మని చాలకాలంబు
బ్రహ్మైక్యమును పొందు పడసిరి ముక్తి 5

22. శ్రీవీరబ్రహ్మేంద్రుడు కరగుచున్న లోహమును ద్రాగుట

కం॥ కుందేళులలసె; మామిడి
పిందెలకై రాళ్ళురువ్వి పిల్లలు నీటన్
పందెములు వేసి యీదిరి
మ్రిందెన్ దృటిఁ జీమగుములు మహిఁ వేసవిలో. 1

కం॥ సుడిగాలివీచె; పడె; చి
త్తడి నేలలు బీటవారె; దాహము పెరిగెన్
వడదెబ్బ తగిలె; ముంజలు
కుడిచిరి ప్రజ; కల్లు చల్ల కుండలు వెలసెన్. 2

వ॥ శ్రీ వీరబ్రహ్మేంద్రుండు 3

కం॥ నిగమార్థ మిప్పి చెప్పుచు
బ్రగతికి; శిష్యాళితాను బయనంబగుచున్
నగరములు బల్లెవనములు
మిగులం దగదిరిగి దిగువమెట్లకు జనగా 4

వ॥ వీదిలో నొకవిశ్వ బ్రాహ్మణుని పంచలో వర్తకుడొకండాభ
రణమ్ముల జేయించుటకై కూరు చుండి మాటిమాటికి 5

తే॥ త్రాసు దండెను నటునిటు దాచుదూచు;
కల్లెలన్ ద్రిప్పు గుంజల జిట్ల గొట్టు;

కసుగుమూసల గారుతో జెఱుగ బొడుచు
వన్నెరాతిపై మాటికి వన్నెజూచు. 6

ప॥ అవర్తకుండు

తే॥ వేయికన్నుల నగసాలిఁ వేచియుండె
పనులు నెరవేర తనచేత బడుటకొఱకు
అకట! లఘుశంఖకైనను నతనివిడువ
కుండె వర్తకుడాకలి మండుచున్న 8

తే॥ మిట్టమధ్యాహ్నమాయెను; మింట నినుడు
మండ్రి నిప్పులు చెఱుగంగ సొగ్గలెస్స;
గొంతుటెండెను దావులు చెంతలేమిఁ
విరసుడు శిష్యవర్గమ్ము విశ్వకర్మఁ 9

ప॥ గనుంగొని 10

కం॥ "అయ్యా! కడివెడు నీరము
లియ్యంగలవేని శిష్యులిందరు నీకున్
వెయ్యేళ్ల బ్రతుక దీవెన
లియ్యంగలవార"లనిన హెచ్చినభక్తిన్ 11

ప॥ ఆవిశ్వబ్రాహ్మణుండు వారియెడలఁ గౌరవాదరములు గలవాడై
త్రాగుటకు జలము దెచ్చి యిచ్చుటకై 12

తే॥ ఇంటిలోనికి జననెంచ గంటగించె
చేయుచున్నట్టిపనిపూర్తి చేయుకొఱకు
వర్తకుండపు-గురుడనె వర్తకునకు
"కులముతోనేమి? నీవైన జలము లిమ్ము 13

కం॥ బారెడుగడ్డము మీసలు | జోరుగ బలెబెంచినావు జోగుల భంగిన్
చేరెడి నీకినడ లెదు | వీరా! యొకగురువులందు వెరవక మదిలో 14

తే॥ గురుని మహిమమ్ము తెలుగని నరుడుకాన
కాసులెల్లను కజిగించు మూసజూపి
"దివ్య శక్తులుకలవేని దీనినిపుడె
త్రావుడ" ని పల్కె హేళన తాండవింప

వ॥ శ్రీ వీరగురుండందుల కిసుమంతయు వర్తకుని గోపింపక
చిరునవ్వు నవ్వుచు ప్రశాంత వదనుండై యాతనితో 16

కం॥ పీసెడు బంగారంబిది
కాసంతయు గాదు; మమ్ము గావనకింకన్
వేసాలుకావు కనుమని
గోసాయీభంగి మేల్మిం గుటగుట త్రాగెన్ 17

వ॥ అంతటితో తనదాహము తీరకుండుటంజేసి శ్రీవీరగురుండు
యింక నేదేని కఱుగుచున్న లోహము కలదేని త్రాగుట కిప్పింపు
మని యావర్తకునితో పలికిన శ్రీవీరబ్రహ్మేంద్రుని శక్తి
సామర్థ్యంబులు కనులార గాంచిన అవర్తకుండు 18

తే॥ "జీవితంబెల్ల మోసాలజేసి ప్రజల
దోసి తెచ్చిన బంగారు మూసనెల్ల
ద్రావినాడవు – పాపాళి ద్రావియటులె
మోక్షమిమ్మని తలనేల మోదుకొనియె 19

"నిష్కాములమైనమాకు" నీ స్వర్ణంబేలయని యతనిబంగారం
బతని కి మూసలో నుమిచినింపి 20

సీ॥
జనవ్వు నవ్వి గురుడతి

పరిపూర్ణంబైన మోక్షప్రాభవ మెల్లన్
గురుతెలియగ జెప్పె; నాతడు
గురువరు బూజించి యెల్లకూర్మలు గూర్చెన్ 21

వ॥ శ్రీ వీరగురుండచ్చోటు వీడి పుత్రమిత్ర కళత్ర శిష్యాదులతో 22

కం॥ నల్లమల కొండ సందిట
నెల్లప్పుడు నుబికి పాఱు యేటన్ బండే
తెల్ల నియాకు లరంటులు
నల్లములో హాయి కూర్చి యూఱట గొలుపన్ 23

వ॥ మహానందికింజని యట శివలింగంబుసందుద్గమించి
నందీశ్వరునోట నిర్గమించు చల్లని యూటనీట జలకమ్ములాడి
మహానందీశ్వరు ప్రార్థించెను 24

23 శ్రీ వీరబ్రహ్మేంద్రుండు భూతపు పీచమడచుట

వ॥ శ్రీ వీరబ్రహ్మేంద్రుండొకమారు తీర్థాటనమ్మొనరింపుచు
జినయోబు లేశుని సందర్శించి యచటి కొలనుగట్టునగల
పెనుమఱ్ఱినీడలో విశ్రాంతికై విడిసిన శిష్యులెల్లరు 1

కం॥ జలకాలాడిరి నీటను
వలువలు జాడించుకొనిరి; వంటలు వార్పుల్
బిలబిల త్రుటిలో గూర్చిరి
మలమల మాడంగ వారు మఱ్ఱాకులకై 2

తే॥ శిష్యుడొకరుండు చెట్టెక్కి శీఘ్రగతిని
ఆకులను గోయ నటనుండి యవనిగూలి

మూర్ఛనొందెను; అటులనే మూర్ఛనొంది
కొందరెక్కిన శిష్యులున్నెడి. కతమో? 3

వ॥ అప్పుడు శ్రీ వీరగురుండు కొలనిలో సంధ్యానుష్ఠానములు
ముగించుకొని యీవలికి వచ్చుచుండగా 4

కం॥ సిద్ధయ్య వెడలి గురునకు
సిద్ధపు భయభక్తితోడ నిఖిలము దెలిపెన్
శ్రీసిద్ధాశువు దయగల్గు శ్రీ
సిద్ధుండగు గురుడు వినుచు జేరెన్నటకున్ 5

వ॥ మూలకారణంబునెల్లం దన దివ్యదృష్టితో నెరింగినవాడై 6

కం॥ గురునామము జపించుచు
స్థిరమగు సద్భక్తిలేమిఁ జేడిరి శిష్యుల్
మెలిపింపగ బెనుభూతము
గురుతింపవా? మట్టిపైన గూర్చున్నదిపో 7

కం॥ గురుదండము గొని దానిని
ధరణిని ఒడదోర్యియుమన్న తత్క్షణముటులే
వెరపింపగ; గురువరు శ్రీ
చరణమ్ముల పైన వ్రాలి చక్కని స్త్రీయై 8



కం॥ ఒయ్యారము లొలకబోసె
సయ్యారె: పళ్లు కళ్లు ఆనను ముఖమున్
వెయ్యేళలు శ్రమియించెనొ
చెయ్యగ ఆ బ్రహ్మ దాని చెలువేమందున్ 9

కం॥ ఆ నడలు; తొడలు; నడుమును
వేనలి త్రై భంగి చెలువు; వీనులు; గళమున్
మీన విలోచన యుగమును
ధ్యానమతుల గతుల మూర్ఛ దగినటు లుండెన్ 10

వ॥ అది తన హావభావములచే శిష్యుల నందర సమ్మోహితుల జేసి మూర్ఛ నొందించెను శ్రీ వీరగురుండు దానియొక్క వెధవ చేష్టలను గమనించి దుశ్చేష్టయిడుగుమని గద్దించి 11

కం॥ ఇకనుండి దారి జను జన
నికరంబుల తెలుపు జనకు నీవయ్యారాల్
ప్రకటింపకు; హృదయమ్ముల
వికటింపగ జేయబోకు వెంగలి మతివై 12

వ॥ దేశాటనము జేయుచు యిచటి కరుదెంచు నా పాత్రియగు 13

ఆ॥ ఈః శ్వరాంబు కోర్కలిచెదు నందాక
కొండ చిలువ పగది నుండు మిచట
నంచు గురుడు పలికి యందర శిష్యుల
మూర్ఛదేల్చి సుఖము గూర్చి లెస్స 14

వ॥ అటనుండివారు దారిజనచోః నొక పల్లెపడుచు 15

కం॥ చెడదిను పక్షుల దోలగ
వడిసేలను జేతబట్టి వడివడి ద్రిప్పన్

క॥ గ్రుడ్డి నరులు కనగలిగిరి;
ఎడ్డెలు మాటాడజొచ్చిరిలగొడ్డాండ్రున్
బిడ్డలగని తరియించిరి;
దొడ్డ పెడద మహామ్మారి తొలగెను ప్రజకున్ 19

వ॥ ఇట్టితరి శ్రీ వీర బ్రహ్మేంద్రుండు స్వపర భేదంబులు లేని విశ్వకుటుంబీకుని వలె సభికుల మనోనేత్రంబులకు గోచరించెను

25 చోరులు సన్మార్గులగుట

యాత్రలొనరింపుచు 1

తే॥ ఎల్లరును జేరి కల్లాడపల్లిలోని
వీరభద్రునిగుడికి; శ్రీ వీరగురుడు
శిష్యసంఘమ్ముతోగూడి చేసె బూజ
తుంగభద్రను నీరాడి తుష్టితోడ, 2

వ॥ వారలానాడట నివసించి 3

ఆ॥ రోటబోటుపాట; మోటదోలెడుకీచు;
కోడికూత, లింకదూడలఱపు
చల్లచిలుకుమోత పిల్లలచదువులు
వేకువందు చెవుల సోకుచుండ 4

కం॥ అటనుండి యడవి జనుచో
పటురౌద్రము తోడ బడిరి బాపురె! దొంగల్
ఇటునటు చెల్లాచెదరై
యెట నెటకో పారిపోయి రెంతయు శిష్యుల్ 5

కం॥ నిద్దపు భక్తి ప్రపత్తుల!

సిద్దయ గురుకడనెయుండె; సిరిసంపదకై
గద్దరి దొంగలు గురువరు
వద్దకుజనియెత్తినారు వాఁడిన్ చూపుల్ 6

వ॥ శ్రీవీరగురుండిసుమంతయుంజలింపక మందహాసుడై నిలువం
బడియుండగా దొంగలా మహనీయుని మహిమోపేతములును;
మోక్షదాయకములును; కరుణాపూరితములునునైన చల్లని
చూపులను జూచినంత వారల 6

కం॥ ఎత్తిన కత్తులు యీటెలు
ఎత్తినయటులుండ కదలకెంతయు శిలలై
మొత్తుకొనరాక నోళులు
తత్తర పడినారు కాళ్ల తడబడుచుండన్ 7

తే॥ పారిపోయిన శిష్యులు దూరమందె
నిలిచిచూచిరి గురుసిద్దు; కలగుపడిన
దొంగవారల; మహిమలెన్నంగలేక
పారిపోయిరి తొలుతను ప్రాణభీతి 8

కం॥ తెరవుమని నోరు భీజాక్షరములు లిఖియించె గురుడు కరుణన్
ప్రేలన్। పరిణామమొదవె; దొంగల। కరచరణాల్ చల్లపడియె
కత్తులు జారెన్ 9

తే॥ గురునిపాదాలపై తమ శిరములుంచి
దొంగతనమునకికముందు దూగమంచు
గష్టములజేసి బ్రతుకుము గాంతుమంచు
దప్పుమన్నింపుడంచును దల్లడిల్లిరి 10

వ॥ వారలకు 11

తే॥ జ్ఞాననేత్రము దెరిపింపబూని గురుడు
హితముబోధించె నెదల సమ్మతముగలుగ
శిష్యులై గురుసేవలజేసినారు
మంచికై రోజులెన్న శ్రమించినారు 12

తే॥ మహిమచేతను తనయొక్క మంచినుడులఁ
దొంగవారిని సర్వమ్ముఁ లొంగ గొనియె
నుత్తములజేసె గురుడు సంపత్తికొఱకు
బాటుబడుకర్షకులుగాగ రాటుదేల్చె 13

వ॥ వారలు కష్టించి సేద్యమొనరింపగా 14

కం॥ ఒంపులు మిట్టలు పండెను;
పెంపుడు జంతువులు యీని పెంపయ్యెను; సా
ధింపబడె చదువు, తామర
తంపరలై మనిరి తల్లిదండ్రులు సుతులున్ 15

26 ముత్యాలమ్మ కన్యరూపమున ఆతిధ్యముంగొనుట

ఒక్కమారు కందిమల్లయపల్లిలో 1

ఆమ్మతలికర్మ్మె నూరెల్ల నలమటించి
గుమ్మముల నీటికడవలఁ గ్రుమ్మరించి
యొక్కపొద్దుండి ముత్యాలికొనరభక్తిఁ
బోనములబెట్టి పూజింప బూనినారు. 2

కం॥ సత్యాలుగలుగుమాయమ!
ముత్యాలీ! పిల్లజెల్ల ముదమేపారన్

బత్యాలు కోళ్ళ దున్నలు
నిత్యమునీకిత్తుమమ్మ నిజముగ తల్లీ ! 3

వ॥ అని గ్రామదేవతయైన ముత్యాలమ్మకు మొక్కెదరి గ్రామ మందమ్మ తల్లి వ్యాపించుట; ప్రజలు ముత్యాలమ్మయెడల భయభక్తులతో నమ్మకముంగలిగియుండుటగాంచి తన సంతతి కెట్టి యాపదరాకుండుటకై గోవిందమాంబ శ్రీవీరబ్రహ్మేం ద్రునితో "మనముకూడా ముత్యాలమ్మకు బోనమును కొని పోవుదమా? " యని పలికిన 4

తే॥ వీరగురుడంతవినె కాంతవినివదంత
వింతవింతగ వివరింప "నింతలంత
ప్రజలు విజ్ఞానమావంత బడయకెంత
మూఢభక్తి విం మ్రొగ్గెడు మురికి నింత" 5

వ॥ అనితలపోసి భార్యనేల చిన్నబుచ్చవలయుననియెంచి గోవింద మాంబతో దనకట్టి భయము వలదని "ముత్యాలు 6

కం॥ తనుదానవచ్చి ముందర
మనయింటంగుడిచి రవిక మడుపులు చీరల్
తనియగ గొను; మనమేటికి
జనుటయటకు బిబుత్సదాని జనుదేరంగన్" 7

వ॥ అనిపలికి వలయు భోజ్యంబులు చీరెలు సారెలు సమకూర్ప నియమించి గ్రామపెద్దచే గ్రామపారిశద్యమునకై చాటింపం జేసిన 8

కం॥ పిలచునట వీరబ్రహ్మము
పలుకక ముత్యావచ్చి భక్తులబోనాల్

తలపగ బహువింతయంచు దలచిరిలోకుల్ 9

వ॥ ఆత్తరుణంబున గ్రామంబునం దింటింటను 10

కం॥ సున్నాలువేసియలుకుచు
కన్నాలనుబూడ్చి ముఱుగు కాల్వలు; గుంటల్
తిన్నంగ ద్రవ్వి; వలువలు
వెన్నెలవలె నుదికికొనిరి వేడ్కన్ జనముల్ 11

తే॥ "గ్రామదేవత తనుదాన కన్యరూపు
దాల్చివచ్చెడు; బోనమ్ము దాల్చిమెక్కి
మూలఁల్పమ్ములోఁజేరి మోదమందు
అమ్మతలి గ్రమ్మకుండ బ్రహ్మనజెట్టు" 13

వ॥ అనుమాటలానోట నానోటబడి కడకు కర్నూలు నవాబు చెవినిం
బడగా నాతండావింతనరయంగోరి పరివారముతో శ్రీ వీర
బ్రహ్మేంద్రుని దర్శనమొనరంచుకొని నాశీస్సులంది ఉత్సవ
మును తిలకించెను. కందిమల్లయపల్లిలో నాటి శుభసమయం
బున ప్రజలింటింటను 14

తే॥ వాచ్చివంటలు బోనాలు కూర్చిలెస్స
పేర్మిముత్యాల తోరణాలోర్మిగూర్చి
వేయిరంద్రాలకడవలవేడ్కఁ బూన్చి
అందు బ్రమిదల వెలిగించి రతులభక్తి 15

వ॥ సాయంసమయమ్మున

కం॥ మంగళరవములు మ్రోగి
చెలంగెను దశదిశల నేలయంతట పైరుల్
సింగారమొలకబోసెను

వ॥ నలుదిక్కులందు నెమ్మదిగా చీకటులలముకొనెను. స్త్రీల తలల
పైనున్న బోనపు కడవలయొక్క సహస్రాక్షములనుండి
దీపపు కాంతులు ప్రసరింపసాగెను. చూచువారలకా యద్భుత
విన్యాసము మనోహరముగాయుండెను. 18

ఉ॥ బారులు బారులై కడవబంతులు కన్నుల పండువౌచు సం
చారము చేయసాగినవి చందన చర్చిత దీపమాలలన్
లేవ మనుష్యులింక నవెలేచెడు వచ్చెడు పోయినిల్చెడున్
జేరెడు వేచినట్లు గుడిచెంతను వింతగగాంతివంతమై 19

వ॥ శ్రీ వీరబ్రహ్మేంద్రుండంతట గుడిముందరకరిగి యెల్లరు
కనుచుండగా 20

తే॥ రమ్ము ముత్యాలి! గోవిందయమ్మ నీకు
బోనమునుబెట్టు; పూజియించి పూసికొనుము
పసుపుకుంకుమ; ఉడుపులు వేసికొనుము
అంచునెలుగెత్తి పిలువనా యమ్మవచ్చె 21

తే॥ గౌడపేరును ధరియించి కనులకాట్క
నిగ్గులీనంగ జిలునవ్వు మొగ్గవిడమ
కాళ్ళ గజ్జెలు ఘలుఘల్లు ఘల్లుమనగ
వచ్చెబ్రజలెల్ల వీక్షింప వనరుహాక్షి 22

వ॥ ఆముత్యాలి శ్రీ వీరగురునింట 23

కం॥ అన్నంబు గుడిచి లెస్సగ
సన్నని వలువలను దాల్చి సంతృప్తంబై
"యెన్నండు యేమియవసర
మున్నన్నెరవేర్తునంచు నొత చులకెన్

కం॥ అయ్యా! కాలజ్ఞానబ్రహ్మయ్యా!
మా కెన్నినాళ్ళ మన్ననలబ్బున్
వెయ్యేళ్లా లక్షేళ్లా!
చయ్యన వివరింపు తండ్రి సంశయముడుగన్ 25

వ॥ అని ముత్యాలి యడిగిన అంమలకు శ్రీవీరగురుండు నీకా
సంశయంబేల కలిగె? నని ప్రశ్నించిన 26

కం॥ పీరేశలింగ సంఘో
ద్ధారకుడొకడుదయమంది ధరమాకికచే
కూరనియట్టుల గొఱియల
నేరుపుతో మాన్పునంట నిజమాతండ్రీ! 27

వ॥ అనియడిగిన శ్రీవీరగురుండందులకు 28

కం॥ విజ్ఞానురాల్ల కున్న
న్నజ్ఞానులు మిమ్ము విడువరారాధనలో
సుజ్ఞానిభర్త వలదన
అజ్ఞానపుభార్య నిత్యమర్పించునుబో 29

వ॥ కావున నీకు కోళ్ళు, గొఱ్ఱెలు, దున్నలు మఱియు మ్రొక్కు-
బడులు లభింపవను భయమువలదని చెప్పనందులకా ముత్యాలి
తనకు పూజలు జరుగనున్నందులకు సంతసించి యికముందు
భూలోకము యందు

కం॥ అమ్మతల్లి యణగి ప్రజలిక
నిమ్మకు నీరెత్తినట్లు నిత్యము సుఖులై
కమ్మంగగుడుచుచుందురు
నమ్మండవి గుడికిజేరె నరులుకనంగన్ 31

వ॥ అవింతనుకవి 32

తే॥ వీరగురుమ్రొక్కి-రెల్లరు విస్మయముసన
అంతకర్నూల్ నవాబును వింతగాంచె
బోనములుబెట్టి ముత్యాలి బూనికొలిచి
యిండ్ల కేగిరి ప్రజ కడగండ్లుబాయ

27. మఠములో దూరిన దొంగలకు కనులు కానరాకపోవుట

తే॥ కందిమల్లయపల్లికి వందవేలు
లక్షసంఖ్యలో భక్తులు రమణవచ్చి
యాశ్రమంబును నిర్మించి రంతకలసి
మఠములో జ్ఞాన చర్చలు మానరెపుడు

కం॥ చిలుకలు నెమళ్లు, పావుర
ములు, కుందేళులును. లేళ్లు మోదంబలరన్
కలరవముతోడ నాశ్రమ
స్థలముల దిరుగాడు శిష్యసంతతి నడుమన్

తే॥ దేవతార్చన పీఠమ్ము దీప్తిజెందె
దివ్యమంగళ రుచులతోఁ దినదినమ్ము
వెండి బంగారు వజ్రాలు వెల్లివిరిసె
విగ్రహమ్ముల జాత్రల వివిధ గతుల

వ॥ చూడవచ్చిన భక్తులలో కొందరికి

తే॥ మఠపు సంపత్తిగనినంతఁ మనసుమారె
సద్దుమణిగిన దొంగలై యద్దరేయి
లోనజొచ్చిరి, మూర్తులపైన జేయి
వేయునంతనే కనుచూపు మాయమయ్యె

అ॥ కనుల చూపులేక కన్నమ్ముఁ గనరాక
పుణికి పుణికి గుండెలొణికివార
లొకనొకరు జేతులూతగా గొనితెస్న
తెల్ల వాపవరకు దల్లడిలిరి

వ॥ శ్రీవీరగురుండు దయమునసే మరపు 7

తే॥ తాళమునుదీయ దొంగలు కాళ్ల బడిరి
చూపుఁ నోరును వొయి వారేపు జెడిరి
తప్పులెల్లను మన్నింప దల్లడిలిరి
వీరబ్రహ్మేంద్రుండభయమ్ము వేడ్కనొసగె

వ॥ అంతనా దొంగలకు 9

కం॥ కన్నులు కనుపించె, దొసగు
మన్నింపననోరు వచ్చె, మహనీయగురున్
సన్నుతిజేసిరి యిటుపై
కన్నాలను వేయమనిరి కలిగెను మార్పుల్ 10

కం॥ కార్మిక కర్షక వృత్తుల
నోర్మిన్ సాధించివారు ఉచితపు రీతిన్
ధర్మార్థకామమోక్షపు
మర్మమ్ముల నెఱిగినారు మహితాత్మునిచే 11

తే॥ కులమతమ్ములు బోధచే గూలిపోయె
వెంగలులు జ్ఞాన భిక్షచేఁ విజ్ఞులైరి
దొంగవారలు కరుణచేఁ లొంగినారు
వీరగురుచేత భూతాలు పారిపోయె

వ॥ సమాజములో పౌరుషము, జాగృతి, యదార్థత యెల్లప

వ్యాప్తి చెందెను. ఆత్మలుత్ఫుల్లములయ్యెను 13

28. అహంకారపూరితులైన బ్రాహ్మణ యువకులకు జ్ఞాననేత్రముల దెరపించుట

దేశాటనమ్మొనరింపుచొకమారు 1

తే॥ బిరుదుగద్దాళి చామరాల్ మురువు గుల్క
వందిమాగధరావముల్ విందొనర్ప
సుతులు శిష్యులు పరివార తతుల గూడి
పుష్పగిరి యగ్రహారమ్ము బోయెఁ గురుడు 2

వ॥ ఆ గ్రామవీధులలో

సీ॥ చెప్పులు తొండాలు చెకిముకి సంచుల
నొకయిరుందతి తమ్ములొక్క ప్రక్క
తట్టలు. తాటాకుబుట్టల చాపల
నొక్కనగనివాసులొక్కచక్కి
గురుగులు ముంతలు గుండుబానలు చట్లు
నొక్కభాండాగారులొక్కచోట
చీరెలు, సారెలు, తీరైన దుప్పట్లు
నొక వస్త్రకారకులొక్కదిక్కు

గీ॥ మనుమయ త్వష్ట శిల్పి విశ్వజ్ఞ ప్రముఖ
విశ్వకర్మలునొక ఛాయవెలసి మ్రొక్కఁ
శ్రీలవిలసిల్ల వారినాశీర్వదించి
ముందునకు సాగుచుండ గాడెందమలరి 4

వ॥ మున్ను శ్రీవీరబ్రహ్మేంద్రుని వలనకుష్ఠురోగమునుండి విముక్తిని
బొంది సంతతిని గాంచి తామర తంపరై వెలింగిన త్రి

పుష్పగిర్యగ్రహార బ్రాహ్మణుడు శ్రీవీరబ్రహ్మేంద్రునిరాక
నెఱింగినవాడై ఎదురేగి స్వాగతమ్మిడి దండప్రమాణమ్ముల
బూజించి తోడ్కొనిపోయి యాతిథేయ సత్కారమ్ములొసంగి
వేనోళ్ళ బ్రశంసించుచు వినయపూర్వకముగా వీడ్కొలిపెను
శ్రీవీరబ్రహ్మేంద్రుండు గ్రామవీధులలో బయనించు చుండగా
కొందరు శిష్యులు ముందర నడచుచు 5

తే॥ వేదముల సారమొక్కండు విప్పిచెప్ప
నుపనిషత్తుల యర్థంబు నొకడుజెప్పె
భారతార్థంబు నొక్కండు బయలుపరుపc
గీతఆంతర్య మొక్కండు ఖ్యాతినుడివె 6

తే॥ ఈకులం బాకులంబని యెన్నబోక
సకలకులముల శిష్యులు సంతసమున
నొసట భూతిని, మెడలోన నసమనేత్రు
అక్షమాలను ధరియించి యలరుచుండ 7

కం॥ పురవిప్రులు సిద్ధునిగని
యురిమిటి "దూదేకులోడ! ఉత్తమ విప్రుల్
పరిహాసమాడ రీతిగ
సరియగువేషమువేయ సాహెబువయ్యెన్" 8

తే॥ "వేదమంత్రాలు చదువంగ విప్రుడొకడె
యర్హుడయ్యెడుc శూద్రునర్హుడగును
వినగ; చదువంగ వ్రాయంగ; వినుడోయి
సీసమునువోయరే మున్ను శిక్షమరత్తో?" 9

తే॥ "వేదరహస్యమెల్లను వెలికిదీసి
సకలఛాండాలురకు గూడ జాటిచెప్పి

విప్రహాస్యమ్ము జేసెడు వీరబ్రహ్మ"
"నోరుమూయింపకున్న నాబోరుసున్న" 10

వ॥ అని తలంచిరేగాని అయ్యో! తమవాడగు చతుర్ముఖ బ్రహ్మోద్భవునొక్కని పంచముఖ బ్రహ్మోద్భవుడగు శ్రీవీరబ్రహ్మేంద్రుండు కుష్ఠురోగమునుండి కాపాడెనేయనితలంపరైరి ఎటులైన వారా గురుదేవుని పరువు ప్రతిష్ఠలను పటాపంచలు చేయవలయు

కం॥ అనితలచి విప్రులెల్లరు 11
మనములగలపలికి కొనుచు మహాత్మకునే
జెనకిరి 'సుంతయు నిజమును
కనులనుకొనంగగలరె కల్మషహృదయుల్" 12

తే॥ "వందయేండ్లకులోపె యీబొందిమనుట
అధికముండదు ఆపైన యలరునెవడు?
మిత్రులట్టుల బ్రిదుకక శత్రులగుదు
రేలకో మందమతులు యీనేలలోన" 13

వ॥ శ్రీవీరబ్రహ్మేంద్రుండు వారి యాంతర్యమెఱింగినవాడై 14

ఆ॥ జన్మచేత శూద్రజాతియే ప్రతివాడు
జ్ఞాననేత్రమబ్బ జ్ఞానియగును
బ్రహ్మజ్ఞానమున్న బ్రాహ్మణుండగుధర
వేదవిద్య నేర్వవిప్రుడగును 15

ఆ॥ వ్రాసిపెట్టినాడె వసుధలో నొసటిపై
బ్రాహ్మణుడటంచు బ్రహ్మమొదట?
వృత్తితోడబుట్టె విపరీత బుద్ధులు
స్వార్థపరులు వాని సాకినారు 16

ఆ॥ శూద్రులందు బ్రహ్మశూద్రులు పొడమరో?

బ్రాహ్మలందు శూద్రప్రజలులేరా?
నీచులిందుగలరు రాచబుద్ధులవారు
రాచవారలందు నీచులుండ్రు 17

తే॥ మాలదద్వి బుట్టె బ్రాహ్మణ మందిరమున
బ్రాహ్మణుడు బుట్టె ఛండాల పాకలోన
కాకి కలహంస గ్రుడ్లను కలిపి పొదిగె
సంఘమునుకోడి కులముల సంగతేలొ 18

కం॥ అజ్ఞానమె శూద్రత్వము
సుజ్ఞానమె బ్రహ్మమండ్రు సుజనులు ధాత్రిన్
విజ్ఞతగల నరుడెవ్వడు
ప్రజలకై మోసపొక బడసెడు ముక్తిన్ 19

తే॥ పాపములజేసెనేని చో బ్రాహ్మణుండు
శూద్రనరుకంట నీచమ్ము చూడ జగతి
సత్యవాక్కులు గలుగు ఛండాలుడైన
విప్రనరుకంటె నెక్కుడు విశ్వమందు 20

వ॥ అని వారల నుద్దేశించు శ్రీ వీరగురుండు పలుకగా జ్ఞానసమృద్ధిగల వృద్ధబ్రాహ్మణులు శ్రీ గురుదేవుని శక్తి సామర్థ్యమ్ము లెఱింగినవారై నమస్కరించి యటనుండి వెడలిపోయిరి. కాని యజ్ఞానాంధకారములో మునింగి కొట్టుమిట్టాడు బ్రాహ్మణ యువకులకు మాత్రము కనువిప్పుగలుగుదయ్యెను. ఆవిప్ర యువకులారాటమొనరింపుచు శ్రీవీరబ్రహ్మేంద్రుని గేలిసేయుచు నాతనిపై రాళ్ల వర్షము కురుపింపందొడంగిరి. ఆ శిలలన్నియు శ్రీ వీరబ్రహ్మేంద్రుని మహిమచే బుష్ప వృష్టిగా మారెను. ఆనాటి నుండి యా గ్రామము పుష్పగిరక్ష గ్రహారమను సార్థక నామ మేర్పడెను. ప్రేక్షకులా మహిమను గని

శ్రీవీరబ్రహ్మేంద్రుని బొగడుచు నేలిక్షే మోకరిల్లేరి. అది చూచిన
యా బ్రాహ్మణయువకులు పెద్దలు వలదన్నను వినకొల్లక
శ్రీ వీరబ్రహ్మేంద్రుని శక్తిసామర్థ్యముల బరీక్షింపందలచి
రేమోయన నాతనికి పరిపరివిధముల బాధించుచు దారిసాగి
పోనివ్వక నాటంక పరుపగా శ్రీవీరగురుండప్పుడు 21

కం॥ అగ్నిష్టోమాల్ చదివితె
భగ్నంబై బ్రాహ్మలిండ్లు భగభగమండెన్
దిగ్నాగులంత విప్రులు
భగ్నంబగు తెలువుదలచి భయకంపితులై 22

వ* శ్రీవీరబ్రంహ్మేంద్రుని కడకేగి యువకుల యజ్ఞానమును మన్నించి
రక్షింపుడు రక్షింపుడని మొరలిడినయంత నా వీరగురుడు 22

కం* వారణమంత్రాల్ చదివెన్
ఘోరంబగు మంటలెల్ల గుప్పున చాలెన్
ఏరీతినుండె బూర్వం
బారీతిని గృహములెల్ల నల్లరారె ద్రుటిన్ 24

వ* శ్రీవీరబ్రహ్మేంద్రుని యొక్క 25

కం* చల్లని కనుబాధ్యకులల
నల్లములు చలవడియె నూరట కలిగెన్
కల్లోలమణిగ విప్రుల
కల్లనొ పినాశనములోన నింపె సలారెన్ 26

వ* అంతట వారలు 27



కం॥ తప్పులు క్షమియింపుడంచు
కప్పిరి చీనాంబరముల; కరిఘటములపై
దిప్పిరి; దుందుభిరవళుల
గుప్పించిరి పుష్పవృష్టి గురుమార్గముపై 28

కం॥ భోజనములు ముగియుపిదప
పూజించిరి వీరబహ్మ బుష్కలముగ నీ
రాజనమొసగుచు;నాపై
తేజోమయుడైన గురుడు తెలిపెన్ నిటులన్ 29

తే॥ వేదమంత్రాలపై గురి ఏరుగు జగతి
కర్మకాండలు యడుగంటి మర్మముడుగు
విప్రవృత్తులు యేటేట క్షిప్రమగుచు
బ్రాహ్మణుండన్య వృత్తికై ప్రాకులాడు 30

తే॥ ఛాందసపు వేదముల విప్రసంఘమెల్ల
విడచునెంచుక వేర్వేరు వృత్తులవని
వివిధకులముల వారలు వేదములను
చదువుకొందురు శాస్త్రార్థ చర్చకొరకు

తే॥ మధువుమాంసమ్ము గోరెడు మనుజులేమొ
మాను కొందురు; తినలెన్న మరిగి కొండ్రు
మధువుమాంసమ్ము ముట్టని మనుజులింక.
అన్యమతములు లెస్సలై యలము దిశలు. 32

తే॥ సగలపై మోహమావంత మిగులకుండు.
కట్టుబట్టపై మోజులుట్టిపడును.
అన్నరసముల ప్రాబల్యమెన్నగును.
పిప్పిదిన్నటి నరులెల్లఁ బొప్పుచుంద్రు. 33

మ:జరి॥ బంగారుపై మోజు వెంగలుల్ జూప
ఖంగను యుక్తేమొ కలియుగంబేలు
సౌరశక్తికి నడచు శకటాలువచ్చి
ఆకాశ హర్మ్యములో కాలఁవెలయు
వావులు వరుసలు వసుధపై దొలగఁ
గోవులు మహిషముల్ కూడి దోగాడు
వృక్షాలు జంతువుల్ పక్షులేయేమి
లక్ష సంకరములు రహిమీరగలుగు. 34

ఆ॥ ఆస్తి జూచి గొప్పయధికారమటుజూచి
వన్నెచినెంలింక నెన్నబోక
ద్రవిడ ఆర్యతెగలు దవిలి ఐయ్యంబందు
తెలుగుసంస్కృతములు కలసిపోవు 35

తే॥ ఎల్లకులములు యేకమై వెల్లివిరియు
శాస్త్రజ్ఞానమ్ము గలయట్టి సకల జనులు
సుఖముగొందెద; రాపైని సుఖముమొత్తు
దేశకాలమ్ము లెఱుగని దేజతతికి 36

కం॥ చెప్పగలేదన బోకుడి
తప్పదు శ్రీగురునివాక్కు; తప్పిననెవరేన్
జప్పుమని క్రుంగుశక్తులు
రొప్పకయే జప్పరించి రూడిగ ధాత్రిన్ 37

ఆ॥ మొప్పెతనమువలన మోసంబు కలుగును
గొప్పతనమువలన గోసుమిరు
నిప్పుడప్పుడనక నెప్పుడో యేవేళ్కా
మృత్యువలము జ్ఞాని మేలుకొనును 38

వ॥ శ్రీవీరగురుండు జాతిగాని: కులముగాని; బలమును చేకూర్పం జాలవని విద్య సచ్ఛీలములే మనుజులకు బలంబొసంగునని అందరకు సమతా ధర్మమును బోధించి బేధమనునది లేకుండ సకలమానవ సౌభ్రాతృత్వం బనువర్తింప జేయుచు సంఘమందున్న మూఢాచారముల నైడికలుపు మొక్కల దొలగింప ప్రయత్నించెను. 39

కం॥ జయ జయ శ్రీవీరబ్రహ్మ
జయ భోగవసంతరాయ జయ జయయనుచున్
జయ శబ్దము నినదింపగ
జయ వెట్టిరి బ్రాహ్మలెల్ల సద్గురు పేరన్ 40

29 నంద్యాల విశ్వబ్రాహ్మణ యువకుల గర్వమడంగునట్టుల జ్ఞానోపదేశమొనరించుట

కం॥ సంధ్యారుణకాంతులతో సంధ్యావందనమొనర్చి సచ్ఛిష్యులతో నంద్యాలజేరె బ్రిజలావంద్యున్ శ్రీగురుని మొక్కిపడ సిరిము

వ॥ కాని యానాడా గ్రామమునగల విశ్వబ్రాహ్మణయువకులుకొం

మాత్రము కేవలము

తే॥ నీడపట్టున గూర్చుండి కీడునెంచి
యిల్లు విడిచిన గొడ్డెడిన్ బిల్లి యంచు
కులపు వృత్తిలో సొమ్మెంత కూడబెట్టి
యక్షరాల్ నాల్గు నేర్చిన పక్షులకట 3

వ॥ వారీలోకమున సుఖపడుటకు కావలసిన లౌకికజ్ఞానమును అంతంత
మాత్రమే నేర్చిరి. స్వార్థమునే పూర్ణముగా నెఱుంగనివారు
యింక పరమార్గమునకు సంబంధించిన (అధి + ఆత్మిక) అధ్యా
త్మిక(ఆత్మేతర)విద్యల నెట్లెఱుంగ గలుగుదురు. కావున వారలు 4

తే॥ దేశ దేశాల దిరుగుచు దివ్యమైన
జ్ఞానధనమును నార్జించి హీనదీన
పాపవులను నుద్ధరించెడు మహిత శక్తు
వీరబ్రహ్మేంద్రు వాకిరి వెఱ్ఱులగుచు. 5

వ॥ వారలు శ్రీవీరబ్రహ్మేంద్రుని గనుంగొని

తే॥ దొంగవేషాలు వేసెడి ధూర్తులనిరి.
పొట్టకూటికై దేశాలు పట్టిరనిరి.
వృత్తులనువీడు సోమరిపోతులనిరి.
పరుల కష్టార్జితము మ్రింగు పాపులనిరి 7

కం॥ ఎన్నెన్ని యున్నగురుడు పన్నిన్నత తాలకోడ (నవ్వి పక్షదీరిచి సం
పన్న జ్ఞానులమను యూతన్నుల గుల్లేని కోడె కారులకనియెన్ 8

కం॥ హరియన విజ్ఞానంబగు హరివలనన పుట్టిపెరిగి హరియింపబడున్
హరి హర బ్రహ్మలు నొక్కరెగురుడు హరియు జ్ఞానమొకటె
గురు తెరిగినచో 9

కం॥ చదువవ జ్ఞానము వదయుట పదుగురితో గలనిమనుట పరిశీలనతో
వెదకుట సత్యము; సుఖములు కుదురుట ప్రాణులకు; మేలు
కోరుట తనకున్ 10

కం॥ మంత్రాలు ముఖ్యసూత్రాల్; తంత్రమ్ములు చేయుపనులు తగు
నటు చేయన్ యంత్రాలు రూపుదాల్చు; కుతంత్రాలకు ఫలము
ధరణి దౌర్భాగ్యమ్మే 11

కం॥ వెంగళులు తళకుబెళకుల శృంగారము జూతురెపుడు చెలువౌ
విలువౌ బంగారు చూడగలరా? కొంగలు కలహంసలగున గుణ
తింపుడిలన్ 12

సూత్రములు విబుధ జనస్తుత
పాత్రిండగు శాస్త్రవేత్త పలికిన కనకన్
సూత్రార్థము జెబుపుమరిల
గోత్రమహీధరులమంచు గోవిదులటులన్ 13

సమానాక్షర

కాసె గట్టిన గలుగు; గాసె విడిచిన దొలగు
కమనీయ కీర్తికాంతాలలామ
పెట్టుచుండిన బెరుగు; బెట్టకుండిన విఱుగు
మహనీయ దివ్యమాతాన్నపూర్ణ 14

తోటివారల మీవెంట దోడుకొనుచు
ఎగరకుండగ మీరెంత యెగిరిపడిన
వారలే మీకుగతి తుది వాదుకాదు
సంఘ జీవికి కూడ దసంగతంబు 15

విశ్వకర్మలంచు; విజ్ఞాననిధులంచు

విశ్వజ్ఞానులంచు; వేత్తలంచు
మెచ్చుకోలుకేమి వచ్చునాతచ్ఛక్తి?
తరచి చూడకున్న తత్వములను 16

కం॥ సతతమ్ముఁ వెదకితెలిసెడు
మతి మంతుడె విశ్వకర్మమహిలోఁ గులమా?
బ్రతుకంగ దెసవు ధాత్రిన్
మతిహీనుల కింతలంత మాత్సర్యముతో 17

కం॥ అణగారినీసి గారుచు;
వణుకుచు; నయ్యప్పయంచు; వగిరింపుచు; భూ
షణమసదగు జ్ఞానమ్మిల
నణుమంతయులేని బ్రదుకు నదియున్ బ్రదుకే. 18

ఆ॥ విశ్వకర్మయనగ విజ్ఞావేత్త యు;
విశ్వశిఖరమందు వెలుగువాడు
సకల శాస్త్రములను సాధింపగలవాడు
విశ్వ ప్రగతికొఱకు వెదకువాడు 19

ఆ॥ విశ్వకర్మయనగ విజ్ఞానవీధుల
విశ్వరంగమందు వెలుగువాడు
గానుగెద్దుగాడు; గంగిరెద్దునుగాడు
చేయుపనులె మరల జేయుకొఱకు 20

వ॥ మనలో నందరుగాకున్న కొందరు మాత్రము

కం॥ తొలివేయలేరు కట్టకు
శిల ప్రతిమగ జేయలేరు; సీలకు సరిగా
మలుచుట్టు జేయనేరరు

కం॥ తరతరముల జీర్ణించిన
వరవిద్యలు లోనదాగి వర్థిలు తరుణం
బరదెంచిన బెంపెఱుగని
పురుషులు శ్రీవిశ్వకర్మ పుత్రులెవారున్? 23

వ॥ వాయువేగ శబ్దవేగ మనోవేగములతో సంచరించ వలయునవిన
విజ్ఞానశాస్త్రము తోడ్పాటు లేనిదే స్థూలశరీరమునకు 24

కం॥ భూచరి ఖేచరి ముద్రలు
అచరణకు సాధ్యపడక నటగన్ ద్రొక్కన్
గీచిన గీటులొ౽రుంను
ప్రాచుర్యము గాంచదెపడు బంధితునటులన్ 25

ఆ॥ తలకుమించినట్టి తప్పిదమ్ముల జేసి
యాత్మశాంతి కొరకు నలమటించి
చరమదశలో ముద్ర చక్రాల బట్టుచు
ప్రగతి హీనుడగును భ్రష్టనరుడు 26

వ॥ కాని యదార్థముగా దొలుత 27

తే॥ ఆత్మపరమాత్మ విద్యలన్నరయ నవియుఁ
భౌతికపు శాస్త్ర విద్యలే పరగమున్న
చక్రముల ముద్రలక్ష్యాల సరణులరయ
బరగఁశారీర శాస్త్రమ్మె ప్రస్ఫుటముగ

మంజరి

పుట్టువులేకున్న గిట్టుటేలేదు
గిటకున౹ గాదేని పటి మిగింగెడిసి?

ఒకదాని తరువాత నొకటి వచ్చెడిని
పరికటితంబుగ నిట్లు పలుమారు దిరుగు
గిరగిరా గిరగిరా గిరగిరా దిరుగు
దిరుగించు శక్తియే దివ్య దైవంబు
పరిణామ రూపమే పరమదైవంబు
పరిణామములులేని పనులేవిగావు
పరిణామములులేని పాతధర్మాల
బట్టుక వ్రేలాడ బడయునే ప్రగతి?
విజ్ఞాన వీధుల వెలయునే జగతి?

29

మంజరి

ఏయత్నమును లేక నెవరైనగాని
ఏయది పొందలే దెన్నండుకూడ
ప్రాయించుకొనలేదు వనజగర్భునిచె
నొసటనదృష్టమ్ము బొసగ మున్నెవరు
ప్రకృతి బానిసరీతి పడియుండునట్లు
చెమటోడ్చి కష్టించి చేసికోవలయు
మంచిచేసిన నీకు మహియెల్ల వేళ్ళ
స్వర్గప్రాప్తియమ్మొచు సౌఖ్యాలనొసగు
దుష్కృత్యములచేత దులదూగదేని
నరకప్రాప్తియమ్మొచు నారాటపరచు
సాధింపనేదేని సతతమ్ము నరుడు
మౌనమ్ముబూనుచో మానియైపోవు
తపియించుచుండుచో దపసిగామారు
లక్ష్యమ్ము వీడి నిర్లక్ష్యమ్ముతోడ
వ్యర్థుండు సతతమ్ము వ్యవహరించెడిని
పంచేంద్రియములింత పాడుగాకుండ
వర్తించవలయుచో వసుధనెల్లపుడు
చెడిపోయినదైన నదూ...నే ...

వ॥ వ్యక్తి పరముగా నంతో యింతో లాభముండిన మందవచ్చు
గాని సామూహికముగా

కం॥ సాంకేతిక విద్యనేర్వ
కోంకార స్మరణచేత నొరుగునదేమీ ?
శాంకరి శాంభవి ఘూంతా
హ్రీంకారీ యనుటవల్లగతి హీనత కొఱకే

మంజరి

వెఱ్ఱి వెంగళి చెప్పు వేదాంత మెల్ల
బరవళ్ల త్రొక్కెడు పడచువారలకు
వల్లి తిని యరికట్టు పాపపగ్గములు
వెనుకంజవేయించు యినుప కళ్లెములు
నిర్వీర్యులనుజేయు నీచ స్వప్నాలు
దూర దృష్టిని గూల్చు తోపుఖానాలు
మూఢభక్తిని బెంచు మురికి కూపాలు
భావి పెంపును గూల్చు పందికొక్కులును

మంజరి॥ పాండిత్యమెల్లను వ్రస్ఫుటమ్ముగను
విప్పిచెపట్టుకేను విషదమౌగతిని
గూఢార్థముల తోడగూర్చి గ్రంథాళి
బ్రజలను తికమక పరుపంగగాదు

మంజరి॥ పుక్కిట జనియించె పుణ్యలోకాలు
మరునకు జనియించె ధరజీవాలు
సత్యమ్ము నెఱుగని ఛాందసుల్ భావి
నిత్యమ్ము వాదింతురే నేర్పుజూపింతురు 31

మంజరి॥ అండమ్ము పిండ బ్రహ్మాండమ్ములోన

నిండియున్నది చూడు నిఖిల జ్ఞానమ్ము
జ్ఞాననేత్రంబొండు జనియించినంత
నంతయు నొకటంచు నాపైన దోచు
పరికించి చూచిన బ్రతియొక్క కణము
వెలయింత యనరాని విజ్ఞానమొసగు 36

మంజరి॥ పాతభావాలపై రోతలేకున్న
నవ్యసృష్టియలేక నాశమౌ జగము
ఆలోచనా శక్తులణగారె నేని
అజ్ఞాన తిమిరమ్ము నన్ను నల్లడల
అజ్ఞానయోగవడన్న శాస్త్రజ్ఞుడేను
అణువు పరమాణువే ఆత్మ పరమాత్మ 37

ఆ॥ ఆత్మశాంతి కొరకు నారాధనము జేయు
డెందు దేనినైన నేమిలేదు
కాని ప్రగతి కొఱకు బూనకమందులై
మూఢులగుచునున్న మూఢు కీడు 38

ఆ॥ పాతపంటదినిన బలమెన్నడును రాదు
సత్తువొసగు ధాత్రి గ్రొత్త పంట
పాతశాస్త్రమెల్ల పరికించుటకె తగు
నవ్య శాస్త్రమొకటె భవ్యగతికి 39

కం॥ పసగలుగు పాతశాస్త్రము
కొసమించును దినదినమ్ము గుణవంతమ్మై
పసలేని పాతశాస్త్రము
విసమట్టుల జెఱచు నరుల విడువక యున్నన్ 40

తే॥ వివిధవైరుధ్యములరాశి విశ్వమెల్ల
భిన్నతత్వంబు లిసుమంత యెన్నరేల?

విశ్వమును గూర్చి యానంత వెదుకబోక
కలిమి కామమ్మె ముఖ్యమా? వెలయ భువిని. 41

కం॥ చిల్లర రాళ్లకు మ్రొక్కిన
నుల్లమువెడుఁ గాన ధ్యానయోగము చేతన్
సల్లలితాత్ముండగు హృ
త్ఫుల్ల మహాజ్ఞాని గొలువ బొడమెడు శుభముల్ 42

ఉ॥ శిల్పకళావతంసులై శ్రేష్ఠులటంచును పేరుపొంది; సత్
కల్పనలన్ సృజించి; భవకావ్యములన్ శుచిశబ్రిమవ్యయా
నల్పతపః ప్రభావులని యార్యులచే బొగడొందినట్టి యా
శిల్పులపేరు నిల్పుడొగి స్నేహముతో సకలావని స్థలిన్ 43

ఉ॥ కూడుడు ఐకమత్యముగ; కూడుడు సత్ఫల కాంక్షితార్థులై
కూడుడ నల్పశాస్త్రముల గోవిదులై వెలుగొంద ధాత్రిలో;
కూడుడు విశ్వమూలమును గూర్చి మదించి నెఱుంగ; దీక్షతో
గూడుడు శాంతిసౌఖ్యముల గూర్చుకొనంగ సుఖింప మైత్రితో 44

వ॥ మన జాతిని

శా॥ నీవూ నేనను భేదభావములతో నిత్యంబు ద్వేషించుచున్
గావంజాలగ బూనడొక్కడిల; నేకారుణ్య సౌహార్ద్రపున్
భావుండుండిన నండదండగను నిల్వండొక్కడున్; నిల్చినన్
జేవల్ చచ్చిన వృక్షమట్లు తడు తాజేయండు సత్సేవలన్ 46

వ॥ కావున మన జాత్యుద్ధరణమునకై 47

కం॥ పుట్టగవలె విజ్ఞానులు;
పుట్టగవలె జ్ఞానధనులు; పూజ్యులు బుధ్యుల్
పుట్టగవలె మనలో: జెద
గొట్టని సత్పుత్రులవని గోకొల్లలుగాఁ 48

కం॥ తనవంటి వేలఘనులను
జనియింపగజేయు "వీర్యశక్తి" పృథ్వియే
మనుజుడు జేయగ దగదిల
సునిశిత జ్ఞానాభివృద్ధి చొప్పడు దానన్ 49

కం॥ అనిపలుక గుట్టకుంకలు
మనముల శ్రీవీరగురుని మహనీయత వే
గని; పట్టి బ్రహ్మారథమును
వినుతింపుచుఁ శిష్యులైరి విజ్ఞతఁ వడయున్ 5)

30 సిద్ధయ్య పెండ్లివంటకము లన్నింటినిభక్షించుట

నంద్యాల విశ్వబ్రాహ్మణ యువకులయందాత్మ జ్ఞానము పొడ ముటచే జ్ఞానతృష్ణగలవారై వినమ్రులై వినోదార్థము శ్రీవీర బ్రహ్మేంద్రుని 1

కం॥ మహిమల జూపగ గోరిరి
యహముమపిడి; సిద్ధుజూచి యాజ్ఞాపించెన్
విహముస నెవ్వడుగలుగని
మహిమల జూపంగ గురుడు మాన్యుల వెలయన్ 2

వ॥ వారలున్న తావునకు సమీపమునసే పెండ్లి పందిళ్ళు వేయంబడి యుండెను. వాని ప్రక్కన వంటసాలలలో పలురకములైన పక్వా న్నంబులు సిద్ధపరుపబడి యుండుట సిద్ధయ కనుగొనెను అయ్యవి 3

కం॥ పెండిలికై వండంబడె
హండీలలో వంటకమ్ము లొప్పుగ రుచులన్
పిండమ్ము మిగిలెనా? యొ
కండెట్టుల మ్రింగె " గురని అనతి మహిమే 4

కం॥ అప్పాలు పప్పు లెల్లాల్
దప్పళములు చారుకూర ద్రబ్బెడ వడియాల్
దొప్పల నేతుల పెరుగుల
గప్పిట దోసిళ్లతోడ గుటుగుట మ్రింగెన్

కం॥ పిసరంత మిగులదయ్యెను
పసివాలు అన్నమంచుబడియేడ్చిరి; పెన్
రుసరుసలు బడిరి; బందుగు
లెవరెన్నడొ మఱల ? నంచు నేట్లుకొయనుచున్

వ॥ అంత పెండ్లి పెద్దలందరు శ్రీ వీరబ్రహ్మేంద్రుని కడకరుగు
దెంచి చేతులు జోడించి యన్నార్తులై యున్న బందుగుల దుస్థి
తిని వివరించి 7

కం॥ “ అయ్యా గురువర మహిమం
బయ్యది చాలించి కరుణఁ జూపొడంగా
నెయ్యము బందుగుల” నన
వెయ్యలి వీవంగ భక్ష్యభోజ్యములు పొడమెన్ 8

వ॥ అవికుప్పలు తిప్పలై యున్నన్నవానికి వందరెట్లధికముగా బడి
యుండెను వానిని 9

కం॥ పెళ్లికి వచ్చినవారలు;
ఊళ్ళోగలవారు పొరుగు ఊరులవారల్
యొక్కరుగక దెగమెక్కిరి
పెళ్లింటను; మిగులువాని బెట్టిరి బిక్షన్ 10

వ॥ జ్ఞానపిపాసగలవారలు కొందరు భోజనానంతరము భక్తినిబద్ధాం
జలులై శ్రీ వీరగురునితో విశ్వనిర్మాణమూలమునుగూర్చి వివ
రింపుడని మ్రొక్కిన శ్రీ వీరగురుండు వారల కిట్లనియె. 11

తే॥ విశ్వనిర్మాణమూలమ్ముఁ వెదకితేని
అణువు పరమాణువులె తుదకరయఁ మిగులు,
విశ్వమెల్లను అణువుల విలసితమ్ము
అణువులందుండు శక్తియే యాదిశక్తి 12

తే॥ ఆత్మ పరమాత్మలను రెంటి నరసితేని
అణువు పరమాణువులెయంచు నంతుతెలియు
సామ్యములు రెంట నొకటియై జ్ఞాననేత్ర
ములకు దోచెడు; నరయక దెలియునెట్లు 13
తే॥ గ్రహములెల్లను దిరుగుచో గలుగునట్టి
దివ్య శృతులెల్ల బ్రణవమౌ భవ్యలీల
నదియ యోంకారనాదమై యలరుచుండు
విశ్వసంగీత రావమై వెల్లివిరియు 14

వ॥ అని తెలిపి వారల వీడ్కొని యటనుండి కదలి దారిసాగిపోవు
చుండిగా; మార్గమధ్యములో శ్రీ వీరబ్రహ్మేంద్రుని అణువు
పరమాణువుల పూర్వరూపమైన ఆత్మపరమాత్మల తత్వరహస్య
ము లొండొంట అంతర్లీనములై ప్రకాశించెనో యన ఎండవాన
లొకేమారు సంభవించెను. ఆతరుణంబున

ఆ॥ నింగిపైన బొడమె రంగుల సింగిణీ
పుట్టచెట్టు గట్టు గుట్టలలిమి
దివిని భువిని కలిపి దీపించె క్షణముతో
వింతయగుచు నెడద గంతులేయ 16

తే॥ పసుపుముద్దయుఁ గోరువంక పాలపిట్ట
కనుజు కోకిల లీతువు చమురుకాకి
గుబురులందున నెగురుచు కొసరిచూపి
విందులనుజేసె దారులందందు మిగుల 17

తే॥ పండియెండిగిప పంటను పంటకాపు
కోసికొట్టుచు గళ్ళాన రాశిపోసి
తూరుపారంగ నెగబోయు తీరుగనుచుఁ
"నన్నదాతగ" నాతని నెన్నుకొనుచు 18

తే॥ ముసలియెద్దులఁ లేగలన్ గొసరి కుర్రమ్మఁ
గర్వమునవిక్కి- యేకోడె కాలుదువ్వ
మోర సారించి; దిక్కుల బొకదాని
బీర్తి డీకొనబోవు యాబోతు గనుచు 19

ఆ॥ గునడహోబలమ్ము కొమరులు శిష్యులు-
కొలువ జేరికాంచె గోటిరవులఁ
దివ్యదీప్తితోడ దీపించు నరసింహు
నతుల నుతులు సలిపి రతుల భక్తి 20

31

కం॥ కనుచూపు తగ్గకున్నను;
పనుకుదురులు సడలకున్న; బహువ్యాధులు ఆ
తనువున సోకక యున్నను:
వినుశక్తులు దొలగకున్న విజ్ఞతయున్నన్ 1

వ॥ శ్రీవీరబ్రహ్మేంద్రునకు నూరేండ్లు నిండుటచే

తే॥ దేహశక్తులు చనునంచు దినదినమ్ము
మఠపు పీఠమ్ము తనదు కుమారుకొసగ
భక్తులెల్లరు పట్టాభిషిక్తు జూడ
నెల్ల దిశలను జాటించి వెల్లడించె 3

మంజరీ ద్విపద

ఆనాటి యర్ధ రాత్రంబు మేల్కాంచి
చిన్మయానందుడై శ్రీగురుండుండ।
గోవిందయాచార్య గాంచుచున్ మదిలో
ప్రణమిల్లి తండ్రితో పలికెనీరీతి
మీయందరలో మత్తవేదండమట్లు
పండితుండనటంచు ప్రాజ్ఞుండనంచు
పెరిగితినిన్నాళ్ళు ఎదురింతలేక
పీఠాధిపతినౌచు పెద్దనౌదేని
భక్తులుకోరుచో ముక్తిమార్గమ్ముల
ఏమనిబోధింతు? ఎట్లా చరింతు?
వివరింపుడనినంత వేడ్క శ్రీగురుడు
సిద్ధుని మేల్కొల్పి సిద్ధాంతమౌచు
నీవువినుమంచు నెరిసెట్టులనియె. 4

బుద్ధి

సర్వస్వమని బుద్ధి సంభ్రమందేవు
పూర్ణమైనదిగా దపూర్ణమ్ముగాదు
చిత్తవిక్షేపంబుచే బుద్ధిలోని!
జ్ఞానదీపిక వెల్గగాబోదు తనయ!
"బాహ్యోపకరణమా" బయటినీ తనువు।
"అంతఃకరణమౌను" అరయనీ "బుద్ధి"
సవరింప బుద్ధిని సరియైనదారి
నిక్షిప్తమైయుండు నిఖిలలోకాలు
స్వప్రకాశంబౌచు సంచరించెడిని.. 5
సత్యమ్ము ధర్మమ్ము సమకూరు కొఱకు।
ఊర్ధ్వలోకాలలో నొప్పారుకొఱకు

బుద్ధి పరిధిదాటి పోవంగవలయు
సత్యోపలబ్ధియే సాధ్య మయ్యేడిచో
మతమపరోక్షమైపై వెతగూర్చబోదు
జగతిసౌందర్యంబు సమకూర్చునట్టి
విశ్వ సౌందర్యంబు వెలయించునట్టి
"లోవెల్గె" నీవెల్గు లోకాలవెల్గు
సద్బుద్ధియే నీకు సద్గురుండౌను
పరబుద్ధియెంతయో భ్రమయంగజేయు
బుద్ధియన్ చేటకు బొరియలేయున్న
జ్ఞానసారంబెల్ల కారిపోయెడిని
దుష్టఆలోచనల్ దొలగింతువేని
జ్ఞానామృతము గ్రోలి ఘనుడవయ్యేవవు
బుద్ధియన్ జ్ఞానమే పొడమకుండినచొ
గురుకులాల్ వేదాలు గుణమివ్వలేవు
సత్యమావంతైన సమకూరెనేని
ఆదర్శివయ్యేవు అమరధామమున
నీలోనగలయట్టి నిజమైన వెలుగె
ఆద్యంతములులేని ఆపరంజ్యోతి
నీ వెల్గులో గుట్టు నీ వెఱుగకున్న
వంచితుండవు పైగ పరవంచకుడవు
ఆత్మోన్నతిగాక యలరారు ప్రజ్ఞ
ఆత్మపరీక్షకు అసలుచోటీదు
సత్యజిజ్ఞాసలు సమకూరెనేని
ఊర్ధ్వ లోకాలలో నూరేగ గలవు
సర్వోన్నతునిజేసి సద్బుద్ధినిన్ను
ధర నాత్మజ్యోతిని దర్శింపజేయు
విద్రించు బుద్ధియే "భద్రకుండలిని"
నేత్రాలుగా "వేయినాల్కలన్ జాపు

"సర్వ" మట్టులలేచి చైతన్యమొందు
ఇంద్రియాల్ విస్ఫూర్తి ఎనలేనిరీతి
నీయిచ్ఛ; నీ జ్ఞానం; నీక్రియా శక్తి
వేయిమడుంగలై వెలసెడిన్ తండ్రీ!

మనస్సు

నీ మనస్సును నీవు నిలబెట్టితేని;
తగుపనులలో దాని తలదూర్చితేని;
సత్ఫలంబొసగూర్చి సౌఖ్యాలనిచ్చు
త్రిపుర సుందరి భంగి కృపజూచు తనయ
కల్ప వృక్షమురీతి కాపాడు తండ్రి!
నీ మనః క్షేత్రమున్ నీ యిష్టకొలది
పూలతోటగజేసి పోషించెదేని;
పండ్లతోటగజేసి పండించెదేని;
ఆనంద ధామమట్లలరింతువేని;
దేహమ్ము ప్రాణమ్ము దేదీప్యమగును:
చిన్మయంబై తోచు సృష్టి సర్వమ్ము
బాహ్యోపకరణమ్ము బండవారిసచో
మనసెంతొ చులకయ్యె మరిలేదు భువిని
యోగ మభ్యాసమ్ము గావింతువేని
సమకూరు ఆరోగ్య శాంతి సౌఖ్యాలు
రాజయోగం బెంతొ తేజంబు గూర్చి
ఊర్ధ్వ లోకాలలో నుయ్యాల లూపు
హఠ యోగ మొనరింప నవని నెల్లపుడు
నూత్న బుద్ధివలన స్థూలమౌ తనువు
స్వాధీనమై మెప్పి శక్తివంతముగ
మనసుకు నరములకు మధ్యలోగలుగు
సామర్థ్యమును పెంచిసౌఖ్యాలనిచ్చు

ఆరోగ్యవంతుడై యలరారు కొఱకు
తేజోవతంసుడై దీపించుకొఱకు
మనసు నిర్మలమౌట మఱి ముఖ్యమరయ
ప్రేమామృతము నీలో పెంపొందెనేని
సఖ్యత హృదయాన సాధింతువేని
ఫాలతలంబుపై బ్రహ్మవర్చస్సు
ప్రతిఫలించుచు నుండు పరమాత్మయట్లు

శక్తి

చిత్త సంస్కారంబుచే నీకు నీవె
ఒకమహాశక్తివై యుర్వి పెంపొంది
త్రైలోక్య విజయివై ధరణి వెల్గేవు
విశ్వశక్తులు నీవు వీక్షించగలవు
సర్వశక్తులు నీలొ సమకూరియుండ
భిక్షువై నీవేల భిక్షమెత్తేవు?
నీవె విశ్వలోమున నిండివెల్గంగ
విశ్వ శక్తుల జూచి వెఱపంగ నేల?
విశ్వమ్మునకు నీవు విశ్వమ్ము నీకు
ఆలంబనంబయి యలరుచుండంగ
శక్తి హీనుడనంచు చవటవయ్యెదవో ?
దుర్బలుండ నటంచు దూలిపొయ్యెదవ?
సూక్ష్మ జ్ఞానముచేత జూడంగ తండ్రి!
జ్ఞానతాళపుచెవిన్ గైకొందువేని
విశ్వ పేటిక నెల్ల విడదీయవచ్చు.
రాతికోటనొ బుట్టురావిమొక్కైన
వేరూని పెకలించి వేయుకుద్యాల
నీ శక్తి యట్టిదే నిజమెఱింగినచో

శక్తి హీనుడనంచు చవటవై పోకు.
    నిష్ఠతో గావించు నిఖిల యత్నాలు
ఊర్ధ్వ ముఖంబుగా నొప్పారు తండ్రి
    శక్తి నియిక మైన చాటుకో నున్న
చీకటి లోకాల చీకి పోయెదవు
    అంధత్వమున నీవు అల్లాడగలవు
ఆత్మహననంబగు నది నీకు తండ్రి!
    సత్వ గుణముబోలు శక్తుండవైన
పర్వతాగ్రపు ఝరీ పటుశక్తి కలుగు
    బలహీనుడని నిన్ను భావించుకొనకు.
శక్తి వంతుడవీవు శక్తినీతనువు
    నీప్రాణమది శక్తి నీబుద్ధి శక్తి
ఒకమహాశక్తిగా నూహింప నిన్ను
    శక్తి సంభరితమై సకలంబు దోచు.
నీలోని శక్తిని నీవు మేల్కొల్ప
    గావలె — నితురులుగారు మేల్కొల్ప.
''తప' మనంగా గొప్ప జపముగాదోయి
    నీలోన నిబిడమై నెరిబయల్ వడక
నిక్షిప్తమై యున్న నిఖిల శక్తులకు
    వేడిమి పుట్టించి వెలుగజేయుటయె.
'సృష్టి' యన్నను నీలొ చెలరేగకుండ
    అవ్యక్త రూపమై యణగి యున్నట్టి
శక్తిని విరజిమ్ము చర్యయో తండ్రి!
    శక్తి దాచుకొనిన చవటవై పోయి
పాషాణ మూర్తివై పడి యుండెదీవు
    ఆశక్తి నీకెట్టు లబ్బు నన్ననిన
    "ఉత్సాహశక్తి" యైయుదయించిముంద
"చింతనపటిమ"కు చేయూతనిచ్చు

'ధారణాశక్తి కాధారమై నిలుచు;
"జ్ఞానశక్తి "కి యమిత ప్రాణమై వెలయు;
నీ ' క్రియాశక్తి " కి నిలుచు నండగను;
కష్టాల లెంపక్కఁగా నీదు నిన్ను;
ధైర్యంబు హెచ్చించి ధరనిల్పు నిన్ను
ఆత్మవిశ్వాసమ్ము నమితమ్ము చేయు.
కార్యశూరుడవౌదు ఘనమౌచు నీవు
వీరునివలె నీవు వెల్గేవు దిశల:
ఆటపట్టగస్తికు నగు కర్మభూమి,
గర్భిత శక్తుల గమ్యంబు జేర్చి,
భాగ్యశాలిగనిన్ను భాసిల్ల జేయు
అప్రకటితంబౌచు నలరారు శక్తి
గర్భితమైయున్న ఘనమైన శక్తి
కుండలియైలోన కూర్చున్న శక్తి
దేహ ప్రాణాలలో దీపించుశక్తి
అవిష్కృవించెనా ఆశక్తి నీలో
ఉల్లాస భరితమై యుప్పొంగు తనువు
ఉరుకుల పరుగుల నోలలాడెదవు
ఉత్సాహమూరకే యొడకూడబోదు
సహజసుందరమైన సద్భావములను
ఉబుకెత్తు నీలోన ఉత్సాహపూట
బీజమ్ములోనున్న బీజాంకరమ్ము
సమయమే తెంచిన జనించు భంగి.
విశ్వమంతటిఁ ద్రిప్పి వెలుగొందుశక్తి
నీయందు దాగియున్ నెరిబయల్వడును
అదిబయల్ వడకుండ నాటంకపరచు

నీలోని దోషాలు నిఖిలమ్ముగూడి
సర్వదోషాలను సవరించుకొనిన
ఉత్సాహశక్తి పైకుబికి వచ్చేదిని
అమితమై ఆశక్తి యలరారనీలొ
వరుల దేహియటంచు వడిగాపులేల?
ఉత్సాహశక్తి నిమ్మార్చుకోనీదు
తెలియకోరిక నీలొ తీవ్రమైపొడము
చేయ గోరిక నీలొచెలరేగుచుండు
అనుభవింపగ గోర్కె నారాటపెట్టు.
ఎట "శివం" బున్నదో అటశక్తి గలదు
శివశక్తులొక్కటై చెలువారు సృష్టి
"చిచ్ఛక్తి" యన నిన్ను చెలరేచుశక్తి
అణగార్చుశక్తియే ఆ "మాయ" శక్తి
విద్యా అవిద్యలు వివరింపనవియె
చీకటిన్ దిగమ్రింగ చెలరేగు వెలుగు
వెలుగును దిగమ్రింగ జెలగు జీకట్లు
అమిత సౌఖ్యమ్ములు అణగార్చునిన్ను
అమిత కష్టమ్ములు అలరార్చునిన్ను
ఈ రెండవస్థల నేర్పడెన్ జగము
దాగుడు మూతాట దండాకోరాట

7

శ్రద్ధ-నిష్ఠ

ఏదాని సాధింప నిష్ఠమ్ముగలదొ
ఆదానిపై శ్రద్ధ అతిముఖ్యమగయ
శ్రద్ధతోనే నిష్ఠ సమకూరవలయు
నిష్ఠగల్గిన "సిద్ధి" నీదెయౌనమ్ము
జ్ఞాన ప్రవృత్తియే ఘనమైనీలొ

శ్రద్ధ; నిష్ఠయు; సిద్ధి సమకూరునీకు.
జ్ఞానయోగిగ నీవు గణనకెక్కేవు.
బుసపెత్తి పలెసిన్న బలమంత జూపి
ఊపిరిబిగబట్టి యుబికించినటుల
ఏ సమస్యనుగాని ఎదురుకొనెదేని
ఏకాగ్రచిత్తత ఎంతొ ముఖ్యమ్ము
ఏకాగ్రచిత్తత ఏర్పడినంత
నీమనస్సుకు మఱి నీచిత్తమునకు
ఎనలేని పోరాటమే ఎదురవ్వు
జ్ఞానోదయంబయ్యు గురుతుంబు గనెదు
గహన మౌ విషయాల గాంచగ్గెదవు 8

మనః క్షేత్రము

చెడుఅలవాటులన్ జెడ్డభయాల
దుష్ట ఆలోచనా వొడ్డఘాతాల
కోరికలను చిల్పి కోతిమూకలను
కుతంత్రాలనియెడు క్రూరమకరాల
నీ మనః క్షేత్రాన నిల్వనియ్యకుము
నీ మనః క్షేత్రమున్ నిత్యమ్ము నీవు
స్వంత దేశమురీతి స్వాతంత్ర్యపంచి
ఫలవృక్షములవంటి భావాల పెంచి
అమృత వాహిని వంటి యేఱువాట్లు నించి
నందన వనిలోని యందాల దీర్చి
వనమయూరంబట్లు వయ్యారమొలికి
హంస రీతిగ నీవు ఆటాడియందు
కోకిలవలె నీవు గొంతెత్తి పాడు.

మౌనము

కం॥ ఉడుకు తరి మూత్రదీసిన
వడియావిరి తొలగి ఉడుకు పడనటు బోనాల్
కడువాగిన వాక్ఛక్తులు
ఉడిగి మనదు తనువు మౌనమూర్జితు జేయున్ 9

తే॥ శబ్దమయమైన జగతిలో సంచరించి
నన్నినాళులు సత్యమ్ము నరయలేరు
వాదమీమాంస బుద్ధింద్రియాదికన్న
శూన్యమగు మౌనలోకాలు సుందరములు

ఏకాంతము

మనసుపై పెత్తనం వదులుకోబోకు
దయ్యాల కొంపగా దానిజేయకుము
వేదాలు భాష్యాలు వేవేలుకూడి
నీ బుద్ధి చెఱుపుచు నిలవేసె నిన్ను
దొడ్డయగు భావాలు అడ్డమైనిలచి
స్వీయభావాలను చెప్పంగనీవు
పాండిత్యమేనిన్ను పరతంత్రు రీతి
బానిసగా జేసి బాధించు తండ్రీ!
వివిధరూపాలతో విచ్చేసి తనయ!
ఆధిక్యమును జూపి యణగార్చునిన్ను
ఇతరుల భావాలు యిరికి నీలోన
నీకింత స్థలమీక నిలవేసె నిన్ను
పరుల శాస్త్రమ్ముల పల్లించు నీవు
మురికిబట్టలు మోయు మోటుగాడిదవు
బుద్ధి స్వాతంత్ర్యమున్ బోకార్చబోకు

ఎందాక పరబుద్ధి యిచ్చు సౌఖ్యాలు
సూత్రప్రాయంబుగా సూచింపబడిన
మంత్రాల కర్థంబు మహిమేన వేలు
నీవిగానప్పుడు నీకేల చింత
పరుల బుద్ధులెల్ల పారంగ ద్రోలు
కాల్చివేయుము వాని కడనుట్టునట్లు
బుద్ధిలో బుట్టిన బూజంత దులిపి
నీ మనోఫలకాన్ని తోమి శుభ్రముగ
కడు నిరామయముగా గావించి దాని
ఏకాంతముగ నందు లోకాల జూడు
ఏకాంత సేవలో నున్న మాధురిమ
వినలేనివై యుండు కనజాలవెందు 11

లోకము - మైత్రి

విశ్వమందెన్నియో వెలసె గోళాలు
అందులో నొక గోళ మరయంగ భూమి
భూమిపై నెందరో పుట్టిగిట్టెడిని
వారియందొక్కండ వరయంగ నీవు
విశ్వమ్ములో నీవు వ్రేలంత లేవు
లోకాల విడనాడి మూక మట్లేవు
గుప్తంబుగా దూరి గుహలందు నిల్చి
ముక్తిపొందగలేవు రక్తుండవేను.
నీలోన లోకమ్ము నీవు లోకమున
అద్దాని విడనాడ ఆరాటమేల?
సర్వభూత రతితో సంచరించినచొ
సామరస్యంబును సమకూర్చుకొనిన
సాహాయ్యకారివై సాకునిన్నెపుడు
నిన్ను యీలోకమున్ నిన్నుగా తలపు

అటుగాక విముఖుండవై యుందువేని
వెంటాడిలోకమ్ము వేవేల తండ్రి!
దుఃఖసాగరమున ద్రోయుటల్ నిజము.
దుఃఖముండు వరకు సుఖము లేద. కొ
జ్ఞానమ్ము రాదు అజ్ఞానమున్నాళ్ళు.
అన్యంబు నీకంచు వనకు లోకమును
మైత్రి నిన్నైశ్వర్య పంతుగాజేయు
యోగ మేకాగ్రత భోగ్గాలకన్న
విశ్వమైత్రియె మిన్న విపరించిచూడ
మైత్రియే లోకాల మటుమాయమైన
మాయమౌ నీయునికి మరుమాటలేల?
ఎన్నెన్నియుగములో ఎన్నియత్నాలో
కాపించె నిన్ గన కనక గర్భమ్ము
ప్రేమరసముతోడ పెంచి యిన్నాళ్ళ
సౌందర్యమున్ నింపి సప్రాణజేసి
కమనీయ విగ్రహాన్గా దీర్చి నిన్ను
చన్గడిపి ప్రీతితో సాకెనెన్నాళ్ళో
లోకాంతరమందు జోకతో వెలుగు
అమితంపు "ప్రాణమహార్ణవీ" నీకు
ఐహిక జీవనాన్నలరార నిచ్చె
చనిపోవ నీమూర్తి తనలోనదాచి
అణువు ప్రత్యణువుగా నలరార దీర్చి
విశ్వమంతట నిన్ను వెదజల్లివేయు
"నిన్ను" యీ "లోకమున్" నిన్నుగాదలపు
నీలోన మన్నదే నిఖిలభూతముల
విశ్వ వ్యాప్తంబౌచు వెలుగొందు తండ్రి!
దేహ ప్రాణములందు దేదీప్యమగుచు
అలరారెడిన్ ధాత్రి ఆ "మహాప్రాణి

ఈ మహాజగతిని ఎడబాటువెట్లు?
ఎటుబోదువిక నీ వెట దాగికొనెదు?
సఖ్యంబు ద్రెంచుటల్ సాధ్యమా నీకు?
మిత్రుండవైనీవు మెలగంగవలయు
ఆరీతి నడచుచో నహరహమ్మువు
విశ్వవిలసితమె వెలుగొందెదీవు
ఆనంద ధామమందలరారె దీవు 13

విశ్వాసము

ఎప్పటివలె సూర్యుడేతెంచుననెడి
ప్రతిరోజువలె రాత్రి పరతెంచుననెడి
పండింప పంటలు ఫలియించుననెడి
చదువుచో చదువులు సమకూరుననెడి
కాలచక్రంబెపుడు గతిమారదనెడి
విశ్వాసమే మది శాశ్వతంబుండు
విశ్వాసమెపుడైతె విరుగు నీలోన
భావ్యంధతా మై బాధించు నిన్ను
లోకువయ్యెద వీవు లోకమ్మునందు
నీయందు నాయందు నిఖిలమ్మునందు
కనరాని విశ్వాస క్రమమొండు గలదు
విశ్వశక్తులనెల్ల వివిధంబులయ్యు
అన్యోన్య విశ్వాస మందెనిల్చెడిని
ఆత్మ విశ్వాసమ్ము అతి శక్తియుతము
విశ్వాస బలమున్న విఖ్యాతి గనెదు
నీ బుద్ధి నీ భావ నీకర్మములను
నీ మర్మ నీ ధర్మ నిఖిలాలనెల్ల
జరిగించు విశ్వాస గురుబలమ్మునకు
ప్రణమిల్లుమొకసారి పరవశంబొంది

అర్పణము

ప్రతిరక్తబిందువు ప్రతి జీవకణము
సృష్టిని పోషించి చేరు విశ్వమున.
తన యందచందాలు తనపాపకిచ్చి
తాను దుఃఖాల మొందు ధరలోన తల్లి.
తన ధైర్య శౌర్యాలు తనరాజుకిచ్చి
ప్రాణాల నర్పించు ప్రతి సైనికుండు.
నీశక్తి నీయుక్తి నిఖిలమ్ము నటులె
లోకానికర్పింపు ఏకమై పోవ.
ప్రియునొడి నొదిగిన ప్రియురాలిఖంగి
తల్లియొడి యొదిగిన తనయునిన్ బగిది
ఒదిగిన విశ్వంపు ఒడిలోన తనయ!
విశ్వమంతయు నీదె వినవయ్య తండ్రి!
"తామసి" వైయెందు తలదాచుకోకు;
రాజసంబున దేనికాజేయబోకు;
సాత్వికంబున విశ్వ సంగతిన్ గోర
ఆత్మవితరణతో నర్పించుకొనిన
విశ్వమ్ము నీదైయెవెలుగొందె దీవు
జగతిపై యెందుకు జన్మించినావో
తెలిసి సక్రమముగా మెలగుచుందేని
నీయంత నీవేను నిజమ్ముగా జగతి
నర్పించుకొన్నట్లె యగు విశ్వమునకు.

స్వధర్మము

నీ "స్వరమ్ము"ను నీదె నీ "చూపు" నీదె
నీ "దారి" నీదేను నీ "నడుల్" నీవె
నీ స్వభావము బట్టి నీ స్వధర్మమ్ము

అన్యధర్మము నీఆకు దక్కు ట్లు?

దేహము

నీ శరీరమ్ముకు నీయాత్మ కమిత
సంబంధమున్ గలదు సంశయంబేల?
తనువును హింసింప జనదెందు ధరణి
ఆత్మశాంతికిమూల మదియెంచిచూడ
సాత్వికాహారంబు సమకూర్చినంత
పుష్టి ప్రదమ్మౌచు పొలుపొందు తనువు
ఆ "రసామృత మూర్తి" యాలంబనముగ
నీ తన్వు గైకొని నిలిచె "జీవునిగ"
దేవాలయము నీదు దేహమ్మే వెలుగ
వేరు దేవాలయం బెదుకంగనేల?
జీవాత్మ దేవుడై చెలువారుచుండ
రాతి బొమ్మల మ్రొక్కు నీతి నీకేల?

ఘటనాఘటనలు

నీ జీవితములోన నిత్యమ్ము జరుగు
ఘటనాఘటనలన్ని గమనించి వాని
నీమంచికేయని నిశ్చయింపుచును
విశ్వ శృతికి మేళవించినన్ వాని
శాంతి సౌఖ్యమ్ములు సమకూరు తనయ! 18

స్వతంత్రత

చింతించు స్వాతంత్ర్య మింతలేకున్న
ఏరీతి స్వాతంత్ర్య మెఱగ బట్టెదవు?
బానిసవని నీవు భావించుకొనక
సర్వతంత్రుడ నీవు యుక్తియోచింప

ప్రీతియొక్కదానికి క్షయమొంది యొదిగి;
ఉత్తముండను కీర్తి మత్తులో మునిగి;
మంచివాడనుపేర మనుచుందువేని;
నీకన్న మూఢుండు లోకాల లేడు
దేవవై యెద్దాని తెలియబోకున్న
నరజన్మ మెత్తుట నగుబాటు ధరణి 19

అనుభవము

అనుభవములేకున్న పుస్తులెన్నైన
శుష్కదండుగ సుమీ చూడంగ తనయ!
అనుభవం బొక్కటి యబ్బిన నీకు
భాగ్యశాలివి నీవు బహుభంగులందు
ఆత్మగతముకాని యను. వాలెల్ల
చిత్తవిక్షేపంబు చెలగంగ జేసి
నిన్నధోగతిలోకి తన్నివేసెడిని.
"ఐక్యమంటే" యోగ మైక్యమైనపుడె
జ్ఞానమ్ము లభ్యమై జ్ఞానివయ్యెదవు.
అనుభవగతమైన అజ్ఞానమేని
సత్యమై వెలుగొందు సర్వకాలాల
ధర్మమే యొకమారధర్మమైతోచు
ధర్మహీనమె తోచు ధర్మమ్ముగాను.
తారతమ్యంబెరుగ ధరకష్టమగును
ఇదమిద్దమని తెల్పనేరిశక్యమ్ము
తగుతగదనియెడు తర్కంబుమాని
సమయానువర్తియై సకల కార్యాల
ఒనరించు టుచితంబు వినుతింప ప్రజలు.
సత్యమొక్కటె నిల్చు సర్వకాలాల
ఎఱుగంగ దలచిన దే దేని కావి

"అదినీవు నీవది యైనెప్పుడేను
ఆత్మ మౌనీకది యాంతర్యమందు
అనుభవంబన్నచో నదియేను తండ్రి!
తన్మయత్వంబులో తలమునక్కలైన
రస సంభరిత మౌను వెసజీవితమ్ము! 20

పరమార్థము

"అర్థమ్ము మారెడిన్ నవని నిత్యమ్ము
"పరమార్థ" మొక్కటే మారబోదెందు
వస్తుజాలము బోలు వసుధ నర్థమ్ము
బంగారమును బోలు పరమార్థమెపుడు.
ఒకదాన బుట్టెబోయుర్వి రూపాలు
రూపాలమూలమ్ము రూపింప నొకటె.
ఒక్కటై విడిపోయె పెక్కురూపాల
పెక్కురూపాలయ్యు నొక్కటై వెలయు
ఆశక్తి "పరమార్థ మగునయ్య తండ్రి! 21

మిథ్య

వస్తువులన్నిటిన్ వరుసతో కరగ
అన్నింట బంగార మగుపించు గాన
ఆకారమేమారు నపరంజిగాదు
అట్టిచో మిథ్యయని యనజెల్లు నెట్లు?
మిథ్యయని తెలిపెడు మెట్ట వేదాంతి
మాటలన్ నమ్మిన జేటు కల్గెడిని
నీలోన నాలోన నిఖిలలోకాల
దీపించు శక్తియే అపరంజ్యోతి -
ఆజ్యోతి నీయందు నలరారుచుండ
విశ్వమ్ము మిథ్యన వెఱ్ఱియే యగును.
ఈ జగంబంతయు నెనలేనిశక్తి

యొక్క స్వరూపమై చక్క వెల్గొందు.
ఈ శక్తి క్రీడయే యీ జగంబంత
జ్ఞాన క్రియేచ్ఛల జరియించు శక్తి
ఈ చరాచరమందు ఎసలారుచుండ
జగము మిథ్య యనగ తగునాకో తనయ!
"పుట్టి గిట్టుట మిథ్య" పుడమియే మిథ్య
అనియెంచగారాదు అగుపించుదాని.
మారెడు రూపాలు మహిమిథ్యగావు
మూలమొక్కటెగాని వేల రూపాలు 22

భా వ ము లు

బంగారు జింకకై పర్వుగెత్తు రాము
కైవడి భావాలకై పర్వులిడకు
భావరహితముగాగ భాసించునట్లు
నీమనః పటలమున్ నెరిజేసినంత
అంతరంగము దీప్తిమంతమై వెలుగు 23

ర స జ గ త్తు

మధువు సంగీతాన మృదుచిత్రములను
పసదనంబెంతున్న కసవుతోసమము
నీనాల్క నీచెవుల్ నీకన్నులేను
రసమునాస్వాదించి రసడోలనూచు
నీదేహ నీప్రాణ నీమనస్సెపుడు
విశ్వతరంగిణీ విలసనాగల్ గనునా
రసభోగమై ఆత్మరతియూచు జెల్లగి
క్షీరసాగర మగున్ జీవితంబెల్ల
సూర్యునికిరణాల సునిశిత శక్తి;

వాయువు నందున్న వైహాయసములు;
జలదంబులందలి జలశీకరములు;
ఫలములందున్నట్టి ఫలసారములును;
భూగర్భమందున్న భూరిధాతువులు
నీదేహమున జేరి నిన్నుపోషింప
సకల శక్తులకేంద్ర చక్రిమైనావు
ఎన్ని ప్రాణులొ ధర నన్ని కేంద్రిలు
అన్ని కేంద్రాలును అమహాకేంద్ర
వశవర్తిమైమను వసుధనెల్లపుడు
నీలోన లోకమ్ము నీవు లోకమున
భూనభంబుల యందు పూరితాత్ముడవు 24

మట్టి

తన మనఃప్రాణాల తనరారునట్టి
సౌంధర్య రాశిని సమకూర్చెమట్టి
నిన్ను లోకాలలో నిలబెట్టినట్టి
మట్టికి ప్రణమిల్లు మమతతో దండ్రి! 25

కర్త

జ్ఞానయోగిగ నీవు గావచ్చుగాని
కర్మను విడనాడ గాదు ధర్మమ్ము
సృష్టే మహాకర్మ సృజనమే ప్రకృతి
కర్మప్రకృతి రెండు కలిసియేయుండు 26

ముక్తి

తీవ్ర సంకల్పమే తెంచిసన్నులో
విషయవాంఛలు నెల్ల విడిపోవు దృఢిలో

ము క్తి కల్గెడిని "విమోచనం" బదియ
యంత్రమ్ము చక్రాల నాడించి నటుల
వ్యసనాలు నిన్నెప్పుడాడింప జూచు
నీ వెయంత్రమ్మోచు నీయుచ్చకొలది
వ్యసనాల ద్రిప్పుటే యది ముక్తి యౌను
"మరణమే ముక్తి యన్ మాటనమ్మకుము.
విశ్వమున్ బురుషుగా వీక్షించితేని
ఆనంద రసమూర్తి యట్టులన్ దోచు.
జ్ఞాతయు తానేను- జ్ఞేయమ్ముతానె.
కర్తయు తానేను కార్యమ్ముతానె.
భోక్తయు తానేను- భోజ్యమ్ముతానె.
భేద అభేదాల వెలుగొందుతానె.
ఆరీతివీక్షించి యానందలహరి
సాగి పోవుటే ముక్తి "సాధర్మ్యముక్తి" 27

పరతత్వము

బుద్ధిలో జ్ఞానమున్ బుట్టింప జేసి
జగమును తెలుపంగ జాలునెయ్యదియొ
పరతత్వ మని పిల్వ బడును నయ్యదియె
అదెసత్య మదెజ్ఞాన మదెబ్రహ్మమగును. 28

విరాడ్రూపము

నక్షత్రమండలాల్ వీక్షించు శక్తి
పాతాళలోకాల బరికించు శక్తి
విశ్వవ్యాప్తంబౌచు విలసిల్లుశక్తి
నీయందు గలదయ్య నిజము యోచింప
శ్రీవిరాడ్రూపివై చెలగుచున్నావు

భయమేందుకో తండ్రి! జయము నీకగుత!
"గూఢార్థములు లేక గుప్తమ్ముగాక
సరళమౌ మార్గాన సకలమ్ము నీకు
తెలియంగ జెప్పితి-తెలిసి వర్తించి
మరవు ఔన్నత్యంబు మహిపై వెల్లివిరియ
నిర్వహింపుము తండ్రి నీకౌత జగము;
అనిపల్కి గురుడంత వినవచ్చె కోడి
కొక్కొరో కో యను కూత సద్దిశల. 30

వ॥ తెల్లవారిన యంత నానా ప్రాంతములనుండి గురు పుత్రుని
పట్టాభిషేకము జూడవలయునను వేడి తలంపుతోడను మఱియు 31

కం॥ ఈ జన్మంబిక దుర్లభ
మీజన్మలో ఎవరికెవరొ ? యిప్పుడె గురునిన్
సాజన్మని సాకారుని
పూజింతము కండటంచు పోవైరి జనుల్ 32

కం॥ ఆర్యులు శ్రీ గోవిందా
చార్యున్ సూచించినారు సద్గురు రాజన్
కార్యమున కఖిల విద్యా
ఛార్యుల రావించె జనప నావ్యంత సమ్మల్ 33

వ॥ వైశాఖ శుద్ధ సప్తమీ గురువారము రోజున శ్రీ గోవిందా
చార్యునకు పట్టాభిషేకము జేయ తలచిరి 34

కం॥ చతురంబోధిపరీతల
మతిమంతులు వచ్చినారు; మఠమున జరిగెన్
శ్రుతి శాస్త్ర స్మృతి వెలయగ
అతులిత పై భోగములును ఆయెవేళన్ 35

32 శ్రీవీరబ్రహ్మేంద్రుని భరతవాక్యము జీవసమాధి

శ్రీ వీరబ్రహ్మేంద్రుడు దేశాటనమును చాలించి ప్రతిదినము దినములో నధికభాగమును మౌనవ్రతుండై యేకాంతమున గడపుడు జీవసమాధిలో ప్రవేశింప దలంచినవాడై పూర్వమొక మారు తాను సప్త యోజనముల దూరమందున్న బనగానపల్లిలో స్వామిఆవరణము నందునాటిన వేల్పు మల్లియ బూలు తనకునచ్చుటచే వానిని కడసారి ధరింపనెంచి సిద్దయతో రేపటిమధ్యాహ్నములోపున తేగలవారెవరా యని యడిగిన తనకాపని నప్పగించి నిశ్చింతతో నుండుడని యనుజ్ఞవడసి గురుచరణములకు ప్రణమిల్లి పూలుదెచ్చుటకై వెడలెను. మరునాడు శ్రీవీరగురుండు నవిలివస్త్రి మున్నగు క్రియలచే జీర్ణకోశమును ప్రేవులను పరిశుద్ధ మొనరించుకొని, శరీరమందెల్ల యెడల భస్మమలందు కొని నిమ్మరసమును తేనెతోసేవించి అచటగల పరివారమునువీక్షించి 1

కం॥ అంతర్ముఖుండునై హృద
యాంతరమున విశ్వలీల నరయుచు దనుదా
వింతకునవ్వుచు బలుమరు
ఎంత యొకాలమ్ముగడపియిటులనె చిపరన్ 2

తే॥ వందయేండ్లకు మునులేదు; వందయేండ్ల
పిమ్మటను నుండబోదు నిక్కమ్ము తనువు
శాశ్వతమ్మొచు వెలుగొందు సత్యమొకటె
అనృత మేరీతి పలుకంగ జనును జగతి 3

కం॥ సత్యమొకటెనిత్యము” దు
ష్కృత్యములతో బ్రదుకునీడ్చి కీరితిపెలగా
సత్యమ్ము గప్పిపుచ్చిన
వ్యత్యాసము జూపి జ్ఞానులణచెదు వానిన్

మంజరి॥ జ్ఞానోదధివి నేను గైకొన్న వెల్ల
వట్టిగవ్వలు కావు వజ్రాలుకూడ 5

వ॥ కావున 6

కం॥ నేచూపిన మహిమమ్ముల
ప్రాచుర్యంబెన్నబోక ప్రామాణికమౌ
వాచోవిలాస దీధితి శ్రీ
పతి సత్పూరుషులెన్న జెలగెడు శుభముల్ 7

వ॥ పూలకొలకరిగిన సిద్ధయు యింతవరకు రాకపోవుటకుగల
కారణంబెయ్యదియో! అతనికి మేలయ్యెడుగాత ఇంతకాలమెదురు
చూచిన వైశాఖ శుద్ధ దశమీ భానువారము నేడే. ఇదియే అప
రాహ్ణాపు పూర్వశుభ ఘడియలు. ఇప్పుడే 8

కం॥ జీవసమాధిని నొందగ
భావనుతో దలచినాడ ప్రాజ్ఞులువరలో
సేవలుజేయుచు బ్రజలకు
ద్రోవలు జూపింత్రుగాత దుఃఖములడగన్ 9

తే॥ కులమతమ్ములు ధరలోన కూలుగాత!
కష్టజీవుల రాజ్యముల్ కలుగుగాత!
శ్రమిక జీవుల యగచాట్లు సమయుగాత!
విశ్వకళ్యాణ మంతట వెలయుగాత! 10

తే॥ జాతి బాధలవీడి భూమాత నిఖిల
శాంతి కాంతుల జెన్నొంది సాగుగాత!
దేశమునందు వెలుగొంది దివ్యగతిని
ప్రబలమగుగాత సాధుమా భరతమాత 11

ఓం తత్ సత్

* * *

వ॥ శిష్యులు భక్తులు చూడవచ్చిన ప్రజలు 12

తే॥ వీర బ్రహ్మ సమాధిలో జేయనపుడు
ఋష్యసంతతి జల్లిరి పూజ్యమూర్తికి.

మహిమలెన్నించు వెనుకకు మరలునప్పుడు
తలుపు తాళమ్ము వేసిరి తనయులంత 13

తే॥ అంతముఖుచింద నెమలి నాట్యమ్ము జేసి
పురిని తనయందిముడ్చుచు దనరు భంగి
దశదిశల వెల్గి బ్రహ్మమ్ము తనలో తాను
ఆత్మరూపమ్ము గాంచుచునలరె మిగుల 14
కం॥ జయ జయ శ్రీ గురుదేవా!
జయ జయ శ్రీ వీరబ్రహ్మ! జయమహదేవా!
జయ రక్షక జయమోక్షకి!
జయ జయ జయ జై యటంచు జయపెట్టె ప్రజల్ 15
వ॥ రాత్రులందు 16
తే॥ పిండియట్టుల వెన్నెలల్ నిండికురిసె.
గాలితెమ్మెర కూనిరాగాలు తీసె.
కొలనిలోపల తరగలు చెలగియాడె.
దివ్యకాంతుల జిమ్మె నల్దెస సమాధి. 17
తే॥ ఎల్ల దిక్కుల కాంతమ్ము వెల్లివిరియ
అల్లనల్లన నోంకార మవని బర్వ
నర్ధరాత్రమ్మున సమాధి యందు నుండి
భకు లెల్లరు విందురా సక్తి వాని 18
కం॥ మేలుకొలిపె కలియుగ మై
తాళికుడై వీరబ్రహ్మ ధరపాపములన్
శ్రీలలర గూర్చ దీర్పగ
కాలజ్ఞానమ్ము వ్రాసి కలిపెను మతముల్ 19


కం॥ ఇది మోర నరసయాఖ్యుని
సుదతీమణి శారదాంబ సుతుడౌ నుతుడౌ
విదితాఖిల శాస్త్రజ్ఞుడు
ఒదవిన పెనుభక్తి వామనుండు రచించెన్. 20

శ్రీరస్తు

కలియుగ వైతాళికుడు

శ్రీ వీరబ్రహ్మేంద్రుడు

(ఉత్తరభాగము)



కం॥ శ్రీ పోతులూరి సద్గురు
ప్రాపున సకలమ్ము నేర్చి ప్రస్తుతిగనుచున్
దీపించిన సిద్దయ ధర
శాపము హరియింమగాత దాక్షిణ్యముతో

1 సిద్ధయ పూలకొఱకరుగుట

తే॥ గురుని పరవాల సన్నిధి శిరమునొంచి
యల్ల బాలకై బసగాస పల్లికేగి
పూర్వ మత్ప్రాంగ ణోద్యానమునను లెస్స
వేఱ్పుమల్లియ తీగెల వెదకి వెదకి 1

కం॥ పచ్చోట జూడ లతలకు
విచ్చిన పూమొగ్గలేక వెల వెల బోయెన్
పచ్చనగు ఆకు నరా
దెప్పుట పనమందు; గురుడు యేలకొ పంపెన్ 2

కం॥ తెలియంగ తరమె గురువర!
యలఘు మహాత్మ్యములు మీవి యంతయుదెలిసె
విలపింప జేసితిట్టుల
వెలయింతనరాని యట్టి విజ్ఞత గూర్పన్ 3

కం॥ అనితలపోయుచొ సిద్ధయ
మునివరుడొక దరుగుదెంచి మూటెడు పొగుదుల్
గొనివిమ్మనె పూలగుననె
వెనుదిరిగిన మాయమయ్యె విజ్ఞత వొడమెన్ 4

కం॥ గురుదేవుడె ముని యైయిటు
లరుదెంచివచించెనంచు నయ్యెడ గురునిన్
స్మరియించి కిసలయములతొ
మరలెను గురుదేవు గాంచ మదిత్వరపెట్టన్ 5

వ॥ అట్లుపను చుండగా దారిలో గలగల ధ్వనులతో ప్రవహించు
కొండ వాగునుగని సిద్ధయ 6

కం॥ వాగున జలకంబాడుచు
శ్రీగురుమననంబొనర్ప శ్రీద్రుమ చిగురుల్
పూగుత్తులవలెమారెను
శ్రీగురునకు పరిమళంబు చెలరేగంగన్ 7

కం॥ తొందరపడి పరుగిడె నల
మందమతియుబోలె గందిమల్లయపల్లి కా
నందంబున గురుదేవుని
డెందంబున దలచి సిద్దుడెంతయు భక్తిన్ 8

వ॥ అట్లుచనిని - మఠమును సమీపించి చూచినయంత 9

తే॥ మఠపు ద్వారమ్ము మూసిరి; మార్గమేది
లోనజనుటకు లేదయ్యె; గానడయ్యె
భక్తతతులను శిష్యుల బ్రహ్మగూర్చి
వచ్చువారిని బోయెడి వారి నెందు. 10

వ॥ సిద్దయ్య మఠములో నున్న వారలను మాటిమాటికి 11

కం॥ ఎలుగెత్తి పిలువ జివరకు
బలుకుచు గోవిందమాంబ "బ్రహ్మేంద్రుడు దా
వెలపించె సిద్ద! నీకై
యలఘుమతి సమాధిలోని కరిగెడు వేళన్ 12

కం॥ అనితెలిపి "తెచ్చుపూలను
మనమున సద్భక్తితో సమాధికినిడి వే
చను" మన "తల్లీ నాకై
వినుపించెన మాటలేమి? వివరింపగదే 13

వ॥ అని ప్రార్థించిన గోవిందమాంబ మఠద్వారమ్మును దెరచి
పాదుకలు, బెత్తము; యోగదండము: సికాముద్ర మున్నగువానిని

జూపి శ్రీవీరగురుండవి నీకిమ్మని తెలియపరచెను. వానిని గొనిపొమ్మన
నాతండు శ్రీవీరగురుండు లేని తన బ్రదుకెందులకని తలంచి 14

తే॥ మొఱకునటుల ప్రాణాయామ మున్నెఱింగి
గండకత్తెరతో దనగళము నొత్తె.
గళము తెగదయె ; కత్తెర గఱుకుపోయు
ముక్క చెక్కలు నై పోయె నొక్కమారు 15

వ॥ అంతసిద్ధగురు చేయునదిలేక యది వీరబ్రహ్మేంద్రునిమహిమగా
దలంచి 16

ఉ॥ కన్నులు మూసి డెందమున గాంచిగురూత్తమునంజలించి సం
పన్నుని భంగిపొంగి; వెసబావికినేగి మునింగి నీట నా
కొన్నటు మూడుమారులతి కూర్మి బ్రదక్షిణసల్పి మూటలో
నున్న సుగంధ పుష్పముల నొప్పుగజల్లె సమాధినెల్లెడన్ 17

కం॥ ఆక్కన దలచుచు గురువను
మక్కువఁ నడురేయి తగసమాధికి నిష్టన్
మ్రొక్కె దలజేతు దోయిని
జక్కఁగ నానించి మింట జంద్రుడు వెలుఁగన్ 18

తే॥ యోగనిద్రిలో బ్రహ్మేంద్ర యోగిగాంచె
సిద్ధహృదయమ్ము; మేల్కాంచి చేరవచ్చి
దివ్యదీవెనలిడియల్ల దేలిపోయె
దృప్తిగాఁ సిద్ధు నెడద సందీప్తమయ్యె 19

వ॥ సిద్దయ సమాధికి ముమ్మారుమ్రొక్కి యంగుళీముద్రి యోగ
దండము పాదుకలు మఱియు ఛత్తమును బెన్నిధిగా దలంచి వానిని
గైకొని మఠమునందెల్లరకు నమస్కరించుచు 20

కం॥ తద్దయు భక్తి ప్రపత్తుల
సిద్దయ కొని పోవుచుండ శ్రీఘ్రంబున బె

న్నద్దికటు పోతులూరయ
పద్దని యాటంకపరచే వాలాయముగా. 21

కం॥ ధనమా? నగలా? శాస్త్రమా?
కొని పోనిమ్మనియె దల్లి కొమరుడు వినకన్
వనమున జనుచో సిద్ధయ
కొనికమ్మని వాని దొంగ గుంపును దింపెన్. 22



కం॥ వెంగలులై సిద్ధునిపై
దొంగలు నల దూకినంత దూసుకవచ్చెన్
ముంగాళ్ల మీద బులి క
న్నుంగవ గనినంత దానినోరొక గుహయై 23
వ॥ కనుపింపగా, వారలు భయభీత చిత్తులై పారిపోయిరి.
సిద్దయ మాత్రము. 24
కం॥ ముకుళిత కరకమలుండై
ప్రకటించిన వాక్కు ఋణము బ్రహ్మముదోచెన్
నికటంబున బులిమాయగ
భ్రూకుటి నడుమ జ్ఞాన జ్యోతిపుంజము వెలయన్. 25
వ॥ శ్రీవీరగురుండు తననావిధముగా పులిరూపధారియై దొంగల బారి నుండి రక్షించి దర్శనంబిచ్చినందులకు కృతజ్ఞతా పూర్వకముగా శ్రీ గురునామ మంత్రంబుచ్చరించుచు మఠమునకేగెను. పాదుకలను యోగదండమును. అంగుళీముద్రికను ఒక గదియందుంచి నిత్యము పూజించుచు కులకన్యను వివాహంబాడి తల్లిదండ్రుల సేవించుచుండెను
అంతులకు 26

కం॥ ఆదంబీ పీర్సాహెబు
మోదమ్మును బొందినారు పుత్రునిగని సం
పాదన పెరిగెను; బౌత్రులు
బ్రాదుర్భావుంద్రునైరి పడసిరి ముక్తిన్ 27

2 పోతులూరయాచార్యుడు సమాధిని పెకలించి గురుదేవుని చే శపింపబడుట

తే॥ కాలచక్రంబు గిఱ్ఱున గదిలినంత
బదినెలల్ అల్ల క్షణములో బరువులెత్తె
మఠములో నున్న నిల్వలు మాయమయ్యె
బోతులూరయ్య తల్లితో బోయెయాత్ర 1

కం॥ వనిపెంటకు మునిమడుగుల
కనుబోయిన విశ్వకర్మకులజులు వారిన్
గనరైరి గాజుమట్టెలు
గని గోవిందమ్మ మేన గలవరపడుచున్ 2

వ॥ కొందరాయమతో గౌరవమర్యాదలావంతయు బాటింపక 3

కం॥ "పదినెలలు గడిచిపోయెను
ముదితా! నీమొగుడు జచ్చి ముండవు యింకన్
వదలవు కుంకుమ బసుపును
ముదమున నీచేతినీరు ముట్టందగునే? 4

వ॥ అనిపలికి యీసడించిన నాసాధ్వీమతల్లి వారితో తనభర్త ప్రాణములతో ధ్యాన నిష్ఠాగరిష్ఠుండై సమాధియందు యోగనిద్రలో మునింగి యున్నవాడనియు నందుచే ముత్తైదువ లక్షణంబులఁ వీడకున్న దాననియు బలికినప్పటికిని వారలు విననొల్లక యెగతాళి జేసిరి. ఆమహాసాధ్వి వారి యజ్ఞానమునకు వగచి వారి నిష్ఠుర

వాక్యముల భావమును బాగుగా నుర్తెరిగినదై భర్త చనిపోవుటచే
విరాగిణులై సవాహ; వయసు చెల్లిన వనితలు తప్ప ముక్కుపచ్చలారని
బాలవితంతువులు భావితరములందు 5

ఆ॥ "మగడుపసై గట్టె మగనితో బోవును
మిగులు కంకణములు సిగలో పూలు
బొట్టుకాటుకయును మట్టెలుపిల్లాండ్లు
తెచ్చెనటనె మొగుడు పుచ్చుదెట్లు" 6

వ॥ అంచుమంగళ సూత్రంబొక్కండుతప్ప తక్కినవేవియు
విసర్జింపకుందుమ గాకయని తన వాసంబునకుంజని 7

కం॥ చెనటులు వలికిన మాటల
దనయునకున్ దెలిపె; నతడు దండ్రి సమాధిన్
గునుపమున బొడిచి తండ్రిని
మును వెనుకకు నూపియడిగె మూర్ధని భంగిన్ 8

ఆ॥ నిష్ఠభగ్నమగుడు కష్టమ్ము గురుడొంది
యెల్లకారణముల నెఱుగబోక
తపము జెఱచినట్టి దౌర్భాగ్యుడెవ్వడో
వానిశాఖ నుంత వరలదింత 9

వ॥ అనిపలికిన పోతులూరయ గడగడవడంకుచు క్షమియింపుండని
మొరలిడిన తనమాటల మోఘంబులగుటంజేసి వానికి దిరుగులేము
మలమీది పల్లియకుంజని తపంబున మనుమనెను. ఇంకను 10

తే॥ అడకూతురు సంతతి యవని వెలసి
మతపు యధిపతులై లెస్స మనెడు దిశల
నన్నునిలిపెద రాసక్తిం సన్నుతించి
కీర్తిలోభులు భక్తులు నార్తులవని.

వ॥ తననునమ్మిన వారలకెల్లప్పుడు మేలయ్యెడునని బలికి సమాధిని యథావిధిగా మూయుమనాజ్ఞాపించి యోగనిష్ఠచే సమాధ్యవస్థనొందెను. పోతులూరయ తండ్రియాజ్ఞను సారము గావించి జరిగినవృత్తాంతంబెల్ల తల్లికివివరించిన నాయమ్మ పోతులూరయ్యతో "నీవుచేసిన పనిమంచిది కాదు; నన్నడగనిదే అర్ధరాత్రమున సమాధిని బెకలించి శపింపం బడితివి. మీతండ్రి యాజ్ఞ యనుల్లంఘనీయమ్ము. కావున 12

కం॥ మలమీది పల్లెకుంజని
సలుపుము తపమంచు దెలిపి చల్లగసుతునిన్
దిలకింపగబోలేరని
దలచిన నదియొప్పె దాను దాలిమి నొందెన్ 14

వ॥ పోతులూరయ్య ప్రతి దినము నొంటికాలిపై నిలిచి 15



మలమీది పల్లె జింతను
నిలయము గావించి కొలనునీరాడి తప
బలజేయుచొ పోలేరాక
కలశముతో బాలనిచ్చి కాపాడంగన్ 16

వ॥ తపః ప్రభావంబున విద్యుచ్ఛక్తి సంభరిత శరీరుండై అస్వస్థులను తాకినంతనే రోగనివారణము చేయగల తేజోమూర్తియై విరాజిల్లి

తే॥ తపము నెగవేరు కాలమ్ము దాపురింప
పాలనొమ్మివ్వబోవనా వేల తెలపె

"నేను పోలేరి యను దాన నిలుపునన్ను
మఠములోపల నీతండ్రి మందిరమున" 18

వ॥ అందులకు పోతులూరయ సమ్మతింపక 19

కం॥ మేకల గొఱియల దున్నల
పోకుమ్మడి గొనియెదీవు మూఢులు హింసే
నాకపథమ్మని తలతురు
నీకటస్థానమ్ము లేదు నిలిపెద నెటనో 20

వ॥ అని తెలిపి మఱియు దానితో నిట్లనియె "నేటికేడు తరమ్ముల
తరువాత 21

కం॥ ఆచ్చోటహింస వాపుల
హెచ్చరికల వినమి ప్రజలు హెచ్చిన కినుకన్
ఇచ్చెదరిల కాల్పులలో
నిచ్చెదరిక నారికేళములె నీకటుపై 22

కం॥ కనుమలకు క్రిందనడుమను
కనుమల పోలేరిపంచు గాంచెదు పేరున్
వినుతింప వేపమ్రానున
ననయము నివసింప నీకు నబ్బెడు కాన్కల్ 23

వ॥ అనిపలికిన పోలేరు వేపమ్రానియందైక్యమ్ము నొందె. నాటి నుండి నేటివరకు ప్రతిసంవత్సరము వైశాఖ శుద్ధ ఏకాదశీ దినమ్మున ఘనమ్ముగా పోలేరికి జాతరలు జరుగు చున్నయవి.

3 సిద్ధయ మృతుని బ్రతికించుట

వ॥ సిద్ధేంద్రుండొక్కమారు దేశసంచారం బొనదింపుచు సాయంత్రమునకు పలుగురాళ్లపల్లికి జేరుకొనెను. ఆపల్లెలో 1

కం॥ తిమ్మారెడ్డికి సర్పము
చిమ్మగుచీకటిని కరచె జెందెను మృతి ఓ
లమ్మో! యని దుఃఖించిరి
క్రమ్ముచు బందుగులు చుట్టుకాచ్చుచు నశ్రుల్ 2

కం॥ సిద్దయకని మంత్రంబిడె
పెద్దగ శ్రీవీగురుని పేసన తృటిలో
నిద్దురచని మేల్కాంచిన
పద్దతి స్పృహనొంది బ్రదికె బడసెను సుఖముల్ 3

వ॥ అపలుగుచాళ్లపల్లిలో

తే॥ సకలసంశయ ఛాందస సాత్వికుండు
వరలె గోవిందుడను విప్రవరుడు సిద్ధు
దివ్యబోధం వెలుగొంచి తేజరిల్లె
వీరగురు బోధలందున్న విబుధవరెంగ. 5

వ॥ నేటికితని మరమ్మున నిత్యము ధూప దీప నైవేద్యములు జరుగు చున్నయవి. 6

4 సిద్ధయ పులినదలించుట - కరణముగద్దరి తనముడుగుట

సిద్దేంద్రుండొకమారు వీధిలో జనుచుండగా నాతని మహిమమ్ముల విశ్వసింపనొల్లక పదిమందిలో 1

కం॥ ముడుమాలను గలకరణము
దుడుకున శ్రీసిద్దుదెగడి దూషించిన నా
యొడయడు దసెదసె యనె
నొడలెల్లను నుండి కరణపోప్పనరించెన్

వ॥ అంతనాకరణము సిద్దేంద్రునితో

కం॥ "దసె దసె యని యంటివేల?"
పసులను బులిపట్టనంటి పరికింపుమ
ఆ దెస" యన్న బెంచెమనుజుల
కసిగాటులు వడ్డయావు కరణపు దయ్యేన్ 4

వ॥ దానితో గరణమునకు గర్వభంగమాయెను గర్వముతో పాటు
క్రోధము సహిత ముపశమించి శాంత గుణమేర్పడెను. 5

కం॥ సిద్ధునతీంద్రియశక్తి కి
దద్దయు కరణమ్ము వంచెదలబాదములన్
విద్దపు భక్తిని గొలిచెను
గద్దరితనముడిగి సుఖముగాంచెన్ బుద్ధిమిన్ 6

వ॥ పలుగురాళ్లపల్లిలోని గోవింద నామధేయుడైన బ్రాహ్మణుండు
మరియు ముడుమాల గ్రామ కరణము ప్రజలసహకారముతో
శ్రీ వీరబ్రహ్మేంద్రుని ఉత్సవములు ప్రతిసంవత్సరము
నిర్విఘ్నముగా జరుగునటుల శాశ్వత నిధుల నేర్పాటు
గావించి సుఖమ్ముల ఒడసిరి 7

కం॥ ముడుమాల కీశదిశలో
నడుగో మఠమొండుగలదు; అందుసమాధుల్
కుడియెడమల విలసిల్లెడు
నెడ నెడ సిద్దేంద్రు పీఠ దేర్పడు నటులన్ 8

* * *

మంజరి

ధరణి బ్రహ్మమువంటి గురుడెందులేడు
సిద్దయ్య కీడైన శిష్యుండు లేడు 9

కం॥ ఇది మోర వామనాఖ్యుడు
మదినిలుపుచు సిద్దయాఖ్య మహిమల జివరన్
గుదిగ్రుచ్చిన చారిత్రం
బిదియుత్తర భాగమగుచు నింపెసలారెన్ 1

గ్రంథ ముద్రణార్థము ద్రవ్యమొసగిన భక్తులు, అభిమానులు
ఉదారులు

కం॥ అచ్చొత్తింపగ ధనము
నిచ్చిన భక్తులకు; కోర నిపుడపుడనకన్
మచ్చు కొలకభిప్రాయా
లిచ్చిన మాన్యులకు మ్రొక్కు లిడితిన్ మదిలో

మిర్యాలగూడ

సర్వశ్రీ గడగోజు లక్ష్మయ్య, పోలోజు లక్ష్మీనారాయణ, జాజారి బాలాజీసింగ్, అన్నభీమోజు సైదయ్య, దాసోజు మురహరి, ఇనుగుర్తి పాండురంగాచారి, చోడోజు అయోధ్యగారు, జానకిరాంసింగ్, అమ్రూరి రాజయ్య, సుబ్బసింగ్, వల్లాల నరసింహనాయుడు, రాగిపన అంజయ్య కన్నెకంటి కేశవాచారి, జిల్లెపల్లి జానకిరాం. కొణపర్తి నరసింహమూర్తి జలేంద్రం

బోడ్రాయిపాలెం

తంగెళ్ళపెల్లి పుల్లయ్య, తంగెళ్ళపెల్లి వీరాచారి, తంగెళ్ళపెల్లి అనంత రాజేంద్రాచారి, తంగెళ్ళపెల్లి అనుమాచారి, తంగెళ్ళపెల్లి బిక్షమయ్య, నారాయణదాసు బిక్షమయ్య, కుడితిపూడి జవ్వారీలాల్, తంగెళ్ళపెల్లి సూరయ్య, డా॥ ఎస్.యమ్. సుభానీ, కాతోజు బిక్షమయ్య. జలేంద్రం

వెంకటాద్రిపాలెం:- చింతిరెడ్డి వేంకటరెడ్డి హెచ్.యమ్.

నల్లగొండ

దాసోజు గోవర్ధనాచారి, దాసోజు లక్ష్మణాచారి, సుంకోజు ఆచారి పస్నూరు జైశంకర్, కూరెళ్ళ సత్యనారాయణాచారి, బాణాల షణ్ముఖ చారి, బి. పాండురంగాచారి వ/ శేషయ్య, ఎమ్. వీరబ్రహ్మాచారి దాసోజు చల్లయ్య పలిగొండ, కన్నెకంటి సత్యనారాయణాచారి ఎమ్ కొలేటి ఈశ్వరయ్య, ముమ్మడి గురుమూర్తి, జిల్లెపెల్లి అంతయ్య

చింతోజు నరహరి, ముమ్మడి సాంబమూర్తి, మారోజు నరసింహాచారి, రథం వెంకటాచారి, కూరెళ్ళ ముకుందాచారి, కంచెనపెల్లి నగభూషణం పానుగోటి సారంగపాణి, మారోజు అంతయ్య, ముమ్మడి మదనాచారి, తాడోజు సోమయ్య, గొట్టిముక్కల జోగయ్య, కొల్లోజు పెదబ్రహ్మయ్య మారోజు నందకుమారాచారి, అనుముల చంద్రయ్య, దాసోజు భీమయ్య దాసోజు భద్రయ్య. మారోజు బ్రహ్మాచారి, కిన్నెకరిటి పెదబ్రహ్మాచారి.

చండూరు

మద్దోజు లక్ష్మీనారాయణ, ముప్పవరం వీరలారి, ముప్పవరం నరసింహా మచారి, మద్దోజు సత్యనారాయణ, గన్నవరం నరసింహాచారి, తిరుమల ముత్తిలింగాచార్యులు, దాసోజు దశరథం, సుంకోజు రామబ్రహ్మం. సుంకోజు రామబ్రహ్మం వ/బ్రహ్మయ్య, సుంకోజు సత్యమయ్య, సుంకుంపల్లి బిక్షమయ్య, మద్దోజు రామచంద్రయ్య, మద్దోజు లక్ష్మీ నారాయణ, సుంకోజు పుల్లయ్య, సుంకోజు చెన్నయ్య, బాజాల ఆచారి.

భువనగిరి

వెలుదుర్తి కనకాచారి, పానుగంటి లక్ష్మీనారాయణ, పడకంటి సిద్ధాచార్యులు, వెలుదుర్తి సిద్దయ్య, నాగ్రమోజు వేంకటసత్యాచారి, నారోజు విశ్వరూపా, పానుగంటి సోమసర్వయ్య, చొల్లేటి కృష్ణమాచారి, కృష్ణా టింబర్ డిపో, చెన్నోజు భాగాచారి. వాసం బాలయ్య.

రామన్నపేట:- ఆకవరం శంకరాచారి, భూమయ్య.

నకిరేకల్

వేంకటేశ్వర సామిల్, తొగిటి గోవిందాచారి, కంచెనపెల్లి సోమయ్య, శ్రీరామోజు వేంకటాచారి, మారోజు బిక్షపతి, సుంకోజు అచ్యుతాచారి.

గుడివాడ:- శ్రీపాది రత్నయ్య

గురజాల:- పెందోట చంద్రమౌళి.

భైరవునిబండ:- అమరవాది వేంకటనర్సయ్య

వల్లాల:- రాజీరత్నం కోటయ్య జానయ్య, అప్పయ్య.

సూర్యాపేట

బ్రాసు దామోదరాచారి, పర్వతం వైకుంఠాచారి, వేంకటేశ్వర జ్యూలరీ మార్టు, బ్రాసు సోమయ్య, అగ్రహారి వీరబ్రహ్మంచారి, శ్రీపాది లక్ష్మయ్య త్రిపురారి నీలకంఠాచార్యులు, మారోజు రామాచారి, తాటికొండ రామచంద్రయ్య, శేఖ్ నబీ కార్పెంటర్. రాజీరత్నం అప్పయ్య. రామకృష్ణాజ్యూలరీ మార్టు. శ్రీపాని రామనర్సయ్య, తొగిటి సత్యనారాయణ శ్రీరామోజు రామచంద్రయ్య, బాణాల దేవేందర్, గుడిపాటి రామకృష్ణయ్య, భారోజు మల్లయ్య, ఉమామహేశ్వర్.సామిల్, కృష్ణా సామిల్, పుట్ట మట్టారెడ్డి, చేపూరి రామయ్య బ్రాసు రామచంద్రయ్య బొల్లేటి సత్యనారాయణ, బాగాలసత్యనారాయణ. డా॥ సత్యనారాయణ

అర్వపల్లి

డా॥ వీరసోములు ఆర్.ఎమ్.పి, రాగిపని రామచంద్రాచారి, డా॥కత్తురోజు సోమయ్య.

రామన్నగూడెం:- వజ్జె లక్ష్మీనర్సయ్య మోరా బ్రహ్మయ్య

జాజిరెడ్డిగూడెం:- మొరిశెట్టి కృష్ణమూర్తి, నూనె భద్రయ్య.

తిరుమలగిరి

దంతోజు పరమాత్మగారు, కొల్లోజు నర్సయ్య, సంకెపల్లి వీరారెడ్డి వెలుసోజు మదనాచారి, చింతోజు సత్యనారాయణ, ములకపెల్లి వేంకటాచారి, గుండాల భాస్కర్, కోనుటి రాజయ్య, పాలెప సోమయ్య నెమరుగొమ్ముల సీతారాంరావు, డా॥ ప్రభాకర్ ఎమ్.బి.బి.ఎస్, వెలుసోజు సోమయ్య.

వెలుగుపల్లి

బాణాల గోపయ్య, బొమ్మకంటి రామకోటయ్య, అగ్రహారి రాంనారాయణ రాగి బ్రహ్మాచారి, రాగి లక్ష్మీనర్సయ్య, భోగోజు పిచ్చయ్య.

దేవరకొండ

మోతా నారాయణాచారి, మోరా సుబ్రహ్మణాచారి, దేవత
చొల్లేటి వేంకటాచారి, నాగార్జునపు రంగనాయలలు, బొడ్డు
నారాయణ, కానోజు-రత్నయ్య, చిలుకూరి నాగభూషణం.

మట్టిగూడెం:- బాణాల ఆచారి.

నసర్లపల్లి:- శ్రీరాందాసు నరసింహాచారి.

తవకలాపురం:- కొండోజు కృష్ణమాచారి.

డిండీ ప్రాజెక్టు

శ్రీరాందాసు కృష్ణయ్య, మోహూరు అనంతరాములు,
దామోదర్, శ్రీ రాందాసు చినబసవయ్య, కాసం రామస్వా
మాండ్ల రామచంద్రయ్య, డా॥ వలిశెట్టి జానకిరాములు,
పర్వతాలు, కె. కృష్ణారెడ్డి బ్యాంక్ మేనేజర్, శ్రీరాందాసు
కాసలవరం వీరారెడ్డి, కాసు సత్య...

పెన్పల్లి జనకుంట తిరుపతయ్యాచారి.

తిప్పారెడ్డిపాలెం రాందాసు విష్ణుమూర్తి.

అచ్చంపేట

డా॥ బాలనారాయణ. ఎమ్.బి.బి.ఎస్. కటకం వేంకటనారాయణ
భోజయాచారి, చింతోజు దక్షిణమూర్తి, కపులవాయి రామ
కపులవాయి కృష్ణమాచారి, పెరికేటి శింగవట్నం దేవపూజ
రేనోజు బాలస్వామి.

నాగర్ కర్నూలు

చింతపట్ల మురహరి, నారాయణదాసు విశ్వనాథం, చింత
చంద్రయ్య, దమ్మోజు రామనాథం, దమ్మోజు వీరశేఖరం,
లక్ష్మయ్య, రేవెల్లె నాగరత్నం, నారాయణదాసు జనార్దన్,

బాలయ్య, కొన్యాల పాపయ్య, కలకొండ లక్ష్మణాచారి, బండికట్ల రంగయ్య, దమ్మోజు చంద్రశేఖర్, కొండోజు పురుశోత్తమాచారి చింతోజు రామేశ్వరయ్య,

సోలీపురం :- కొండోజు శ్రీనివాసాచారి.

కల్వకుర్తి

కాసోజు రఘునందనం, పోతేదారు రామేశ్వరయ్య, మారోజు దక్షిణామూర్తి, రామదాసు కృష్ణాచారి, రఘునందనం, వెర్రోజు విష్ణుమూర్తి దాసోజు నరసింహాచారి, గుమ్మకొండ కృష్ణారెడ్డి, కొండోజు చెన్నయ్య నారాయణదాసు లక్ష్మణాచారి, మారోజు నారాయణాచారి, మహేశ్వర నారాయణాచారి.

చెరుకట్టు నల్లగొండ జి॥

బైరోజు పిచ్చయ, తాదోజు వెంకయ్య, బైరోజు సుగ్గుణయ్య: బైరోజు రాములు, బైరోజు గోవర్ధనాచారి, దాసోజు పాండయ్య రాగిపని లింగయ్య.

రాజన్నగూడెం

మజ్జిగపు వెంకటప్పారెడ్డి, కొవ్వోలు నరసింహారావు, కుశం దామోదర్ తౌడోజు బ్రహ్మయ్య, మోర కేశవచార్యులు శిల్పి, నల్లగొండ తౌడోజు సోమయ్య.

నిల్వనూరు:- వెంకటేశ్వర టింబర్ డిపో బ్రహ్మాచారి.

రాజన్నగూడెం: బత్తుల నారాయణ, మంచికంటి కృష్ణమూర్తి వాసా బిక్షమయ్య, వాసా సత్యనారాయణ, మండలి బలరాములు ధనుంజయరావు. చిరుమర్రి శేషగిరిరావు: కొండోజు కోటయ్య. కొండోజు

చంద్రయ్య, కొండోజు రాములయ్య, బొడ్డుపలి జానయ్య మోరా బిక్షమయ్య, రాగిపని నర్సయ్య, మారోజు సత్యనారాయణ, పుల్లలపెల్లి బ్రహ్మయ్య, గొట్టిముక్కల లింగయ్య, ట్రాక్టర్ బ్రహ్మయ్య కొత్తూరు మదనాచారి, రాగోజు నర్సయ్య, ఎవట్టె సాయిలు, వేముల రామచంద్రయ్య. కంచెనపల్లి భిక్షమయ్య, కంచుకొమ్ముల కోటయ్య కొండోజు వెంకయ్య, రెంటచింతల తొగిటి నర్సయ్య: మాచర్ల తంగెల్లపెల్లి కృష్ణమాచారి, జిలెపెల్లి నారాయణ, శ్రీరామోజు సోమయ్య, మోరా పెదబ్రహ్మయ్య, కూరెల్ల బ్రహ్మం.

మిత్యాలగూడెం:- సీ॥ అక్షయాంబుగ అర్ధభిక్షనివ్వగజాలు। లక్షాధికారయౌా భిక్షపతిసి(జననుతుసౌజన్య వినయవివేకజ్ఞు। కనికరు బృధు జనార్ధనుని ఘనుని(వేషభూషాసత్యభాషల విలసిల్లు। భేషన జెల్లిన శేషయాఖ్యు(జిష్ణ మూర్తియకాను విష్ణుమూర్తిగ। సస్తుహితై వెలుగొందు కృష్ణమూర్తి

సీ॥ ఆదిపుత్రుల(; సచ్చీలలైన సుతల(। సత్కుటాయి జయమ్మను; సరసమతులు అల్లగడ గోజులక్ష్మయ్య మెల్లమాంబ। పడిసినారులు సత్కీర్తి పుడమి వెలయ

తే॥ శ్రీలు విలసిల్ల బాలయ్య వెలగిగాంచె, వరలు పోలోజు వంశాన
వన్నెకెక్కె లక్ష్మినారాయణున్ బుత్రు, లలిత హృదయు,
సద్గుణాణాయి కోడలై చాలయొప్పె.

రామన్నగూడెం:- తే॥ పనస వీరయ్యయంతమ్మ భవ్యఫలము,
వీరసోములు వైద్యుడై వెలసిపొందె, భార్యమల్లేశ్వరాంబను
ప్రలు మెచ్చ పేదవారల నెంతయోనాదుకొనును.

తే॥ మజ్జిగపువంశతిలకుండు సజ్జనుండు, దొడ్డగుణశాలి వేంకటరెడ్డిగారు
పట్టమాంబిక వలన కుమార వరుల, నైదుగురగాంచె, మధ్యముడైన
ఘనుడు (1 అక్కిరెడ్డి, 2 రామానుజరెడ్డి, 3 వేంకటప్పారెడ్డి,
4 రాంరెడ్డి, 5 పాపిరెడ్డి

కం॥ మజ్జిగపు లింగమాంబా, హృజ్జలజ భ్రమరుడగుచునేపారెధరన్,
సజ్జనుడు వేంకటప్పయ, సజ్జిత హృత్కమలుడతడు సజ్జన గోష్ఠిన్
(2) కం॥ తప్పిన రవిచంద్రులుగతి, తప్పిన సంద్రింబుమేర తప్పగ
వచ్చున్, కొప్పోలు నారసింహయ్య, తప్పడు సజ్జనులబ్రోవ
దాక్షిణ్యముతో.

(3) కం॥ మొదటయకుసు సర్వంజై, సదమల ఆదర్శపాఠశాలను
దెచ్చె, న్నదనున గ్రామోద్ధరణకు, పదుగురతో మోర కేశవాచార్యుడిలన్
కం॥ కేశవుడాదిత్యసమప్రభ, కౌశడు, శుభలక్షణుండు, కార్మికసంఘో
ద్దేశడు. శిల్పశిక్షామణి, ప్రాశస్త్యము గలుగువాడు, ప్రజ్ఞానిధియున్

పూజ్యుల అభిప్రాయములు

కవితావాచస్పతి చేబోలు చిన్మయబ్రహ్మకవి, ఎం. ఏ..,

బ్రహ్మశ్రీ వేదమూర్తులు మోరా వామనాచార్యులుగారికి
నమస్కారములు. మీరు సాదరముగాఁబంపిన శ్రీవీరబ్రహ్మేంద్రుడు
అను గ్రంథమును చూచితిని.

వీరబ్రహ్మము తన కాలజ్ఞానమున సూచించిన యద్భుత
చర్యలు - నిర్దిష్టములైనవి. నిరుపమానములైనవి. బ్రహ్మణ్యమూర్తి
యగు ఆస్వామి మహోన్నతి అచిరకాలములోనే విశ్వమంతట వెన్నెల

వలె వ్యాపింపనున్నది. అటువంటి పవిత్ర చరిత్రమును తాము ఒక గద్య పద్య గ్రంథముగా రచించి ఒక విశిష్టస్థానము నాక్రమింప గల్గినారు. చాల సంతోషము. మంజరీ ద్విపదలో (దాము కాలజ్ఞానమును సంతరించిన తీరు సర్వమనోజ్ఞముగానున్నది. వినూత్నన ప్రక్రియలో నుపయోగింపబడిన సమానాక్షరయెంతైన సహజసుందరముగా నున్నది. ఇట్లే మీ కావ్యరాజము వివిధఛందోమార్గములతో రమణీయ వేదాంత సూక్తులతో, సుమహితశైలీ సంపన్నతతో జెలువారుచున్నది, అంరికర్దమగు పదజాలమువాడి యింత చిక్కని చక్కని తెలుగు జాతి కందజేసిన తాము నిజముగా ధన్యులు ఈ రచన కతన తామును తాత్విక పండితులుగా కవులుగా ప్రసిద్ధులైనారు శ్రీ వీరబ్రహ్మేంద్రుడు మీ సువర్ణ లేఖినికి నింపు సొంపులు ప్రసాదించునుగాక.

రాజమండ్రి —చేబోలు చిన్నయ బ్రహ్మకవి.

తేడి. 27-4-81

కవిగారు స్వామివారి చరిత్రమును సమగ్రముగనుసాభినివేశము గట రచించినారు. కావ్యమంతయు చాల భాగము కందములతో గీత ములతో సులభమై సుబోధమునైన భాషలో రచింపబడినది,

కాలజ్ఞానము వ్రాసి కలియుగవైతాళికులని పేరువడసిన శ్రీస్వామి వారి చరిత్రము నింత విపులముగ రచించి ఆంధ్రుల కందించిన శ్రీ వామ నాచార్యులవారినభినందించుచు వారింకను రసవన్మనోహరములయిన కృతులు రచించి ఆంధ్ర సరస్వతి కభినవాకృతులనందింతురని ఆశించుచున్నాను.

దివాకర్ల వేంకటావధాని
పూర్వాంధ్ర శాఖాధ్యక్షుడు
ఉస్మానియా విశ్వ విద్యాలయము

13-10-77
హైద్రాబాదు.

రచయిత యితర కృతులు

1	వేణుగోపాల శతకము	ముద్రితము	1-00
2	తెలుగు బాల	,,	0-75
3	శ్రీవాసవీ కన్యక (పద్యకావ్యము)	,,	1-25
4	శ్రీఈశ్వరీ మహాదేవి చరిత్రము (వచనము)	,,	1-00
5	జానపాటి సైదులు చరిత్రము ,,	త్వరలో రానున్నది	
6	పథికుడు (పద్యకావ్యము) హిందీ మూలము రాంనరేశ్ త్రిపాఠి	,,	
7	వామన త్రిశతి (వినోద గీతములు)	,,	

తాత్వికులు శ్రీ మోరా నర్సయ్యశాస్త్రిగారి రచనలు

1	సోక్రటీసు	పద్యకావ్యము	త్వరలో రానున్నది
2	స్వర్ణ శకలములు (ఖండ కావ్యము)		,,

ప్రతులకు :—

1. మోరా వామనాచార్యులు రాజన్నగూడెం. మిర్యాలగూడ తా॥
2 మోరా నారాయణాచార్యులు దేవరకొండ